

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 274 పేజీలు : 10+4 వెల : 6.50





## సెమీఫైనల్‌కు భారత్

శ్రీలంకపై 302 పరుగుల తేడాతో ఘన విజయం

# కాళేశ్వరం దోపిడి సొమ్ము కక్కిస్తాం



గురువారం కుంగిపోయిన మేడిగడ్డ వంతెనను పరిశీలిస్తున్న రాహుల్, రేవంత్

### కల్వకుంట్ల కుటుంబానికి ఏటిఎంగా మారిన ప్రాజెక్టు

దొరల తెలంగాణకు ఇక చరమగీతం

మేడిగడ్డ వంతెనను పరిశీలించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

కాంగ్రెస్ రాగానే మహిళల ఖాతాల్లో రూ. 2,500

గ్యాస్ సిలిండర్ రూ.500కే

మహిళా సాధికారత సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత

**మంథని - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపేరుతో లక్షకోట్లను కెసిఆర్ కుటుంబం దోచుకుందని ప్రాజెక్టులపేరుతో దోచుకున్న సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని కక్కించి తెలంగాణ మహిళల ఖాతాల్లో జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ అన్నారు. గురువారం మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. అనంతరం అంబటిపల్లిలో జరిగిన మహిళాసాధికారిత సదస్సులో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతి మయమైపోయిందన్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ కుటుంబం లక్షకోట్ల అవినీతికి పాల్పడిందని దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆయన అన్నారు. తెలంగాణ సంపదను కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కెసిఆర్ కుటుంబం దోచుకున్న సొమ్మును ప్రజల ముందు ఉంచి వాటిని మహిళలఖాతాలో జమచేస్తామని తెలిపారు. తెలంగాణలో దొరల తెలంగాణ నడుస్తుందని ప్రజల తెలంగాణ తీసుకరావటానికి కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందన్నారు. కెసిఆర్ కుటుంబానికి ప్రాజెక్టులు ఏటిఎంగా ≫2



ధర్మపురిలో గురువారం ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. హాజరైన జనసందోహం

# రాహుల్‌కు ఎద్దు తెలవదు.. ఎవుసం తెలవదు

తల రాత మార్చే వజ్రాయుధం ఓటు..

ఎవరు ఏం చేశారో చూసి వేయండి

పుష్కరాలు రాజమండ్రికేనా? తెలంగాణలోనూ ఘనంగా జరిపాం

ధర్మపురి బహిరంగ సభలో సిఎం కెసిఆర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల్లో ప్రజలు ఆగం కావద్దని ఓటు వజ్రాయుధమని దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు.ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కొంగుబంగారం ధర్మపురిలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయం అని గతంలో తెలంగాణ ప్రజలకు పుష్కరాలు అంటే విజయవాడ రాజమండ్రి మాత్రమేనని నేడు ధర్మపురి గోదావరిలో ఘనంగా పుష్కరాలు ప్రారంభించి విజయవంతంగా ముగించామన్నారు.స్వతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి లేదని ఎన్నికలు వస్తాయి పోతాయి ≫7

# నేడే నోటిఫికేషన్



## నామినేషన్లకు అంతా రెడీ

10 వరకు స్వీకరణ, 13న పరిశీలన, 15 వరకు ఉపసంహారణ

30న పోలింగ్, డిసెంబర్ 3న ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారంనాడు విడుదల కానుంది. ఎన్నికల నోటిఫికేషన్‌తో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్‌కు గవర్నర్ తమిళిసై ఆమోదంతో... గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తారు. నోటిఫికేషన్ ప్రకటించిన తర్వాత 119 నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈనెల 10 వరకు అభ్యర్థులు ప్రతి రోజు ఉదయం 11 నుంచి... మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 13న నావమినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా... ఈనెల 15 వరకు ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. ఈనెల 30న పోలింగ్ నిర్వహించి వచ్చే నెల 3న ఓట్ల లెక్కింపు చేపడతారు. డిసెంబర్ 5లోపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు.ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు. నామినేషన్ల దాఖలులో... ఆర్వో, ఏఆర్వో కార్యాలయం సమీపంలోని వంద మీటర్ల పరిధిలోకి గరిష్టంగా మూడు వాహనాలనే అనుమతిస్తారు.నామినేషన్ ప్రక్రియ,కార్యాలయం వెలుపుల వీడియో, సీసీటీవీ ద్వారా రికార్డు చేస్తారు. అభ్యర్థులు నామినేషన్లను ఆన్‌లైన్‌లోనూ సమర్పించవచ్చని అధికారులు.. ఈసీ అందుబాటులోకి తీసుకొచ్చిన సువిధ పోర్టల్ ద్వారా ఆ సదుపాయం ఉందని చెప్పారు. ఆన్‌లైన్‌లో నామినేషన్ సమర్పించినా అభ్యర్థి ఆ ప్రతిపై సంతకం చేసి నిర్దిష్ట గడువులోగా రిటర్నింగ్ అధికారికి అందించాల్సి ఉంటుంది. విదేశీ ఓటర్లు అక్కణ్ణుంచే నామినేషన్ దాఖలు చేస్తే అక్కడి రాయబార కార్యాలయాలు, కాన్సుల్ కార్యాలయాల్లో ప్రమాణం చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అభ్యర్థికి 10 మంది ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతిపాదకులంతా అదే నియోజకవర్గానికి చెందినవారై ఉండాలి. నామినేషన్‌తో పాటు... అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ పత్రాలన్నీ రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ఉంచాలి. అభ్యర్థుల అఫిడవిట్‌లను 24 గంటల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అఫిడవిట్‌లో ఏవైనా కాళీలుంటే... ఆర్వో సదరు అభ్యర్థులకు నోటీస్ జారీ చేయాల్సి ఉంటుంది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసినట్లయితే దాన్ని వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి. నామినేషన్ల దాఖలు సమయం నుంచే అభ్యర్థులు చేసే ఖర్చు ఎన్నికల వ్యయం పరిధిలోకి వస్తుంది. అప్పట్నుంచి అన్ని వివరాలు అభ్యర్థి నమోదు చేసి అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది.శుక్రవారంనుంచి ఎన్నికల వ్యయపరిశీలకులు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగనున్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు గాను ≫2

## పోల్ పోరు

### 7,11 తేదీలలో ప్రధాని రాక

కిషన్‌రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల కోసం హెలికాప్టర్లు



**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ప్రచారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడి రాష్ట్రానికి రానున్నారు. ఈనెల 7వ తేది 11వ తేదిన రాష్ట్రంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ తేదీలలో హైదరాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాలో ప్రచారం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. బిసి సిఎం నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా బిసి గర్జన ≫2



గాంధీభవన్ వద్ద ఆందోళనల దృశ్యం

### టిక్కెట్ల కొట్లాట

గాంధీభవన్ ఉద్రిక్తం

**హైదరాబాద్,నవంబర్2,ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో ఒక్కసారిగా దాడులతో ఉల్కిపడింది. గురువారం ఇబ్రహింపట్నం టికెట్టు ఆశించి భంగపడ్డ దండెం రామిరెడ్డి అనుచరులు గాంధీభవన్‌లో నిరసనలు చేపట్టారు. గాంధీభవన్‌లోకి ఒక్క సారి దూసుకొచ్చి నానా హంగామాచేశారు. కనపడిన వస్తువులు ఎత్తి పడేశారు. కుర్చిలు విగకొట్టారు. ఫ్లెక్సీలు చింపారు. రెవంత్‌రెడ్డి బొమ్మలతో వున్న ఫ్లెక్సీలు దగ్ధంచేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేలంచేసిన మల్‌రెడ్డి రంగారెడ్డికి ఇచ్చిన టికెట్‌ను రద్దుచేయాలని దండెం రామ్‌రెడ్డికి టికెట్టు కేటాయించాలనివారు నినాదాలు చేశారు.

# భారీగా ఐటి సోదాలు

కాంగ్రెస్ నేతలు లక్ష్యంగా దాడులు

మహేశ్వరం అభ్యర్థి కెఎల్‌ఆర్, పారిజాత, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోడల్లుడు గిరిధర్ ఇళ్లలో తనిఖీలు

**హైదరాబాద్, నవంబర్ 2,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ నాయకులకు కేంద్రప్రభుత్వ ఆధీనంలో పని చేసే ఆదాపన్నుశాఖ అధికారులు దాడులతో చుక్కలు చూపిస్తున్నారు. 'నోటుకు సీటు' అంటూ ఇటీవల టికెట్లు దక్కని కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు ఐటి దాడులకు దారితీసింది. కాంగ్రెస్ టికెట్లు పొందిన అభ్యర్థుల ఇళ్ళలో, టికెట్లు చేజార్చుకున్న నాయకుల ఇళ్ళలో జరిపిన సోదాలలో కీలక సమాచారం కలిగిన పత్రాలు ఐటికి లభ్యమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. కాంగ్రెస్ నాయకులు లక్ష్యం చేసుకొని హైదరాబాద్ పరధిలోని పలు కాంగ్రెస్ నాయకులు వారి బంధువుల ఇళ్ళపై ఐటి అధికారులు ≫2

# సిపిఎం ఒంటరి పోటీ



పొత్తు ధర్మం పాటించని కాంగ్రెస్

సిపిఐ సీట్లలో పోటీ చేయం

24 చోట్ల బరిలోకి.. 17 మందితో తొలి జాబితా

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో సీపీఎం ఒంటరిగానే పోటీ చేస్తుందని.. ఎవరితోనూ పొత్తు లేదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. సీపీఐ పోటీ చేసే స్థానాల్లో తాము పోటీ చేయబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టఈ పొత్తుధర్మం పాటించకపోవడం వల్లనే పొత్తు విఫలమైందన్నారు. పొత్తు కోసం తాము ఎన్నోమెట్లు దిగామని.. మరీ అవమానకరంగా పొత్తులకు వెళ్లాల్సిన అవసరం లేదని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 స్థానాల్లో పోటీ చేయాలని బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. మొదటి లిస్టులో 17 స్థానాలను ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను తమ్మినేని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో గురవారం మీడియాకు తెలిపారు. మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, జాన్ వెస్లీ, మల్లు లక్ష్మి, పోతినేని సుదర్శన్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు లేదని, తాము ఒంటరిగా పోటీ చేస్తున్నామని 17 స్థానాలను మొదటి లిస్టులో ప్రకటిస్తున్నామని తమ్మినేని తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తు కోసం ప్రయత్నం చేశామని తెలిపారు. తాము మొదట ప్రతిపాదించిన సీట్లలో మిర్యాలగూడెం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఖమ్మం జిల్లాలో మధిర, భద్రాచలం తమ సిట్టింగ్ సీట్లను చెప్పారని అన్నారు. అయితే భద్రాచలంకు సంబంధించి 10 సార్లు ఎన్నికలు జరిగితే 8 సార్లు తామే గెలిచామని.. కేవలం రెండుసార్లే వారుగెలిచారని గుర్తు చేసిన తమ్మినేని.. మధిర, భద్రాచలం కాకుండా ≫7

# 35 మందితో బిజెపి మూడో లిస్టు

జాబితాలో కనిపించని కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి

పోటీ చేయనన్న బాబు మోహన్‌కు టికెట్ కేటాయింపు

పెండింగ్‌లో మరో 31 స్థానాలు

**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థుల మూడవ జాబి తాను బిజెపి విడుదల చేసింది. మొదటి జాబితాలో 52 మంది, రెండవ జాబితాలో ఒక్కరు చొప్పున జాబి తాను విడుదల చేయగా, గురువారం మూడవ జాబితాలో 35 మందితో విడుదలచేసింది. మరో 31 స్థానాలను ఇంకా పెండింగ్‌లో ఉన్నారు. జనసేనతో పొత్తు కారణంగా పలు నియోజకవర్గాలను ప్రకటించలేదు, మరికొన్ని స్థానాలపై ఇంకా కసరత్తు సాగుతూనే ఉందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. మూడవ జాబితాలో విడుదల విషయంలో తీవ్ర జాప్యం జరిగింది. అయితే ఈ జాబితాలో పలువురు నేతల పేర్లు లేకపోవడంతో పార్టీ నుంచి జంప్ అనే పరిస్థితి కనిపిస్తుంది. తాను పోటీ చేయనని ఇటీవల బిజెపి నేత బాబు మోహన్ ప్రకటించారు. కానీ లిస్టులో బాబుమోహన్ పేరు ఆందోల్ నియోజకవర్గం నుంచి కనిపించింది. సికింద్రాబాద్ నుంచి సీటు వస్తుందని భావించి పార్టీలో చేరిన జయసుధతో పాటు గత కొలంగా తనకే వస్తదని ధీమాగా ఉన్న బండ కార్తీకరెడ్డికి నిరాశే మిగిలింది. అదేవిధంగా విక్రంగౌడ్‌కు నిరుత్సాహంలో ఉన్నారు. శుక్రవారం నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం అవుతున్న నేపథ్యంతో ≫2

# అసెంబ్లీ ఎన్నికలకు 106 మంది అబ్జర్వర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకుల (అబ్జర్వర్లు)ను నియమించింది. ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులకు పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించింది. 67 మంది ఐఏఎస్ అధికారులను సాధారణ పరిశీలకులుగా నియమించింది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ఆయా నియోజకవర్గాల్లో ఈ పరిశీలకులు పర్యవేక్షించనున్నారు. 39 మంది ఐపిఎస్ అధికారులను పోలీసు పరిశీలకులుగా నియమించారు. కేటాయించిన నియోజకవర్గాల్లో శాంతిభద్రతల నిర్వహణ, సంబంధిత అంశాలను వారు పర్యవేక్షిస్తారు. సాధారణ పరిశీలకులు, ఎన్నికల పరిశీలకులు నవంబర్ 10వ తేదీ నుంచి రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే 60 మంది ఐఆర్ఎస్,ఐఆర్ఏఎస్ అధికారులను వ్యయ పరిశీలకులుగా ఈసీ నియమించింది. నోటిఫికేషన్ విడుదల,నామినేషన్ల ప్రారంభంతో వ్యయవ పరిశీలకులు శుక్రవారం నుంచి విధులు చేపట్టనున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఎన్నికల ≫2

# గోడ దూకేందుకు అసంతృప్తులు సిద్ధం!

ఇండిపెండెంట్లుగా మరికొందరు!

**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 35 మందితో మూడవ జాబితా బిజెపి విడుదల అయింది. గురువారం విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో పలువురు పేర్లుకనిపించలేదు. ఖచ్చితంగా తమదే అనుకుని వస్తుందని భావించిన నేతలు సీటు రాకపోవంతో నేతలు తీవ్రనిరుత్సాహానికి గురయ్యారు. ఈ క్రమంలోనే పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం ≫2



గురువారం అంబటిపల్లిలో జరిగిన మహిళా సాధికారత సదస్సులో మాట్లాడుతున్న రాహుల్

# దోపిడి సొమ్ము కక్కిస్తాం

≫ మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే మహిళల ఖాతాల్లో నెలకు రూ.2,500 వేస్తామని అదేవిధంగా గ్యాస్ ధరను రూ.500 ఇస్తామని అదేవిధంగా ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనిద్వార ప్రతి మహిళకు నెలకు రూ.4వేల రూపాయల వరకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటిచిన 6గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం చేస్తున్న అవినీతిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, ఎంఐఎం, బిజెపి కలసి పనిచేస్తున్నాయని ఎన్నికల పోటీలో మాత్రం కాంగ్రెస్ బిఆర్ఎస్ పోటీపడుతున్నాయని ఈవిషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకరావటానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్నారని ఆయన అన్నారు. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీతో పాటు నిరంతరం విద్యుత్, విద్యార్థులకు ఆర్థిక భరోసా, భూమి ఉన్న వారికి ఇల్లు కట్టుకోవటానికి రూ.5లక్షలు అందిస్తామన్నారు. అదేవిధంగా త్వరలో ప్రకటించే మ్యానిఫెస్టో ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. రాహూల్‌గాంధీ స్పీచ్‌ను మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలుగులో అనువదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క, ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**ఉద్రిక్తంగా మారిన మేడిగడ్డ**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించటానికి గురువారం వచ్చిన రాహూల్‌గాంధీ పర్యటన ఉద్రిక్తతంగా మారింది. భారీ పోలీసుల బలగాల మోహరింపుతో ఉన్న పోలీసులు తొలుత కేవలం రాహూల్‌గాంధీని మాత్రమే కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించటానికి అధికారులు అనుమతి ఇవ్వగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు అధికారులతో వాగ్వాదానికి దిగగా మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు రాహూల్‌గాంధీతో పాటు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అనుమతించారు.

వేలాది మంది ప్రజలు అభిమానులు రాహూల్‌గాంధీని చూడటానికి మేడిగడ్డకు తరలిరావటంతో వారిని నిలువరించటానికి పోలీసుల తరం కాలేదు. ఒక దశలో మేడిగడ్డ ప్రాజెక్టును చూస్తామని తమను ఎందుకు అనుమతించటం లేదని పోలీసులతో తోపులాట జరుగగా బారికేడ్లను తొలగించిన కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు మేడిగడ్డ బ్యారేజీ వద్దకు చేరుకున్నారు. పోలీసులు అప్రమత్తమై వారిని బలవంతంగా అడ్డుకునానరు. ఒక దశలో పోలీసుల అదుపు తప్పి పోవటంతో అక్కడ ఏం జరుగుతుంతో తెలియని పరిస్థితి ఏర్పడింది. మేడిగడ్డ బ్యారేజీని రాహూల్‌గాంధీ సందర్శించి అక్కడి నుండి నేరుగా హెలిక్యాప్టర్లో హైదరాబాద్‌కు వెళ్లగా బ్యారేజీ వద్దకు చేరుకున్న శ్రీధర్‌బాబును చూసి కార్యకర్తలు ఒక్కసారిగా నినాదాలు చేయటంతో శ్రీధర్‌బాబు కార్యకర్తలను నివారించి అక్కడి నుండి వారిని అంబట్‌పల్లికి తీసుకవచ్చారు. మేడిగడ్డ బ్యారేజీ నుండి అంబట్‌పల్లికి కార్యకర్తలు వెళ్లిపోవటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
షష్ఠి రా.11.07, ఆరుద్ర ఉ.9.03,
వ.సా.6.57-8.41
దు.ఉ.8.24-9.10
2) మ.12.13-12.59
శుభసమయం ఉ.6.15-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉపయుక్తం లేని అంశాలతో చర్చలు సాగుతాయి. ప్రజాసంబంధాలు లాభిస్తాయి.

**వృషభం :** భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామ మాత్రమవుతుంది.

**మిథునం :** ఉద్యోగస్తులకు నేడు అనుకూలంగా ఉంది. వివాహాది శుభాకార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం :** స్వయం అభివృద్ధి ప్రణాళికలు కామధేనువు వలే మేలు చేస్తాయి.

**సింహం :** వృత్తి పరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతమవుతుంది.

**కన్య :** విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. పారిశ్రామిక పెట్టుబడులపై దృష్టిని సారిస్తారు.

**తుల :** ధనమే అన్నింటికీ మూలమనే ఆలోచనలు మీలో బలపడతాయి. వస్తులాభం

**వృశ్చికం :** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి తగు ప్రయత్నాలను సాగిస్తారు. ధనలాభం పొందుతారు

**ధనుస్సు :** కఠినమైన బాధ్యతలను కూడా విజయవంతంగా నిర్వహిస్తారు. వాహనసౌఖ్యం.

**మకరం :** రాజకీయ నాయకులకు కూడా ఈ రోజు మంచి ఫలితాలను గ్రహస్థితి సూచిస్తోంది.

**కుంభం :** వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలనే సాధిస్తారు.

**మీనం :** వ్యాపారాలు, మీ ప్రణాళికలు అంచనాల మేరకు అనుకూల దిశలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:02/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 276439
2nd Prize Rs.7000/- 42485
3rd Prize Rs.3500/-
09086 31489 35133 37702 47470
69305 70062 86572 91092 99019
4th Prize Rs.200/-
0410 2627 2956 3856 3935 4242 5002
5670 6893 8200
5th Prize Rs.100/-
1529 1762 1801 3248 3520 3552 5274
7449 8695 9262
6th Prize Rs.50/-
0063 0937 2668 4772 6748 7855 9234
0072 0973 2687 4779 6792 7892 9238
0116 1066 2715 4785 6821 7937 9509
0172 1089 3047 4850 6921 8020 9607
0201 1302 3124 4905 6966 8025 9608
0210 1523 3167 5059 7030 8148 9651
0424 1569 3344 5433 7096 8528 9749
0437 1621 3472 5476 7133 8583 9779
0438 1741 3667 5643 7243 8611 9828
0439 1885 3696 5907 7366 8621 9882
0499 2000 4311 5992 7380 8624
0567 2089 4469 6259 7411 8735
0675 2112 4477 6357 7643 8755
0752 2364 4543 6484 7667 9089
0780 2542 4745 6707 7797 9091

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 984715
2nd Prize Rs.7000/- 77006
3rd Prize Rs.3500/-
00452 09560 12327 12445 49205
53162 55926 60238 87688 98346
4th Prize Rs.200/-
0246 0991 2232 2251 2661 5160 6169
7487 8076 8550
5th Prize Rs.100/-
0076 0550 1378 5949 7216 8329 8794
9688 9762 9777
6th Prize Rs.50/-
0179 1154 2532 3714 5785 7844 9696
0244 1172 2558 3773 5818 8039 9707
0344 1291 2595 3859 6084 8040 9708
0432 1539 2596 3907 6267 8139 9796
0574 1765 2716 4161 6315 8490 9875
0649 1766 2749 4426 6627 8602 9914
0688 1847 2817 4579 6641 8745 9927
0874 1863 2842 4590 6805 8975 9928
0875 1873 2906 4649 6864 9243 9966
0898 1927 3109 5045 7075 9323 9971
0939 2083 3228 5218 7320 9328
1000 2121 3264 5415 7336 9339
1006 2207 3373 5501 7628 9340
1061 2425 3431 5676 7707 9463
1078 2521 3539 5769 7751 9607

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:02/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 678203
2nd Prize Rs.7000/- 85109
3rd Prize Rs.3500/-
00150 00154 03065 05261 11555
28297 35378 46946 92795 99532
4th Prize Rs.200/-
0542 1401 1489 1862 3848 4943 5018
6125 9343 9432
5th Prize Rs.100/-
0680 0782 2342 4080 4699 6462 7031
7107 8842 9264
6th Prize Rs.50/-
0101 1682 2642 3847 5622 7417 8960
0301 1748 2688 3949 5661 7522 9105
0383 1794 2721 4185 5776 7577 9113
0401 1873 2826 4209 5846 7582 9205
0698 1929 3149 4335 5880 7892 9362
0955 1974 3218 4417 5990 8027 9401
0962 2052 3308 4630 5993 8045 9411
1106 2223 3317 4694 6273 8188 9473
1160 2238 3404 4713 6332 8195 9517
1162 2266 3526 5160 6713 8198 9665
1167 2300 3610 5271 7055 8279
1224 2409 3699 5321 7203 8546
1233 2420 3723 5384 7282 8636
1411 2484 3732 5392 7338 8816
1624 2582 3792 5596 7387 8874

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 437192
2nd Prize Rs.7000/- 70685
3rd Prize Rs.3500/-
00462 27596 30369 33678 37523
43818 45930 57782 76625 91908
4th Prize Rs.200/-
0718 1038 1945 4160 4169 4208 7403
7467 8062 9218
5th Prize Rs.100/-
0081 0200 0558 1143 1375 1531 3023
4459 4540 5435
6th Prize Rs.50/-
0007 1493 3083 4192 6272 7459 8970
0061 1515 3140 4603 6274 7463 9087
0281 1909 3219 4849 6281 7560 9120
0323 1999 3285 4854 6314 7593 9136
0708 2121 3305 5036 6387 7889 9172
0723 2163 3417 5101 6414 8167 9240
0744 2171 3487 5113 6436 8228 9334
0760 2192 3495 5127 6527 8237 9463
0761 2232 3507 5195 6885 8250 9614
0962 2370 3567 5258 6948 8292 9892
1119 2544 3616 5490 7047 8720
1315 2585 3792 5807 7126 8721
1386 2736 3853 5834 7197 8740
1422 2825 3964 6186 7251 8889
1474 2873 4062 6239 7421 8925

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:02/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 114740
2nd Prize Rs.7000/- 34949
3rd Prize Rs.3500/-
12836 15859 28177 49148 57529
60962 71278 74083 78851 87621
4th Prize Rs.200/-
0142 2496 4117 4896 4934 6361 6505
6665 7204 7566
5th Prize Rs.100/-
0768 1542 1602 2334 2756 6419 6624
6678 7429 9745
6th Prize Rs.50/-
0140 1283 2881 4261 6246 7272 8436
0397 1420 2984 4337 6269 7423 8452
0447 1501 3422 4364 6430 7573 8918
0616 1618 3540 4579 6445 7682 9015
0664 1803 3605 4585 6468 7695 9030
0750 1853 3666 4713 6595 7772 9085
0978 2196 3801 4975 6769 7790 9216
1058 2219 3832 5032 6779 7938 9324
1061 2281 3949 5309 6920 7964 9536
1153 2393 3956 5539 6965 8128 9601
1197 2406 4012 5638 6999 8170
1206 2480 4079 5987 7005 8217
1225 2594 4097 6011 7070 8251
1245 2633 4152 6199 7096 8388
1248 2855 4201 6209 7237 8406

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 583222
2nd Prize Rs.7000/- 05473
3rd Prize Rs.3500/-
00202 22739 22985 37122 60532
67473 70474 73021 82624 84898
4th Prize Rs.200/-
0049 1253 2294 2467 5086 5130 5314
8516 8568 9805
5th Prize Rs.100/-
2268 3639 5369 5817 5902 6151 6668
7172 7290 8931
6th Prize Rs.50/-
0106 1373 2519 4361 5492 7796 9309
0214 1391 2597 4538 5568 8039 9368
0379 1402 2607 4543 5799 8215 9371
0513 1448 2708 4556 5899 8290 9398
0556 1538 2753 4653 6107 8345 9399
0611 1555 2769 4725 6660 8429 9512
0695 1573 3007 4828 6746 8489 9593
0728 1767 3299 4829 6748 8614 9655
0794 1855 3305 4882 6925 8688 9707
0900 1888 3412 4915 7019 8897 9899
0903 1938 3516 4999 7152 8939
1021 1939 3729 5047 7154 9041
1045 2066 3988 5050 7161 9064
1136 2459 3996 5234 7175 9178
1185 2511 4292 5441 7726 9194

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:02/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 259811
2nd Prize Rs.7000/- 94682
3rd Prize Rs.3500/-
03744 20092 28570 45725 54172
83595 89543 90471 96640 96733
4th Prize Rs.200/-
0291 0354 0434 0877 2634 3002 3249
5419 5968 6526
5th Prize Rs.100/-
0069 0220 0739 2771 3712 4544 5132
8197 8513 9065
6th Prize Rs.50/-
0042 1625 2716 4449 6399 8357 9440
0199 1781 2987 4502 6795 8366 9458
0296 1811 3222 4759 6966 8437 9576
0421 1815 3233 4791 6986 8508 9679
0464 1829 3280 5101 7118 8527 9700
0773 1840 3316 5142 7123 8574 9787
0808 1844 3492 5391 7256 8613 9790
0848 1888 3723 5395 7300 8826 9838
0854 1995 3779 5530 7553 8962 9915
0868 2239 4132 5811 7610 8976 9970
0952 2274 4180 5818 7717 9044
1047 2330 4219 6023 7884 9142
1380 2437 4240 6056 8049 9150
1504 2564 4264 6073 8145 9153
1538 2648 4279 6144 8154 9365

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 948955
2nd Prize Rs.7000/- 21048
3rd Prize Rs.3500/-
03768 10093 18580 19613 20116
36834 40663 83608 92532 97291
4th Prize Rs.200/-
0088 1359 1392 1902 2982 6072 6077
6410 9278 9953
5th Prize Rs.100/-
0100 0160 1563 1895 2116 2341 2813
3027 4663 9166
6th Prize Rs.50/-
0134 2367 3589 4784 6191 7585 8654
0253 2631 3590 4825 6397 7597 8719
0445 2671 3681 4887 6414 7639 8872
0579 2868 3869 4984 6452 7790 8915
1339 2917 3905 5025 6542 7852 9135
1546 2978 3967 5127 6592 7856 9271
1746 3016 3978 5180 6644 7900 9323
1832 3096 4008 5224 6663 8148 9392
1845 3118 4017 5320 6782 8251 9593
1910 3156 4023 5480 7102 8386 9709
1949 3189 4507 5551 7156 8410
1969 3250 4576 5724 7216 8485
2011 3409 4578 5820 7305 8502
2021 3494 4681 5931 7454 8560
2280 3529 4713 5965 7492 8620

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:02/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 824726
2nd Prize Rs.7000/- 53298
3rd Prize Rs.3500/-
05343 20250 31542 31747 38766
44253 45294 62238 79284 97393
4th Prize Rs.200/-
0559 0866 2759 5369 6115 7598 8234
8322 9188 9296
5th Prize Rs.100/-
0932 1315 1757 6370 6541 7341 7586
9178 9531 9568
6th Prize Rs.50/-
0264 1890 3142 4560 6297 7963 9201
0333 1904 3159 4613 6453 7967 9221
0343 1981 3195 4638 6457 7973 9269
0407 2018 3480 4708 6527 8161 9498
0667 2065 3630 4800 6575 8176 9560
0868 2162 3659 4988 6840 8321 9574
0869 2168 3867 4995 6977 8385 9599
0965 2333 3923 5072 7063 8412 9825
1164 2542 4076 5357 7130 8617 9839
1357 2573 4132 5401 7451 8644 9978
1360 2632 4156 5412 7555 8689
1374 2645 4195 5425 7797 8802
1634 2697 4200 5599 7799 8812
1668 2925 4274 5723 7869 8978
1822 2952 4455 5728 7894 9037

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 743617
2nd Prize Rs.7000/- 63680
3rd Prize Rs.3500/-
07768 11721 13293 13803 27196
57152 69214 72864 77869 84744
4th Prize Rs.200/-
0021 0117 1162 1441 1609 2139 2922
3192 8260 8425
5th Prize Rs.100/-
0306 0330 0351 4344 5105 6637 7154
8382 8662 9467
6th Prize Rs.50/-
0209 1778 3065 4502 5858 7143 8883
0400 1820 3111 4585 5911 7165 8889
0562 1830 3211 4691 6180 7186 8924
0576 1857 3239 4693 6235 7226 9015
0636 2091 3320 4717 6288 7284 9038
0678 2165 3396 4774 6425 7375 9223
0832 2384 3470 4855 6469 7632 9318
0914 2398 3477 5245 6571 7654 9544
1110 2434 3494 5301 6580 7815 9581
1219 2484 3504 5336 6586 8052 9909
1282 2547 3637 5426 6609 8250
1303 2731 3639 5528 6659 8303
1328 2815 3640 5548 6860 8314
1406 2863 3982 5578 6921 8660
1722 2964 4365 5775 7099 8775

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:02/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 449834
2nd Prize Rs.7000/- 51929
3rd Prize Rs.3500/-
16131 27341 38439 49531 51607
62710 73246 73928 84817 95535
4th Prize Rs.200/-
0803 2440 2599 2893 3963 5205 5563
8316 8756 9299
5th Prize Rs.100/-
1693 2270 2654 2668 3022 6082 6839
7236 7775 9378
6th Prize Rs.50/-
0011 1300 2699 4232 5675 6841 8745
0364 1460 2734 4276 5737 7019 8887
0455 1462 3088 4453 5813 7054 9227
0569 1489 3262 4522 5823 7055 9244
0583 1560 3282 4779 5878 7145 9324
0613 2037 3293 4814 6066 7175 9467
0626 2056 3375 4938 6228 7271 9499
0627 2059 3688 5090 6233 7292 9552
0630 2143 3793 5116 6241 7607 9566
0635 2315 3850 5174 6303 7616 9928
0934 2394 3854 5378 6392 7757
1055 2413 4045 5455 6405 7917
1097 2464 4120 5464 6457 7988
1148 2475 4151 5487 6672 8163
1273 2632 4208 5644 6787 8423

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 761308
2nd Prize Rs.7000/- 37796
3rd Prize Rs.3500/-
15393 26195 37300 48280 48747
59242 61746 72413 83641 94556
4th Prize Rs.200/-
0362 0372 0789 4264 6564 7141 7629
8223 8622 9550
5th Prize Rs.100/-
0409 1052 1285 1763 2024 3822 7425
8076 9503 9896
6th Prize Rs.50/-
0015 1166 2465 3993 5251 6489 8308
0058 1232 2510 4009 5317 6547 8551
0290 1252 2572 4029 5349 7074 8664
0403 1253 3096 4054 5403 7244 8973
0428 1484 3299 4250 5529 7456 9118
0543 1628 3423 4278 5685 7638 9136
0608 1901 3426 4333 5714 7645 9230
0743 2094 3553 4581 5799 7706 9391
0806 2148 3627 4647 5889 7742 9684
0827 2187 3865 4705 5963 7958 9780
0830 2231 3890 4864 5997 7960
0909 2247 3897 4914 6008 7985
1076 2277 3913 5143 6065 8213
1112 2298 3922 5185 6377 8251
1146 2325 3988 5208 6485 8263

# గోడ దూకేందుకు అసంతృప్తులు సిద్ధం!

≫ చేస్తూ పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారు. ఖచ్చితంగా టికెట్ వస్తుందని భావించిన మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, మాజీ మంత్రి కుమారుడు విక్రంగౌడ్‌తో పాటు మహిళా మోర్చా నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి సికింద్రాబాద్ నుంచి సీటు వస్తుందని భావించారు. బండ కార్తీకరెడ్డి, జయసుధలలో ఎవరికో ఒకరికి భావించారు. ఆ సీటును మేకల సారంగపాణికి కేటాయించడంపై మండిపడుతున్నారు. అదేవిధంగా గోషామహల్ స్థానాన్ని ఆశించిన బంగపడిన మాజీ మంత్రి కుమారుడు విక్రంగౌడ్ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనకు అంబర్‌పేట, ముషీరాబాద్ కేటాయించనున్నట్లు ప్రకటించారు. కానీ తాజా లిస్టులో పేరుకు కనిపించలేదు. ఇక అదేవిధంగా మహిళా మోర్చా పరిధిలో ఒక్కరికి కూడా సీట్లు కేటాయించలేదన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని పలువురు నేతలు నిరుత్సాహంలో ఉన్నారు. జుబ్లిహిల్స్ నుంచి డా.పద్మ, సనత్‌నగర్‌ను ఆకుల విజయలక్ష్మి, ముషీరాబాద్ నుంచి బండారు విజయలక్ష్మి, అంబర్‌పేట నుంచి గీతా మూర్తిలు టికెట్ ఆశించారు. కానీ ఫలితం లేకుండా పోయింది. బిజెపి ప్రకటించిన మూడవ లిస్టుతో నేతల మధ్య గ్యాప్ రావడంతో పాటు టికెట్ ఆశించిన భంగపడిన వారు రివేంజ్ తీసుకోవడం కోసం ఎదురు చూస్తున్నారు. ఏ పార్టీవారైన పిలిచి కండువ కప్పితే వెళ్లేందుకు పలువురు నేతలు సిద్దంగా ఉన్నారు. ఇప్పటికే పలువురు నేతలు అధిష్టానానికి వార్నింగ్ ఇస్తున్నారు. ఇక జనసేన-బిజెపి పొత్తు విషయంలో సైతం నేతలు మండిపడుతున్నారు. కొన్ని సీట్లు జనసేనకు కేటాయించడంపై ఆ స్థానాల్లోని ఆశావాహులు ఆందోలనలు చేపడుతున్నారు. మొదటి జాబితాతో పాటు రెండవ జాబితాలోని పలువురు నేతలు మార్చాలంటూ నేతలు అంటున్నారు. తాము పార్టీకి అండగా ఉంటున్నామని, అలాంటి తమకు అన్యాయం చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అధిష్టానం స్పందించకపోతే తాము ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామని పేర్కొంటున్నారు. యాకత్‌పర అభ్యర్థి విరేంద్రయాదవ్‌కు మార్చాలంటూ, నర్సాపూర్ టికెట్ మురళీయాదవ్‌ను తప్పించాలని, కుకట్‌పల్లి, శేరిలింగంపల్లి టికెట్‌లు జనసేనకు ఇవ్వోదంటూ నేతలు సూచింస్తున్నారు. కానీ పార్టీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

# నేడే నోటిఫికేషన్

≫ 60 మంది ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఐఆర్ఎస్,ఐఆర్ఎస్ఏలను పరిశీలకులుగా నియమించగా శుక్రవారం నుంచి విధుల్లో ఉంటారు. వారికి సహాయకంగా ఇతర అధికారులు,సిబ్బంది ఉంటారు. అభ్యర్థులు చేసే ఖర్చుపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టడంతో పాటు పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారు. 39 మంది ఐపిఎస్ అధికారులను పోలీసు పరిశీలకులుగా నియమించారు. కేటాయించిన నియోజకవర్గాల్లో శాంతిభద్రతల నిర్వహణ, సంబంధిత అంశాలను వారు పర్యవేక్షిస్తారు.

రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సగటున ఓటర్ల సంఖ్య 2.5లక్షల నుంచి 3 లక్షల వరకు ఉంటుంది. ఈ మేరకు అత్యధిక ఓటర్లున్న చోట గెలిచేందుకు అభ్యర్థులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ రాష్ట్రంలోని ఓ ఐదు నియోజకవర్గాల్లో మాత్రం అభ్యర్థులు అందరికన్నా ఎక్కువగా తంటాలు పడక తప్పని పరిస్థితి. ఎందుకంటే అని రాష్ట్రంలోని ఎక్కువ మంది ఓటర్లున్న సెగ్మెంట్లు, వీటిలో ఓటర్ల సంఖ్య 5లక్షల పైనే. ఇందులోనూ రెండింటిలో అయితే ఆరు లక్షలపైనే ఓటర్లు ఉన్నారు. అంటే రెండు,మూడు సాధారణ నియోజకవర్గాలతో సమానం అన్నమాట. ఇవన్నీ హైదరాబాద్ నగరం,శివారు ప్రాంతాల్లో విస్తరించి ఉన్నవే. వీటిలో శేరిలింగంపల్లి(6.98లక్షలు)కుత్బుల్లాపూర్(6.69లక్షలు)ఎల్బీనగర్(5.56 లక్షలు) రాజేంద్రనగర్ (5.52లక్షలు),మహేశ్వరం(5.17లక్షలు) ఉన్నాయి.

## అసెంబ్లీ ఎన్నికలకు 106 మంది అబ్జర్వర్లు

≫ ఏర్పాట్లపై అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. ఐదు రాష్ట్రాల ఎన్నికలపై ఆయా రాష్ట్రాలు,వాటి సరిహద్దు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,డిజిపిలతో... సీఈసీ,ఇతర కమిషనర్లు వర్చువల్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి అంజనీకుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ పాల్గొన్నారు. ఓటింగ్ రోజు సరిహద్దుల్లో ప్రజల రాకపోకలకు అవకాశం లేకుండా పోలింగ్ తేదీకి ముందే రాష్ట్ర సరిహద్దులను మూసివేయాలని అత్యంత అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సిద్దంగా ఉందని... శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని సీఈవోకు సిఎస్ శాంతికుమారి తెలిపారు. ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజీపీలతో సంప్రదింపులు జరిపి సరిహద్దు చెక్‌పోస్టులను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో నిఘా పెంపుతో 385 కోట్ల మేర నగదు జప్తు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 17 సరిహద్దు జిల్లాల్లో 166 సరిహద్దు చెక్‌పోస్టులు... పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో 154 చెక్‌పోస్టులు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## ఎపి గ్రూపు-1, 2 పోస్టుల భర్తీకి ఈ నెలలో నోటిఫికేషన్

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ ప్రభుత్వ శాఖలో గ్రూపు-1.గ్రూపు-2 పోస్టులను భర్తీ చేయనుంది.ఇందుకు సంబంధించి ఒక ప్రకటన జారీ చేసింది.గ్రూపు-1 కింద 88,గ్రూపు-2 కింద 989 పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఈ ప్రకటనలో స్పష్టీకరించింది.గ్రూపు-1 కింద అదనంగా మరికొన్ని క్యారీ ఫార్వడ్డ్ కేటగిరి (నోటిఫికేషన్ జారీ చేసినప్పటికి భర్తీ కానివి) పోస్టులు కలుస్తాయని ఈ ప్రకటనలో పేర్కొంది.



గురువారం హైదరాబాద్ బాలాపూర్‌లోని పారిజాత నర్సింహారెడ్డి నివాసంలోకి వెళ్తున్న ఐటి అధికారులు

# భారీగా ఐటి సోదాలు

≫ బుధవారం తెల్లవారుజామునసే తనిఖీలతో విరుచుకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిన వారి ఇళ్ళు, వ్యాపార సంస్థలపై ఆదాయపన్ను అధికారులు దాడులు చేస్తున్నారు. కాంగ్రెస్ రెండు జాబితాలు ప్రకటించిన తరువాత అభ్యర్థులు వారి ముఖ్య అనుచరులు లక్ష్యంగా చేసుకొని ఐటి మరియు కేంద్రనిఘా సంస్థలు డేగకన్ను వేసి వుంచాయి. అభ్యర్థులకు సంబంధించిన పూర్తి సమాచారంతో దాడులు నిర్వహించేందుకు కార్యచరణ తయారించినట్లు సమాచారం. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నివాసం ఇంటికి ఉదయం చేరుకొని సోదాలు నిర్వహిస్తూ వున్నారు. బడంగల్‌పేట మేయర్ పారిజత నర్సింహారెడ్డి ఇంటిలో కూడా ఐటి అధికారులు తనిఖీచేస్తున్నారు. కాంగ్రెస్ టికెట్టు కోసం ఓ నాయకుడికి డబ్బులు ఇచ్చినట్లు ఇటీవల టికెట్టు లభించక ఆరోపణలు చేసిన నాయకుల ఇళ్ళను కూడా టార్గెట్ చేసి సదరు మనీలాండరింగ్ ద్వారా డబ్బులు దండుకున్న నాయకుడిని పట్టుకోవాలనే లక్ష్యంతోనే ఈ దాడులు జరుగుతున్నట్లు తెలసింది. బాలపూర్ గణేష్ లడ్డూను వేలంలో కొనుగోలు చేసిన వంగేటి లక్ష్మారెడ్డి ఇంట్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. భువనగిరి ఎంపి ప్రస్తుతం నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్న కొమటిరెడ్డి వెంకటరెడ్డి సడ్డకుడి ఇంట్లో వెతికినారు చేస్తున్నారు.కోకోపేట హిడెన్ గార్డెన్ లోని ఆయన నివాసంకు వెళ్ళి సోదాలు చేయడంతోపాటు అధికారులు దస్తావేజులు పరిశీలిస్తున్నారు. గిరిదరరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారి. దాదాపు 32 మంది ఐటి అధికారులు 14 ప్రాంతాల్లో ఉదయం ఐదున్నరకు చేరుకున్నారు. వీరికి రక్షణగా సిఆర్‌పిఎఫ్ బలగాలు కూడా వచ్చి ఆ పరిసరప్రాంతాల్లో మోహరించాయి.శంషాబాద్ బహదూర్ గూడలోని కెఎల్ ఆర్ ఫామ్ హౌజ్‌తో పాటు కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి నివాసం సికింద్రాబాద్‌లోని కెల్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేట్ ఆఫీసులోని ఐటి అధికారులు కీలక పత్రాలు పరిశీలిస్తున్నారు. గత ఇరువై ఐదురోజులుగా జరిగిన ఆర్థిక వ్యవహారాలపై అన్వేషిస్తున్నట్లు వినికిడి. కుటుంబ సభ్యులు సిబ్బంది వద్ద మొబైల్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తనఖీలు జరుగుతున్న ప్రాంతాల్లోకి ఇతరులను ఎవ్వరిని అనుమతించడంలేదు. బడంగల్‌పేట మేయర్ తిరుపతి వెళ్ళగా ఆమెభర్త నర్సింహారెడ్డి ఢిల్లీ వెళ్ళారు కూతురు మాత్రమే ఇంట్లో వుంది ఆమె వద్ద వున్న సెల్‌ఫోన్ ఐటి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు పాస్‌బుక్కులు డైరీలు ఇతర డాక్యుమెంట్లు పరిశీలిస్తున్నారు.

**కెఎల్‌ఆర్‌ఫాం వద్ద కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన**

ఐటి దాడుల వెనుక సబితా ఇంద్రారెడ్డి హస్తం వుందని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపణలు చేస్తున్నారు. కెఎల్‌ఆర్‌ఫాం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగినారు. కెఎల్‌ఆర్‌ను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డికి కేంద్రప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిఆర్‌పిఎఫ్ పోలీసులతో కాంగ్రెస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. పారిజాత నరసింహారెడ్డికి మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మధ్య విభేదాలు ఇటీవల తలెత్తాయి. గతంలో సబితకు నరిసింహారెడ్డి అత్యంత సన్నిహితుడుగా వుండేవారు. బాలపూర్ పరిసరాల్లో రియల్‌ఎస్టేట్ వెంచర్లు వైన్స్ నిర్వహిస్తున్నారు. ఇద్దరిమధ్య విభేదాలు రావడంతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

## ఇప్పటి వరకు నగదు, బంగారం, మద్యం మొత్తం రూ.439 కోట్లు స్వాధీనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్2:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.439 కోట్ల విలువైన నగదు,మద్యం,ఆభరణాలు,ఇతర కానుకలు స్వాధీనం చేసుకున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్కిల అధికారి వికాస్‌రాజ్ తెలిపాఆరు. గడిచిన 24 గంటలో స్వాధీనాల మొత్తం 11.88 కోట్లకు పైగా ఉందన్నారు. బుధవారం ఉదయం నుంచి 4.69 కోట్ల నగదు పట్టుబడగా...అక్టోబర్ 9 నుంచి స్వాధీనం చేసుకున్న మొత్తం నగదు 156.27 కోట్లుగా ఉందన్నారు. గడిచిన 24 గంటల్లో స్వాదీనం చేసుకున్న బంగార,వెండి ఆభరణాల విలువ 5.66 లక్షలుగా ఉందన్నారు. అక్టోబర్ 9 నుంచి ఇప్పటి వరకు రూ.165.27 కోట్ల విలువైన 263 కిలోల బంగారం, 1091 కిలోల వెండి, 19,071 క్యారెట్ల వజ్రాలు,5 క్యారెట్ల ప్లాటినం స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటితో పాటు రూ.43.28 కోట్ల విలువైన బియ్యం,కుక్కర్లు,చీరలు,గడియారాలు,ల్యాప్‌టాపలు ఫోన్లు,ఫ్యాన్లు,కార్లు, ఇతర కానుకలు పట్టుబడ్డాయన్నారు.

## బిజెపి మూడో లిస్టు

≫ ఇంకా లిస్టును ఎప్పుడు ప్రకటిస్తారు, తాము ప్రచారం ఎప్పటి నుంచి చేసుకోవా లంటూ నేతలు మండి పడుతున్నారు.

| క్రం. | సెగ్మెంట్ | అభ్యర్థి |
|---|---|---|
| 01. | పరకాల | కాళీ ప్రసాదరావు |
| 02. | నిజామబాద్ రూరల్ | దినేష్ కులచారి |
| 03. | బాన్సువాడ | యెండల లక్ష్మినారాయణ |
| 04. | బోధన్ | వి.మోహన్‌రెడ్డి |
| 05. | పినపాక | బాలరాజు |
| 06. | పాలేరు | ఎస్.రవికుమార్ |
| 07. | సత్తుపల్లి | రామలింగేశ్వరరావు |
| 08. | ఆలేరు | పి.శ్రీనివాస్ |
| 09. | నల్గొండ | ఎం.శ్రీనివాస్‌గౌడ్ |
| 10. | హుజుర్‌నగర్ | చల్లా శ్రీలతారెడ్డి |
| 11. | దేవరకొండ | కె.లాలూనాయక్ |
| 12. | ఆందోల్ | బాబుమోహన్ |
| 13. | నారాయణఖేడ్ | సంగప్ప |
| 14. | మెదక్ | పంజా విజయ్ |
| 15. | జహీరాబాద్ | ఆర్.రాజనర్సింహ |
| 16. | మంచిర్యాల | రఘునాథ్ వెరబెల్లి |
| 17. | ఆసిఫాబాద్ | ఆత్యారాం నాయక్ |
| 18. | మంథని | సునీల్‌రెడ్డి |
| 19. | పరిగి | కిరణ్ |
| 20. | ఎల్‌బినగర్ | సామరంగారెడ్డి |
| 21. | రాజేంద్రనగర్ | తోకల శ్రీనివాస్‌రెడ్డి |
| 22. | ఉప్పల్ | ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ |
| 23. | చేవెళ్ల | కె.ఎస్.రత్నం |
| 24. | జడ్చర్ల | చిత్తరంజన్‌దాస్ |
| 25. | అచ్చంపేట | సతీశ్ మాదిగ |
| 26. | వనపర్తి | అశ్వత్థామరెడ్డి |
| 27. | నారాయణపేట | పాండురంగారెడ్డి |
| 28. | మక్తల్ | జలందర్‌రెడ్డి |
| 29. | షాద్‌నగర్ | అందెబాలయ్య |
| 30. | ముషీరాబాద్ | పూసరాజు |
| 31. | సికింద్రాబాద్ | సారంగపాణి |
| 32. | జుబ్లీహిల్స్ | ఎల్.దీపక్‌రెడ్డి |
| 33. | సనత్‌నగర్ | మర్రిశశిధర్‌రెడ్డి |
| 34. | అంబర్‌పేట | కృష్ణయాదవ్ |
| 35. | మలక్‌పేట | ఎస్.సురేందర్‌రెడ్డి |

## 7,11 తేదీలలో ప్రధాని రాక

≫ పేరుతో బహిరంగ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే సభకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. బిజెపి అధికారంలోకి బిసిని సిఎం చేస్తామని కేంద్ర హోంమంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోడితో ప్రకటించి మరింత ముందుకు వెళ్లాలని బిజెపిని నేతలు భావిస్తున్నారు.

కాగా రాష్ట్రానికి ప్రధాని ఎన్నికల సందర్భంగా మూడు నుంచి నాలుగు సార్లు వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఈనెల 7,11 తేదీలలో నిర్వహించే బహిరంగ సభలతో పాటుగా నామినేషన్ల పర్వ ముగిసిన తరువాత కూడా ప్రచారం నిర్వహించేలా నాయకులు ప్లాన్ చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తరువాత అంటే 15వ తేది నుంచి ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు నేతలు పేర్కొంటున్నారు. అదేవిధంగా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 19వ తేది తరువాత కూడా ప్రధాని రాష్ట్రంలో ప్రచారం చేయనున్నారు.

కాగా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేసేందుకు జాతీయ నాయకత్వం రాష్ట్రానికి మూడు హెలికాప్టర్‌ను సమకూర్చింది. ఒక హెలికాప్టర్‌ను బండి సంజయ్‌కి కేటాయించగా, మరో రెండు కిషన్‌రెడ్డి, ఈటల, లక్ష్మణ్‌తో పాటు ముఖ్యనేతలు ప్రచారంలో ఉపయోగించుకోనున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో బండి సంజయ్‌కి ప్రత్యేక హెలికాప్టర్‌ను కేటాయించినట్లు తెలిసింది.

## సవరణ

గురువారం సంచికలోని అన్నారంలో 'బుంగ'లు శీర్షిక కింద ప్రచురించిన కథనంలో ప్రాజెక్టు వ్యయం లక్షల కోట్లుగా పొరబాటున ప్రచురితమైంది.

-ఎడిటర్



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌహాన్

# తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు తథ్యం

## ప్రాజెక్టు అవినీతి బయటపెట్టడానికే రాహుల్ కాళేశ్వరం పర్యటన: మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ కాళేశ్వరం పర్యటన కేవలం రాజకీయ స్వలాభం కోసం చేయలేదని అందులో జరిగిన అవినితిని తెలంగాణ ప్రజలకు తెలపడానికి అని మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రతి మనిషికి లక్షల రూపాయలు అప్పు భారం వేసిందని ఆమె ఆరోపించారు. కాళేశ్వరం వల్ల బంగారం అంత కెసిఆర్ ఫ్యామిలీ ఇంటికి చేరింది. కాళేశ్వరం ఒక ఫెయిల్యూర్ అని ఒప్పుకొని చెంపలేసుకొవాలి అని రేణుక డిమాండ్ చేసింది. కాళేశ్వరం విషయంలో క్వాల్టీ కంట్రోల్ అధికారులు నివేదిక ఏమైంది. కల్తీ విత్తనాలకు ఎనిమిది వేల మంది రైతులు నాశనమైతే కెసిఆర్ నోరు మెదపడంలేదని ఆరోపించారు. కౌలు రైతును మరిచిపోయారు కెసిఆర్ కౌలురైతును విస్మరించ కూడదని కాంగ్రెస్ భావించింది. అధికారమదంతో కెసిఆర్ విర్రవీగుతున్నారు. పంట దిగుబడికి ధరలు కోరితే జైలుకు రైతులను పంపారని ఆమె ఆరోపించారు. కాలువల్లో నీరు రావడంలేదని ఆవేదన చెందారు. ధరణి పోర్టల్ తో కెసిఆర్ భూములు కాజేసింది నిజంకాదా అని ఆమె ప్రశ్నించారు. సామాన్యుడికి న్యాయం జరుగలేదు. కెజి టు పిజి అన్నారు కదా బిఆర్ఎస్ నేతలు చదువుకుంటే బాగుండేది అని విమర్శించారు. తెలం గాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు తథ్యం అని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌహాన్ జోస్యం చెప్పారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతోంది. ఇచ్చిన మాటని నిల బెట్టుకొనేది కాంగ్రెస్ మాత్రమే. తెలంగాణ ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేయస్తాం అన్నారు. కాళేశ్వరం పేరుతో బిఆర్ఎస్ ఓట్లు దండుకొంటున్నదని కాంగ్రెస్ మొదలు పెట్టిన అంబేద్కర్ సుజల స్రవంతిని బిఆర్ఎస్ కాళేశ్వరంగా మార్చిందని ఆయన అన్నారు.



గురువారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతిధన్‌ఖడ్‌ను కలిసిన త్రిపుర గవర్నర్ ఇంద్రాసేనారెడ్డి

# ఎఐసిసి చీఫ్ మల్లికార్జునఖర్గేను కలిసిన మాజీ ఎంపి వివేక్ కుటుంబం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** పెద్దపల్లి మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి గురువారం ఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తన కుటుం బంతో కలిసి లాంఛనంగా కలిసినారు. కేంద్ర మాజీమంత్రి వెంకస్వామితో తనకు ఉన్న అనుబంధంను మిత్రుత్వంను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారని వివేక్ తెలిపారు. కెసిఆర్ రాక్షస పాలన అంతం చేయడానికి కలిసి పనిచేస్తానని వివేక్ ఈ సందర్భంగా ఖర్గేకు హామీ ఇచ్చారు. ఆయన వెంట వెంకటస్వామి భార్య సరోజన, కుమారదు వంశీకృష్ణ కూడా వున్నారు.

# కమ్యూనిస్టులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వరట!

### కేబినెట్‌లో బెర్త్‌లు ఇస్తారట!

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** 'ఇండియా' కూటమిలో ప్రధాన భాగస్వా మైన వామపక్షాల పార్టీలకు తెలంగాణలో త్వరలో జరుగబోతున్న అసెంబ్లీ ఎన్నిక లలో నాలుగు సీట్లైనా ఇవ్వడానకి ఔదార్యం చూపని కాంగ్రెస్ కేబినెట్‌లో బెర్త్‌లు ఇస్తామని ఆశ చూపుతున్నట్లు సమాచారం. సిపిఐ రెండు సీట్ల కోసం ఆశతో ఎదురు చూస్తుంటే సిపిఎం తనదారి తాను చూసుకొన్నది. తెలంగాణలో హంగ్ అసెంబ్లీ వస్తుందేమో అన్న భయంతో వామపక్షాలకు సీట్లు కేటాయించేందుకు వెనుకాడుతున్నామని కాంగ్రెస్ పార్టీ స్టార్ కాంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆసక్తి కరమై వ్యాఖ్యలు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒంటరిగా బరిలో నిలుస్తామని ప్రక టించిన కొద్ది క్షణాలకు కొమటిరెడ్డి వెంకటరెడ్డి వామపక్షాలను కెబినెట్‌లో తీసుకొని చెరొక మంత్రి పదవి ఇచ్చేస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల పొత్తు అంశం ఇప్పటి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగింది. కమ్యూనిస్టులు కోరుకున్న పలు స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. దీనితో సిపిఎం తీవ్ర అసంతృప్తికి గురైంది. తమకు ఏఏ సీట్లు ఇస్తారు ఎన్నిఇస్తారో అని లెఫ్ట్ ఇప్పటి వరకు వేచి చూశాయి. కొమటిరెడ్డి వెంకటరెడ్డి లెఫ్ట్ పార్టీలకు నాలుగు సీట్లు ఇస్తే ఓడిపోతారని హంగ్ వస్తే తమపార్టీకి నష్టం జరుగుతుందని ఆయన ఓ టివి చానల్‌తో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. అసలు లెఫ్ట్‌తో పొత్తు వద్దని ఆయన అభిప్రాయం కుండబద్దలు కొట్టి తెలిపారు. కమ్యూనిస్టుపార్టీలతో లోక్‌సభ ఎన్నికల్లో మాత్రమే పొత్తు ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు సీట్లు కేటాయిస్తే అది బిఆర్ఎస్‌కు వరంగా మారుతుందని వారు గెలిచేదిలేదు పాడులేదని ప్రైవేటు సంభాషణలో కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు. టిజెఎస్ మాదిరిగా సిపిఐ సిపిఎం వారి ఓటింగ్‌ను కాంగ్రెస్‌కు మళ్ళించి పోటీకి దూరంగా వుండాలనే వారిఅభిమతం కుండబద్దలు కొట్టి మరీ చెబుతున్నారు. సిపిఐకి ఇప్పటికే రెండు సీట్లు కొత్త గూడెం చెన్నూరు ఇచ్చారు. సిపిఎం మిర్యా లగూడ, వైరా స్థానాలు ఇస్తామని ప్రకటించారు. చివరి వరకు సస్పెన్స్‌లో పెట్టారు. సిపిఐకి హుస్నాబాద్ విషయంలో శృంగభంగం చేశారు. ఇపుడు వివేక్ వెంకటస్వామి బిజెపి నుంచి పార్టీలో చేరడంతో ఆయన కుమారుడికి టికెట్టు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ మొగ్గుచూపుతున్నది. ఫలితంగా సిపిఐ కూడా చెన్నూరుపై ఆశా వదులుకొనే పరిస్థితి దాపురించింది.

# పలు పురుగుమందుల వాడకంపై నిషేధం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** క్రిమిసంహారిక పురుగు మందుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు పురుగు మందు వాడకంపై నిషేధం విధించింది. డైకోఫాల్, డైనోక్యాప్, మేథోమిల్, మోనోక్రోటోఫాస్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ జాతిలో తొలి మూడు మందులకు ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, విక్రయాలు, పంపిణీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా మోనోక్రోటోఫాస్ మందు తయారీకి ఇక నుండి కొత్తగా ఎటువంటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేయబోమని స్పష్టం చేసింది. మరోపక్క మరి కొన్ని పురుగు మందులను కూరగాయలు, పండ్ల తోటలకు వినియోగించ వద్దని హెచ్చరించింది.

# సిద్దిపేట బిజెపికా! జనసేనకా?

## మూడో జాబితాలోనూ చోటుదొరకని సిద్దిపేట, హుస్నాబాద్ అభ్యర్థుల ఎంపికలో జాప్యంపై నేతల అయోమయం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్ బిజెపి అభ్యర్థుల పేర్లను మూడో జాబితాలో సైతం ప్రకటించకపోవడంతో అశావ హుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. సిద్దిపేట అసెంబ్లీ టికెట్ బిజెపికి కేటాయిస్తారా లేక పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తారా అర్థం కాక అశావహులు తలలు పట్టుకుం టున్నారు. అ పార్టీలోని ప్రధాన నాయకులు హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాలలో బరిలో నిలపడానికి వేర్వేరు అభ్యర్థుల పేర్లను సూచిసు డడంతో అ నియోజకవర్గాల అభ్యర్థుల పేర్ల ప్రక టన అలస్యం అవుతుందని పార్టీ శ్రేణులు చర్చిం చుకుంటున్నారు. సిద్దిపేట నుంచి శీకాంత్‌రెడ్డి, విద్యాసాగర్, చక్రధర్‌గౌడ్‌లు టికెట్‌ను అశిస్తున్న ప్పటికి మూడో జాబితలో సైతం అభ్యర్థి ఎవర న్నది తేలకపోవడంతో అశావహకులు అందోళన చెందుతున్నారు. సిద్దిపేట స్థానాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తారన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరి సిద్దిపేట బిజెపికి దక్కుతుందా లేక జనసేనకు కేటాయిస్తారవేచి చూడాల్సిందే. హుస్నాబాద్ టికెట్ సురేందర్‌రెడ్డి, బొమ్మం శ్రీరాం చక్రవర్తి, కర్ణకంటి మంజులలో ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం. కాగా దుబ్బాకలో సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, గజ్వేల్ నుంచి మాజీ మంత్రి ఈటెల రాజేందర్ బరిలోకి దిగుతున్నారు. రఘున ందన్‌రావు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈటెల రాజేందర్ సైతం గజ్వేల్‌లో ఇటీవల సమావేశం నిర్వహించి ఇతర పార్టీలలోని నాయకులను బిజెపిలోకి చేర్చుకునే పనిలో పడ్డారు. ఈనెల 3 నుంచి రాజేందర్ సైతం ప్రచారం నిర్వహించడానికి సర్వం సిద్దం చేసుకుం టున్నారు.

**ప్రచారానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్, బిఆర్ఎస్**

జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఅర్ఎస్ అభ్యర్థుల పేర్లను ఖరారు కావడంతో అయా పార్టీల అభ్యర్థులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బిఅర్ఎస్ నుంచి అ పార్టీ అధినేత, సిఎం కెసిఅర్ సిద్దిపేట మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్‌లకు కేటాయించగా గజ్వేల్ నుంచి సిఎం మూడో సారి బరిలోకి దిగుతున్నారు. దుబ్బాక నుంచి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. ఇక కాంగ్రెస్ నుంచి సిద్దిపేట పూజల హరికృష్ణ, హుస్నాబాద్ మాజీ ఎంపి పొన్న ం ప్రభాకర్, గజ్వేల్ డీసీసీ అధ్యక్షులు తూకుంట నర్సా రెడ్డి, దుబ్బాక చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలకు టికెట్లను కేటాయించారు. హుస్నాబాద్, దుబ్బాకలో బిఅర్ఎస్ అభ్యర్థులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు ఇతర నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉండగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రచార బాధ్యతలను అప్పగిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రచారం చేయడానికి సర్వం సిద్దం చేసుకుంటుండగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే మంత్రి హరీశ్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణాలు చేస్తు న్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సిఎం కెసిఅర్ గెలుపు బాధ్యతలను మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు తమ భుజస్కందాలపై వేసుకొని కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థుల్లో సిద్దిపేట నియోజకవర్గం అభ్యర్థి పూజల హరికృష్ణ మినహాయిస్తే దుబ్బాకలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్, గజ్వేల్ నర్సా రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టి గ్రామాలను చుట్టుముడుతున్నారు.

# నేడు కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లోకి కాసాని జ్ఞానేశ్వర్


## గోషామహల్ నుంచి పోటీచేసే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** ఇటీవల తెలంగాణ టిడిపి అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్ 2023 నవంబర్ 3న బిఆర్ఎస్‌లో చేరనున్నారు. శుక్రవారం ఉదయం 11-30 గంటలకు ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో ఆయన బిఆర్ఎస్‌లో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లి ఫార్మ్‌హౌస్‌లో సిఎం కెసిఆర్ సమక్షంలో చేరనున్నారు. భద్రతా పరమైన కారణాల దృష్ట్యా పరిమిత సంఖ్యలో తన అనుచర నాయకులతో ఆయన ఎర్రవల్లికి చేరుకోనున్నారు. కాసానిని గోషామహల్ నియోజకవర్గం నుంచి బరిలోకి దించాలని గులాబీ బాస్ కెసిఆర్ యోచనలో ఉన్నారని తెలుస్తోంది. ముదిరాజ్ సామాజిక వర్గానికి బిఆర్ఎస్ ఒక్క టికెట్ కేటాయించలేదు. 50 లక్షల ఓట్లున్న తమను అధికార పార్టీ లెక్క చేయడం లేదని ముదిరాజ్ సామాజిక వర్గం రాష్ట్ర వ్యాప్తంగా సభలు సమావేశాలు నిర్వహి స్తోంది. ఈ క్రమంలో ముదిరాజ్ సంఘానికి పెద్ద దిక్కుగా వ్యవహరించిన కాసాని జ్ఞానేశ్వర్ చేరిక తమక కలిసి వస్తుందని కెసిఆర్ భావించి గోషామహల్ టికెట్ ఇవ్వనున్నారని తెలుస్తోంది. అయితే ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థికి ఎంఐఎం మద్దతు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.

# రాష్ట్రంలో అదుపులోనే శాంతిభద్రతలు

## ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధం
## ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి
## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపిలతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ విడియో కాన్ఫరెన్సు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నా యని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. గురువారం ఈనెల 30న తెలం గాణతోపాటు దేశంలోని మరో నాలుగు రాష్ట్రాలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు వాటి సరిహద్దు రాష్ట్రాలకు చెం దిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపిలతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు ఎసి పాండే, అరుణ్‌గోయల్ విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిఘా పెంచడం జరి గిందని, దీని ఫలితంగా రూ.385 కోట్ల మేర నగదు జప్తు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రం లోని 17 సరిహద్దు జిల్లాలో 166 సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ సరిహద్దులో పొరుగు రాష్ట్రాలు 154 సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాయని తెలిపారు. సరిహద్దు రాష్ట్రాలతో సమర్థవంతమైన సమన్వయం కోసం డిజిపి కార్యాయలంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ సరిహద్దులో పొరుగు రాష్ట్రాలు 154 సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాయని తెలిపారు. సరిహద్దు రాష్ట్రాలతో సమర్థవంతమైన సమన్వయం కోసం డిజిపి కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామన్నారు. నవంబరు 28వ తేది నుంచి పోలింగ్ జరిగే 30వ తేది వరకు రాష్ట్రంలోన డ్రైడేగా ప్రకటిం చామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా ప్రశాంతంగా ఉన్నాయని, సాధారణ నేర కార్యకలాపాలు కూడా తగ్గుముఖం పట్టాయని డిజిపి అంజనీకుమార్ ఈసి అధికారులకు తెలిపారు. ఇప్పటి వరకు 182 మందిని ముందస్తుగా అదుపులోకి తీసుకు న్నామన్నారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఏర్పాట్లపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. సరిహద్దులో ప్రజల రాకపోకలకు అవకాశం లేకుండా పోలింగ్ తేదికి ముందే సరిహద్దులను మూసి వేయాలన్నారు. అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సిటి అండ్ ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునిల్ వర్మ, సిఇఒ వికాస్‌రాజ్, హోం ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, అదనపు డిజి మహేశ్‌భగవత్, జిఎడి సెక్రటరీ శేషాద్రి, సిఆర్‌పిఎఫ్ ఐజి చారు సిన్హాలు పాల్గొన్నారు.



గురువారం రాష్ట్రాల సిఎస్‌లు, డిజిపిలతో ప్రధాన ఎన్నికల కమిషనర్ నిర్వహించిన విడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ తదితరులు

# మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి

## కాళేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్ బలి తీసుకుంటే ప్రాజెక్టు ఆయన్ను బలి తీసుకొంటుంది
## నాసిరకం పనులతో లక్ష కోట్ల ప్రజాధనం వృధా
## కేంద్ర సహకారంతో కాంగ్రెస్ నాయకులపై ఐటి దాడులు : టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదారాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి వచ్చింది, కోట్లాది రూపాయల అవినీతితో కాళేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్ బలి తీసుకుంటే ఇప్పుడు ఆ ప్రాజెక్టు కెసిఆర్‌ను బలి తీసుకుంటున్నదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నిం చారు. గుడినీ గుడిలో లింగాన్నీ దిగమింగిన కెసిఆర్‌ను తెలంగాణ సమాజం శిక్షించాలన్నారు. కెసిఆర్ పాపం పండింది. కెసిఆర్ అవినీతి కుండ పగిలింది. మేడిగడ్డ కుంగింది. లక్షల కోట్ల ప్రజాధనం గోదావరిలో పన్నీరైంది అని వ్యాఖ్యానించారు.

మూడు రోజుల పర్యటన ముగించుకొని ఢిల్లీ వెళ్ళుతున్న రాహుల్‌గాంధీకి శంషాబాద్ విమానశ్రయంలో వీడ్కోలు పలికిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడినారు. బిఆర్ఎస్ ఎంత అవినీతికి పాల్పడినా బిజెపి కాపాడుతున్నదని ఆయన ఆరోపించారు. ఆ రెండు పార్టీల అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టు, దాని పరిధిలోని బ్యారేజీలు బలవుతున్నాయని అన్నారు. కెసిఆర్ అంటే ఇంత కాలం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని చెప్పుకున్నారు ఇపుడు కాళేశ్వరం కరప్షన్ రావు అని సంబోధించుకొనే పరిస్థితి వచ్చిందని అన్నారు. నాసిరకం పనులతో లక్షల కోట్లప్రజాధనం వృధా అయింది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లరు కుంగిపోయాయన్నారు. 25 పిల్లరు నుంచి 1వ పిల్లరు వరకు పూర్తిగా కుంగి పోయింది. పిల్లర్లు రెండున్నర ఫీట్లు కుంగిపోయినాయని ఇంజనీర్లు చెబుతున్నారు. ప్రాజెక్టు నిర్మించిన ఎల్ అండ్ టి కాంట్రాక్టు కంపెనీని బ్లాక్ లిస్టులు పెట్టాలని అన్నారు. సంబంధిత ఇంజనీర్లు సిడిఓపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఎట్టి పరిస్థితిలో కెసిఆర్‌ను ఓడించి తీరుతామన్నారు, మహేశ్వరం లో సబిగా ఇంద్రారెడద్ది ఓడిపోతారని బిఆర్ఎస్‌కు స్పష్టత వచ్చింది. అందుకే కేంద్రప్రభుత్వ సహాయంతో కాంగ్రెస్ నాయకులపై ఐటి దాడులు చేయిస్తున్నారు. మోడీ కంకణం కట్టుకొని కెసిఆర్‌ను గెలిపించాలనుకున్నా తెలంగాణ సమాజం తిప్పి కొడుతుందని కెసిఆర్‌ను పడగొడుతుందని ఆయన అన్నారు.



# కెఎల్ఆర్, చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఇళ్లు, కార్యాలయాలపై ఏకకాలంలో ఐటి దాడులు

## కెఎల్ఆర్ ఫాంహౌజ్ వద్ద భారీగా పోలీసు భద్రత
## భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్ నవంబరు 2, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎల్ఆర్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితోపాటు ఇటీవల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో కొనసాగిన బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి కుటుంబాలకు చెందిన ఇళ్లు, వ్యాపార సంస్థలు రియల్ ఎస్టేట్ కార్యాయాలపై గురువారం తెల్ల వారుజాము నుంచి ఏకాలంలో ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. దాంతో నగర శివారు ప్రాంతంలోని మహేశ్వ రం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళ నలు, నిరసనలు వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఈ ప్రాంతంలో ప్రజాదరణ చూసి సహిం చలేకనే కేంద్రం లోని బిజెపి రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు విమ ర్శలకు దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ఆర్ ఇంటిపై ఆయన కార్యాలయాలపై గురువారం ఉదయం నుంచి ఐటి అధికారులు దాడులు నిర్వహిస్తున్నారనే సమాచారం తెలియడంతో స్థానికంగా రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భారీ ఎత్తున్న కెఎల్ఆర్ నివాసం ఉంటున్న ఫాంహౌజ్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు అభిమానులు తరలిరావడం ఆయన నివాసం ఉంటున్న ఫాంహౌజ్ ప్రధాన గేట్ ముందు ఆందోళనలకు పార్టీ శ్రేణులు శ్రీకారం చుట్టారు. ఐటి దాడుల విషయంలో భారీగా తరలివచ్చె నాయకులను కార్యకర్తలను స్థానికంగా పోలీసులు ఎక్కడి కక్కడే నివారించారు. ఉదయం నుంచే కొన్ని సోషల్ మీడియాతోపాటు ప్రధానంగా కొన్ని న్యూస్ చానల్లలో కెఎల్ఆర్‌తోపాటు కుటుంభసభ్యులను ఆయనకు సంబంధించిన వ్యాపారం సంస్థలో కీలంగా పనిచేస్తున్న కొంతమంది వ్యక్తలను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిపై కూడా ఏకకాలంలో ఐటి అధికారులు దాడులు నిర్వహించ డంతో ఆ సమయంలో పారిజాత నర్సింహా రెడ్డి కుటుంబసమేతంగా తిరుపతిలో ఉండడం ఈ విషయంపై ఆమె స్పందిస్తూ ఐటి దాడులను తీవ్రంగా ఖండించారు.

బిఆర్ ఎస్, బిజెపి అభ్యర్థుల ఇళ్లపై దాడులు నిర్వహించకుండా తమపై దాడులు చేయడం పట్ల ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు.



# మెగా హీరో రామ్ చరణ్‌కు అదురుదైన గౌరవం

## ఆస్కార్ అకాడమీలోని యాక్టర్స్ బ్రాంచ్‌లో చోటు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** మెగా హీరో రామ్ చరణ్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. ఆర్ఆర్ఆర్ చిత్రం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రామ్ చరణ్‌ను ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అకాడమీలోని యాక్టర్స్ బ్రాంచ్‌లో చేర్చుకున్నట్లు అకాడమీ తాజాగా ప్రకటించింది. ఈ మేరకు యాక్టర్స్ బ్రాంచ్ కొత్త జాబితాను అకాడమీ విడుదల చేసింది. ఈ జాబితాలో రామ్ చరణ్ పేరును పేర్కొంది.

ఇక కొత్తగా 7 గురులు నటులు యాక్టర్స్ బ్రాంచ్‌లో చేరగా, ఇప్పటికే భారత్ నుండి జూనియర్ ఎన్టీఆర్‌కు అందులో స్థానం లభించింది. కాగా ఇప్పుడు రామ్ చరణ్ కూడా ఈ జాబితాలో చేరడంతో చిత్ర పరిశ్రమ నుండి అభివందనలు వెల్లువెత్తుతు న్నాయి.

వార్త


మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.

-జాన్ కెనడీ

# ఇది మనిషి ద్రోహమే!

తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లాంట అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్ల విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయి. ఈ అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడటం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు కూడా పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుకతవ్వకాలు మొదలుపెడితే కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145కోట్లకు చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీసంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజూకు 330 ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. అందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకురెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి గాలి కాలుష్యాన్ని కూడా పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణశాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం కారణంగా సకాలంలో వర్షాలు కురియకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవలకాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫానులతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలుకూడా చోటు చేసుకుంటున్నాయి. యేటా దాదాపు 380కిపైగాప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గూర్చి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ఇటీవల కాలంలో ప్రాణ,ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఆధునికంగా ఎంతో పురోగాభివృద్ధిలో పయనించినా, మరెంతో సాంకేతిక విజ్ఞానం సంపాదించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితి నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. ఆర్థికంగానో, సాంకేతిక పరంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతిముందు తలవంచక తప్పదు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావిన్స్‌లో ఒకేరోజు 2021 జులైలో ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చింది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగాఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. తుఫానుల బారినుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాలసీమగా మార్చేసింది. ఇప్పటికీ ఈ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాతూర్ భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు వస్తాయో, భూకంపాలు ఎప్పుడుముంచుకొస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాల్సి ఉంది. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్‌లో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజి

## ప్రజావాక్కు



### ఎన్నికల కాలం

వసంతకాలం వస్తే కాకేదో, కోకిలేదో తెలుస్తుంది. అలాగే ఎన్నికలు సమీపిస్తుండగా ఎవరుఎవరో స్పష్టమవుతుంది. కొందరు ఆదర్శాలు వల్లిస్తూ ఆచరణలో మాత్రం వాటికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మరికొందరు ఆదర్శాలు ఉన్నట్లు నటిస్తూ సమయానుకూలంగా ప్లేటు ఫిరాయిస్తున్నారు. అధికారాన్ని మించిన మత్తు లేదు. దానికి అలవాటు పడిన వారికి అవి లేకపోతే బతకలేరు. అందుకే పార్టీలు మార్చిడే తార్కాణం. ఈ అధికార వ్యామోహానికి హేమాహేమీలే పడిపోతున్నారు. అయితే కొన్నాళ్లుగా అలవాటు పడిన ప్రజలకు మాత్రం ఎవరు ఏ పార్టీలో చేరినా ఆశ్చర్యపడడం లేదు. నాయకులు పార్టీలు మారేది తమ పదవులను తమ ఆస్తులను కాపాడుకోవడానికేనని ప్రజలు ఏనాడో గ్రహించారు. పవిత్రులెవరో, అపవిత్రులెవరో తెలివైన ప్రజలకు బాగా తెలుసు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పేదలకు ఐబి చదువు

ఒక వ్యక్తి బాగుపడితే ఆ కుటుంబం బాగుపడుతుంది. అటువంటి కొన్నికుటుంబాలుబాగుపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అలాంటి కొన్నిగ్రామాలు అభివృద్ధి పథంలో నడిస్తే రాష్ట్రం అభివృద్ధిపరుగులు తీస్తుంది. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదవాలనే ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా విద్యకు ఎనలేనిప్రాధాన్యత కల్పించింది. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు అన్నిప్రభుత్వ పాఠశాలల్లోఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చింది. నాడు, నేడు పనులతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఒకటవ తరగతి నుంచి ప్రారంభించి యేటా ఒక తరగతి చొప్పున పెంచుతూ ప్లస్ 2వరకు ఐబి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళా రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలుచేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

- కె.భార్గవి, గుంటూరుజిల్లా

### రైలు ప్రమాదాల నివారణ

మనదేశంలో వరుసగా రైలు ప్రమాదాలు ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందుకు అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు, డ్రైవర్లకు సుదీర్ఘ పనిగంటలు కేటాయించడం. అలాగే డ్రైవర్ల ఆరోగ్య సమస్యల వల్ల కూడా ఇటువంటి ప్రమాదకర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం మనరైల్వేశాఖలో లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో భద్రతా విభాగానికి చెందినవే ఎక్కువగా ఉండడం గమనార్హం. రైలు ప్రమాదాల నివారణకు జర్మనీ, జపాన్, చైనా వంటి దేశాలు ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన భారతీయ రైల్వేశాఖలో కూడా అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చు. నిత్యం కొన్ని వేలమందికి పైగా ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు. కావునా ప్రయాణీకులందరికీ భద్రత సౌకర్యాలను కల్పించే బాధ్యతను రైల్వేశాఖ అధికారులు విస్మరించకూడదు. వీలైనంత త్వరగా రైల్వేశాఖలో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి.

-కూరపాటి ఉమా, కొండాపూర్, జనగామ జిల్లా

### అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసన సభ ఎన్నికలలో పోటీచేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్ని వర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్నిపార్టీల వారు దీన్నిఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-ఎన్.రామకృష్ణ,నల్గొండజిల్లా

### దాడులు సరికాదు

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. మెదక్ సిట్టింగ్ ఎంపి త్వరలో దుబ్బాక శాసనసభ నియోజకవర్గం నుండి ఒక పార్టీ తరపున పోటీ చేయనున్న కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి ప్రజాస్వామిక వాదులు తప్పనిసరిగా ఖండించవలసిన అవసరం ఉంది. ప్రజల చేత, ప్రజల కొరకు సేవ చేయడానికి పార్లమెంటుకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిపై దాడి చేసిన దుండగులను పార్లమెంటు చట్టం ప్రకారం శిక్షించాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయంలో దాడులు చేయడం దారుణమైన చర్య.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసి ముఖ్యమంత్రి..రాజ్యాధికార మంత్రం!

**భారతీయ జనతా పార్టీ కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసిలకు మంత్రులుగా అవకాశం కల్పించినట్లుగానే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించినట్లుగానే బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా కులగణన, ఓబిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్లకోసం మహిళాబిల్లు తీసుకురాగలిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కూడా తీసుకురాగలిగితే దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన తరగతుల తమ చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తాయి. బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం పార్టీలు ఆ విధమైన ఆలోచనలు చేయాలి.**



డాక్టర్ తిరునాహరి శేషు

తెలుగు రాష్ట్రాలలో 50 శాతంపైగా జనాభా గల బలహీనవర్గాల చిరకాల వాంఛ అయిన రాజ్యాధికారం దిశగా తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి జరగబోతున్న ఎన్నికలలో బిజెపి ప్రకటించిన బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో తొలి అడుగు పడిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో బిజెపికి అవకాశం ఇస్తే బిసివర్గాల నుండి బిసిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తామని సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలోకేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక కీలక పరిణామంగానే చెప్పాలి. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో తప్ప సహజంగా జాతీయ పార్టీలు ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ముందుగా ముఖ్యమంత్రిని ప్రకటించే సంప్రదాయం లేదు. కానీ బిజెపి రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలలో భాగంగా తన అమ్ములపొదిలో ఉన్న బ్రహ్మాస్త్రమైన బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామనే ప్రకటన చేసిందనే చెప్పాలి. ఆరు దశాబ్దాల తెలుగు రాష్ట్రాల ఎన్నికల చరిత్రలో ఇలాంటి ఒక ప్రతిపాదన ఏ పార్టీ నుండి రాకపోవడంతో బిసి ముఖ్యమంత్రి ప్రకటన బిజెపికి రాజకీయంగా ఎన్నికలలో కలిసి వస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. బిసిలు సగం, బిసిలకు సగం, అవకాశాలలో సగం, ఆర్థికంలో సగం మేమెంతో మాకు అంత వాటా రాజ్యాధికారమే బిసిల అంతిమ లక్ష్యం అని బిసిలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. 58 సంవత్సరాలు కొనసాగిన సమైక్యాంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దశాబ్దకాలంలో కానీ బిసిలకు ముఖ్యమంత్రిగా అవకాశం దక్కక పోగా అధికారంలో కూడా సరైన ప్రాతినిధ్యం దక్కలేదనే అసంతృప్తి బిసి వర్గాలలో గూడుకట్టుకొని ఉంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో 1982లో కొన్ని నెలలు మాత్రమే సి జగన్నాథ రావుకి ఉప ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారు. కొండా లక్ష్మన్ బాపూజీని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని ఇందిరాగాంధీ భావించినా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ రాష్ట్రంలో 50 శాతానికిపైగా బలహీనవర్గాల జనాభా ఉన్నా రాజ్యాధికారంలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం వాటా దక్కటం లేదనేది వాస్తవం.

ఈ నేపథ్యంలోనే బిజెపి బిసికి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామనే హామీ బిసి వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలైన భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలలో ఒక్క బిజెపికి మాత్రమే భవిష్యత్తులోనైనా బిసిని ముఖ్యమంత్రిగా చేయగల అవకాశం ఉందని బిసి సామాజిక వర్గాలు విశ్వసిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీ అయిన బిఆర్ఎస్ ఎన్నడూ బిసిని ముఖ్యమంత్రి చేయలేదు. కాంగ్రెస్ గత చరిత్రను పరిశీలిస్తే కూడా బిసికి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తుందనే నమ్మకం కుదరటం లేదు.కాబట్టి బిసిల చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం అనే



అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను, తెలంగాణ రాష్ట్రంలోనూ రెండు సామాజిక వర్గాలే రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంటే జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బలహీన వర్గాలు మాత్రం పల్లకీలు మోసే బోయలుగా మాత్రమే మిగిలిపోయారనే విషయాన్ని గమనించాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, సామాజిక వర్గాలు తెలంగాణలో కొన్ని సామాజిక వర్గాలు రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంటే బిసిలు మాత్రం రాజ్యాధికారం కోసం ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి 16మంది ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తే ఒక్క రెడ్డి సామాజిక వర్గం నుండి తొమ్మిది మంది కమ్మ సామాజిక వర్గం నుండి ముగ్గురు ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తే అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి ఇటు తెలంగాణలో రెండు పర్యాయాలు వెలమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రిగా అవకాశం దక్కింది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రంలో కానీ ఒక్కసారి కూడా బిసిలకు ముఖ్యమంత్రిగా అవకాశం దక్కలేదు.

గడిచిన తెలంగాణ శాసనసభలో బిసిల ప్రాతినిధ్యం కేవలం 23 మంది శాసనసభ్యులు మాత్రమే ప్రస్తుతం తెలంగాణ శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ 22 మంది బిసి అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ కేవలం 20 మంది బిసి అభ్యర్థులకు మాత్రమే పోటీ చేయడానికి అవకాశం కల్పించాయి. ఆంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రంలో కానీ బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగాను జెండాలు మోసే కూలీలుగా పార్టీలు భావించడం వలన బిసిలు రాజ్యాధికారానికి దూరంగా నెట్టివేయబడ్డారు. ఒక పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బిసిని ముఖ్యమంత్రిని చేస్తామనే హామీ ఇవ్వడం ఇదే మొదటిసారి. దశాబ్దాలుగా రాజ్యాధికారం కోసం ఎదురుచూస్తున్న బలహీనవర్గానికి బిసి ముఖ్యమంత్రి ఆ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిందిగానే భావించాలి. బిసిముఖ్యమంత్రి హామీఇచ్చిన బిజెపి అధికారంలోకి వస్తుందా?రాదా? గెలుస్తుందా? గెలవదా? అనేది ముఖ్యం కాదు. ఒక పార్టీ ఎన్నికలలో తన వైఖరిని స్పష్టం చేసింది. మిగతా పార్టీలు కూడా తమ వైఖరి స్పష్టం చేయకుండా విమర్శలు చేయడమంటే వారి అగ్రకులాల ఆధిపత్య భావజాలం బలహీనవర్గాలకి అధికారం దక్కకూడదని భావిస్తున్నట్లుగానే కనపడుతుంది. భారతీయ జనతా పార్టీ బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామనే హామీ మిగతా రెండు రాజకీయ పార్టీలపైన ప్రభావం చూపెడుతుంది అనటంలో సందేహం లేదు. భారతీయ జనతా పార్టీ ప్రకటనతో ఎన్నికలలో బిసి ముఖ్యమంత్రి బిసిలకు దక్కాల్సిన వాటా బిసిల అభివృద్ధి సంక్షేమం అనేటువంటి అంశాలు తెరపైకి వస్తాయి. ఒక అజెండాగా మారుతాయి. భారతీయ జనతా పార్టీ కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసిలకు మంత్రులుగా అవకాశం కల్పించినట్లుగానే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించినట్లుగానే బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా కులగణన, ఓబిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్లకోసం మహిళాబిల్లు తీసుకురాగలిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కూడా తీసుకురాగలిగితే దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన తరగతుల తమ చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తాయి.బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం పార్టీలు ఆ విధమైన ఆలోచనలు చేయాలి.●

# మహిళలపై గృహహింస ఆగేదెన్నడో?



ఐ.ప్రసాదరావు

దేశవ్యాప్తంగా నవంబర్ 3వ తేదీన జాతీయ గృహిణిల దినోత్సవం జరుపుతూ వివిధ కార్యక్రమాలు చేపడుతూ అభినందనలు తెలుపుతూ ఉంటాం. కానీ నేటికీ దేశంలో 81.2 శాతం మహిళలు వెట్టిచాకిరి వలలో జీవితాలు గడుపుతూ ఉండుట గమనార్హం. ఇంటికి దీపం ఇల్లాలే అనే పేరుతో మన పితృస్వామిక కుటుంబ వ్యవస్థలో మహిళలను ఇంటికే పరిమితం చేస్తూ, వంటింటికే తన జీవితం అంతా అంకితం చేసేలా మన కుటుంబ వ్యవస్థ నిర్మించుటచే, ఎన్ని సామర్థ్యాలు ఉన్నా మహిళల ఎదుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు మన దేశంలో ఉన్న పితృస్వామిక కుటుంబ వ్యవస్థ నిర్మించబడింది. అనేక సామాజిక పోరాటాల ద్వారా ముఖ్యంగా సావిత్రి బాయ్ ఫూలే, జ్యోతిరావు ఫూలే, రఘుపతి వెంకటరత్నం నాయుడు, గురజాడ, వీరేశలింగం, అంబేద్కర్ వంటి ఎందరో సంఘసంస్కర్తలు కృషి ఫలితంగా దేశంలో మహిళలకు చదువు, ఉద్యోగం, హక్కులు,చట్టాలు వచ్చాయి. అంతేకాకుండా వరకట్న నిషేధ చట్టం, నిర్భయ చట్టం, దిశాయాప్, 2005లో వచ్చిన గృహహింస నిరోధక చట్టం వచ్చినా మహిళలకు రక్షణ భద్రత లేకుండా ఎక్కడ చూసినా మహిళల పట్ల వివక్షత లైంగిక వేధింపులు, దాడులు జరుగుతూనే ఉన్నాయి. దేశంలో చాలా కుటుంబాల్లో వెలుగుచూడని మహిళలపై జరుగుతున్న దాడులు, హింసలు కోకొల్లలు.ముఖ్యంగా వరకట్న వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్న మహిళలు ఎందరో. ఆ తల్లిదండ్రుల కడుపు కోత తీరేదెన్నడు? అనాథలుగా మిగులుతున్న వారి పిల్లలకు రక్షణ ఎవరు? అనే ప్రశ్న వెంటాడుతూనే ఉంది. ఇక పిల్లలను కని, పెంచి పెద్ద చేసిన మాతృమూర్తిగా, తల్లిదండ్రులు పెద్దవారు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తాను ఇష్టపడిన వ్యక్తిని వివాహం చేసుకొని 24/7 ప్రతీక్షణం తన జీవితాన్నితన కుటుంబం కొరకే తాను వెలుగుతూ, కరుగుతూ తన జీవితాన్ని



అర్పించే గృహిణిల త్యాగం కొలవగలమా? వెలకట్టలేని ఆ జీవితాలను మానవతా వాదులుగా మనమే మనలో సగభాగంగా అన్ని విధాలుగా తీర్చిదిద్దాలి. గృహిణిలు అంటే వంటింటికే పరిమితం అనే భావన నుంచి బయటపడాలి. వారి శ్రమలో భాగస్వాములు కావాలి. కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉండాలి. సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలి. మత, కుల, లింగ, ఆధారంగా అణచివేయరాదు. ముఖ్యంగా మహిళల చదువులకు పెద్ద పీట వేయాలి. మహిళల ఆరోగ్యానికి కుటుంబ సభ్యులు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ఎందుకంటే మహిళల్లో ముఖ్యంగా గృహిణిల్లో చాలా మంది పోషకాహారం లోపం ఎక్కువగా ఉంటుంది అని ఆరోగ్య సర్వే పేర్కొంటుంది. కరోనా కాలంలోఎక్కువగా వీరికే నష్టం వాటిల్లింది. ఇంటిలో తల్లిదండ్రులు, అత్తమామలు, భర్త, పిల్లల పోషణలోనే గృహిణిల జీవితం గడిచిపోతుంది. దీంతో వీరి ఆరోగ్యం క్షీణిస్తుంది. చదువుకుని, ఉద్యోగం చేస్తున్నగృహిణిల జీవితాల్లోకూడా అణచివేత, హింసా జరుగుతూనే ఉంది. మహిళలు గృహిణిలకు ఆర్థికస్థోమత, స్వాతంత్ర్యం కంటే సామాజిక న్యాయంచేయాలి. మగవారితో సమానంగా మహిళలకు స్థానం కల్పించాలి.ప్రస్తుతం వచ్చిన చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం తక్షణమే అమలు చేయాలి. అంతేకానీ 2029 నుంచి అమలు చేస్తాం అనే భావన వెనుక ఉన్న అణచివేసే గుణాన్ని ప్రశ్నించాలి. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే భావన మరువరాదు.ఈ రోజు అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. ఇటీవల కాలంలో దేశభద్రతకు సంబంధించి ఆర్మీ, శాస్త్రసాంకేతిక రంగాల్లో, క్రీడల్లో మహిళలు రాణిస్తూఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. అదే విధంగా ప్రతీ ఇంటిలో మహిళగా, గృహిణిగా అనేక సేవలు అందిస్తున్న మహిళల శ్రమను ఇకనైనా గుర్తించాలి. గౌరవించాలి.మహిళలు,బాలికలు, గృహిణిలపై జరుగుతున్న దాడులు, అణచివేతలు,హింసలపై మనం అందరం గళంఎత్తాలి. మహిళా సాధికారత దిశగా ప్రయాణం చేయాలి. చట్టాలు చేయడమేకాదు వాటిని సక్రమంగా అమలుచేయాలి.ముఖ్యంగా మహిళా చట్టాలపై గృహిణిలకు, బాలికలకు అవగాహన కల్పించాలి. మహిళలు, బాలికలు భద్రత రక్షణ కోసం వారి అభివృద్ధి కొరకు పురుషులు ప్రభుత్వాలు,మీడియా,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సహకరించుటయే ఈ దినోత్సవ ప్రాధాన్యతను అని అందరూ గ్రహించాలి. ●

# అన్ని దేశాల లక్ష్యం ఉగ్రవాద నిర్మూలనే!

డాక్టర్ ఆసయ్య ఐఐఎస్

భారతదేశ విదేశాంగ విధానం, విధివిధానాలను ఏ దేశం ప్రశ్నించలేదు. కానీ ఇటీవల భారత్ అన్ని అంతర్జాతీయ సమావేశాలలో మన ప్రధాని నరేంద్రమోడీ మానవాళిని అంతర్జాతీయ ఉగ్రవాదం నుండి బయటపడేయాలి అని పిలుపు నీయడమే కాక ఉగ్రవాదాన్ని పారద్రోలడానికి దేశాలన్నీ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిస్తున్నారు. కానీ ఉగ్రవాదం తొలగకపోగా పాకిస్థానీయులు ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నారు. కాశ్మీరులో ఉగ్రవాదుల దాడులు తగ్గాయని ప్రకటించిన ప్రభుత్వమే తరచు కాశ్మీరు సెక్టారులో ఉగ్రవాదుల దాడులకు మిలిటరీ అధికారులు, సామాన్య పౌరులు బలవుతున్నారని ప్రకటిస్తుంది. ఉగ్రవాదం భారత్‌కు పక్కలో బల్లెంలా తయారైంది. ఒకపక్క ఆజాద్ కాశ్మీర్ లేదా ఆక్రమిత కాశ్మీరులు ఉగ్రవాద గ్రూపులకు స్థావరం కల్పిస్తున్న పాకిస్థాన్, మరోపక్క అఫ్ఘానిస్థాన్‌లో ఉగ్రవాద సంస్థ అయిన తాలిబన్‌ల పరిపాలనతో భారత్‌కు నిరంతరం ముప్పు పొంచి ఉంది.అదే రీతిలో మధ్య ఆసియాలో ఉగ్రవాదులకు స్వర్గధామంగా కొన్ని గ్రూపులు ఐఎస్ఐఎస్, తాలిబన్, జయిషే మహ్మద్, తారిక్ ఇతారిక్‌లు వారి మద్దతును పొందుతున్న ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థ 1985-90వరకు కొనసాగిన ఉగ్రవాదం అనంతరం అణిగిపోయింది. కానీ ఇటీవలే కెనడాలో నివసిస్తున్న సిక్కు మతస్థులు తిరిగి ఖలీస్థాన్ నేషన్ స్వతంత్ర దేశం కావాలనే డిమాండ్‌తో కెనడా దేశం భారతదేశంవైపు వేలెత్తి చూపిస్తుంది. జి20 దేశాల సమావేశానికి కెనడా ప్రధాని, ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జార్ భారతదేశ మద్దతుతో హత్యగావింబడ్డాడని ఆరోపణ చేయడం హాస్యాస్పదంగా ఉంది. ఆ స్టేట్‌మెంట్ భారత్ అన్నివిధాలుగా ఖండించింది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదులు 1980, 1990 దశకంలో కెనడా ప్రధాని సీనియర్ ట్రూడో మద్దతు నిచ్చారు. తిరిగి 2023లో జూనియర్ ఆస్టిన్ ట్రూడో ఖలిస్థానీయుల తరపున వారికి మద్దతుగా మాట్లాడటం మానిపోయిన పుండును గాయపరిచినట్లే అవుతుంది. ఖలిస్థాన్ ఉగ్రవాది 2022లో రెడ్‌ఫోర్టు మీద వారి జెండా ఎగుర వేయడం, అనంతరం భారత్ మూడు వ్యవసాయ చట్టాల రద్దుకు జరిగిన ఉద్యమంలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు పరోక్షంగా మద్దతు నివ్వడం అలా చెదురు మదురు సంఘటనలకు ఖలిస్థాన్ సంస్థ మద్దతు ఉందని ఇంటెలిజెంట్ సంస్థలు ఆరోపణలు చేయడంతో ఇరుగుపొరుగు దేశాలు భారత విదేశాంగ విధానాన్ని తప్పుపడుతున్నాయా? అన్న సందేహం కలుగక మానదు. అదే విధంగా ప్రధాని మోడీ కొన్ని ఉగ్రవాద లేదా నియంతృత్వ దేశాలను సందర్శించడం కూడా భారత్‌పై ఉగ్రవాద నీలినీడలు కమ్మాయని చెప్పవచ్చును. ప్రధాని మోడీ తటస్థ విధానం పేరుతో ఇజ్రాయెల్ నియంతృత్వ ప్రధానిని మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పిలవగా హాజరుకావడంతో ఇజ్రాయెల్ దేశాన్ని ఐక్యరాజ్యసమితి 1990లో ఉగ్రవాద దేశంగా ప్రకటించిన దేశంతో స్నేహం కుదుర్చుకోవడాన్ని మధ్య ఆసియా ముస్లిం, అరబ్బు దేశాలు కూడా తప్పుపట్టాయి.అలాంటి టెర్రరిస్టు స్టేట్‌ను భారత్ గుర్తించి, సత్సంబంధాలు కొనసాగించడం ఎంత వరకు సబబు? అటు ఉగ్రవాద దేశంతో స్నేహం ఇటు దానికి వ్యతిరేకంగా పోరాడే దేశాలతో మైత్రి కొనసాగించడం వలన ఇలాంటి ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా సిరియా, ఈజిప్టు, లెబనాన్, ఇరాన్‌లు వ్యతిరేకంగా ఒకరి మీద ఒకరు కత్తికట్టి ఉన్నాయి. అది నిన్నమొన్న జరిగిన పాలస్తీనా మద్దతు ఉగ్రవాద సంస్థ 'హమాస్' ఇజ్రాయెల్‌పై దాడి చేసి 300 మందిని ఊచకోత కోయడం ప్రపంచదేశాలన్నింటిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ దాడులు సంఘర్షణలు నేటివికావు. గత నాలుగు దశాబ్దాలుగా ఇజ్రాయెల్ వర్సెస్ అరబ్బు దేశాల మధ్య సంఘర్షణల ఫలితమే. ఇజ్రాయెల్ రెండువేలలో పాలస్తీనా అరబ్బుల దేశాన్ని ఆక్రమించుకొని కలిపేసుకుంది. ఆనాటి నుండి ఉగ్రవాదులు భారత్‌కు వ్యతిరేకంగా బాహాటంగా విమర్శించడం జరుగుతుంది. మరోపక్క శ్రీలంక ఎల్.టి.టి.ఇ ఉగ్రవాదంతో పోరాటం జరపడం వలన ఆ ఎల్‌టిటిఇ భారత్‌ను వ్యతిరేకంగా చూడడం జరిగింది. భారత్,శ్రీలంకకు మద్దతు నిచ్చి ఎల్‌టిటిఇ ఉగ్రవాదులను మట్టుపెట్టించింది. అప్పటి నుండి శ్రీలంక భారత్ పట్ల వ్యతిరేకతతో చైనాతో జతకట్టింది. 2021-22లో శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం రాగా అంతకుముందు కొవిడ్-19తో ఒట్టిపోయిన దేశం శ్రీలంకకు ఆర్థికంగా భారత్ ఆదుకొంది. అయినా శ్రీలంకలో చైనాకు యుద్ధ స్థావరాలను ఏర్పర్చుకునేందుకు స్థలాన్ని కేటాయించింది. ఎందుకంటే అంతర్జాతీయంగా చైనా ఆదుకొంటున్నది. చివరకు భారత్ శ్రీలంకకు ఆహార కొనుగోలుకు ఇరవై మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందచేసింది. అదే రీతిలో మారిషస్‌ను కూడా భారత్ ఆదుకుంటున్నది. కాని 2023 జూన్‌లో జరిగిన ఎన్నికలలో చైనా మద్దతు దారుడు అధ్యక్షుడుగా గెలిచాడు. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ ఉగ్రవాద వ్యవస్థ ప్రభుత్వం కొనసాగుతుంది. దీనివలన భారత్ సరిహద్దు ఎన్‌డబ్ల్యుఎఫ్ఎ సురక్షితంగా లేదు.

మరోవైపు పాకిస్థాన్ ఇండియాపట్ల 1948 నుంచి శత్రుత్వం కలిగి భారత్‌ను ఒక భూతంగా చూపించి పశ్చిమ దేశాల నుండి సహాయం పొందుతుంది. అంతేకాదు హిందూముస్లిం బేధాలు సృష్టించి అన్ని విధాలుగా లబ్ధిపొందుతుంది. మరోవైపు చైనా ఇండియాకు 3,600 కి.మీ సరిహద్దు ఉంది. దాన్ని ఆక్రమించేందుకు చైనా 1962లో ఇండియాపై దండెత్తింది. శ్రీలంక, ఐక్యరాజ్యసమితిలో దౌత్యంతో ఇండో- చైనా బార్డర్‌గా మాక్‌మోహన్ లైను గీసింది. కాని రెండు దేశాలు ఆ సరిహద్దును స్థిరీకరణచేయలేకపోవడంతో తరచు ఇండియా చైనాల మధ్య 2009 తరువాత సరిహద్దు సమస్య తలెత్తింది. 2021-22లో ఘర్షణకు దారితీసి రెండు వైపుల ప్రాణనష్టం జరిగింది. చైనా అక్రమదాడులు వలన ప్రాణ, ధన నష్టం జరిగింది. ఇండియాపై పాక్ ఉగ్రవాదులు తరుచు కాశ్మీరులోని ఆక్రమిత కాశ్మీరులో చైనా, పాక్, అఫ్ఘాన్ ఉగ్రవాద దాడులకు నిలయమైంది. ఐక్యరాజ్యసమితి కూడా పాకిస్థాన్‌ను ఉగ్రవాద డెన్‌గా గుర్తించింది. పాక్‌లో అన్ని వ్యవస్థల దాడులకు మూలమైన ఉగ్రవాదులున్నారు. వారికి చైనా ఆర్థికంగా సహాయపడుతుంది.ఉగ్రవాదం నిరుద్యోగులకు ఒక వృత్తి. బతుకు తెరువు. ఉగ్రవాదం నిరుద్యోగ సమస్యకు ప్రత్యామ్నాయంగా మారింది. నిరుద్యోగులలో తెలివైన నాయకుడు ఒకర్ని ఎన్నుకొని ఆయన కింద నడుపుతుంటారు. ఉగ్రవాదులు ప్రభుత్వాలను నిలబెడతాయి, పడగొడలాయి.ఉగ్రవాదులకు ప్రభుత్వాలు ప్రాజెక్టులు కట్టబెట్టడం, నిర్మాణపు పనులు కాంట్రాక్టు ఇవ్వడం ద్వారా ఉగ్రవాదులను నిలబెట్టుకొంటాయి. ఉగ్రవాదం ప్రభుత్వనేతలను మార్చుతుంది. వారికి అంటే ఉగ్రవాదులకు అనుకూలమైన ప్రభుత్వాలను కొనసాగించడం వాటితో బేరసారాలు కుదుర్చుకొని ఉగ్రవాదులు పబ్బం గడుపుకుంటాయి. రౌడీలు మార్పు చెంది ఉగ్రవాదులుగా మారుతారు. ఆయా దేశాలపై పెత్తనం చెలాయిస్తారు. నాయకులను కిడ్నాప్ చేయడం, చంపేయడం, బాంబులు పెట్టడం వంటివి చేస్తాయి. వీరి ఉద్దేశ్యం సంపాదనే ముఖ్యం.గ్యాంగ్‌ను మెయింటేన్ చేస్తాయి.కనుక భారతదేశం వీరిని దృష్టిలో ఉంచుకొని నిరోధించుటకు ప్రత్యేక పోర్స్‌ను ఏర్పాటు చేసింది.వివిధ దేశాలతోను సమన్వయం చేస్తుంటారు. కనుక తృతీయ ప్రపంచ దేశాలు వీరిపట్ల జాగరుకతో వ్యవహరించి దౌత్యసంబంధాలను పటిష్టం చేసుకొని విదేశాంగ విధానం నడుపుతుంటాయి. అన్ని దేశాలు,వ్యవస్థలు, ఐక్యరాజ్యసమితి, జి-5, జి-20 లాంటి దేశాలు ఎన్నోవిధాలుగా ఉగ్రవాదాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ●

# ఇడి విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు

## సమన్లు చట్టవిరుద్ధమంటూ లేఖ

## మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి పయనం


Arvind Kejriwal

**న్యూఢిల్లీ, నవంబరు 2:** మద్యం కుంభకోణం కేసులో తనకు జారీచేసిన సమన్లు వాపస్ తీసుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇడికి లేఖ రాశారు. అవి పూర్తిగా రాజకీయ కక్షతో జారీ చేసినవని అభివర్ణించారు. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం గురువారం నవంబరు 2న ఆయన ఇడి కార్యాలయంలో హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయనకు సమన్లు జారీచేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇడి కార్యాలయం సమీపంలో ఆప్ కార్యకర్తలు గుమిగూడకుండా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. తుగ్లక్ రోడ్డులోని ఇడి కార్యాలయం వద్ద పోలీసు యంత్రాంగం పలు వరుసల్లో బారికేడ్లను ఏర్పాటు చేసింది. భారీ సంఖ్యలో పోలీసులు, పారా మిలిటరీ బలగాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. అలాగే డిడియు మార్గ్‌లోని బిజెపి కార్యాలయం వద్ద, ఐటిఒ ప్రాంతంలోని ఆప్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దాంతో ఇండియా గేట్, వికాస్ మార్గ్, ఐటిఒ ప్రాంతంలో కొద్దిమేర ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. కేజ్రీవాల్ రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించేందుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలియడంతో అక్కడ భద్రతను పెంచారు. ఇడి సమన్లపై తాజాగా కేజ్రీవాల్ స్పందిస్తూ, 'ఆ సమన్లు చట్టవిరుద్ధమైనవి. రాజకీయ ప్రేరేపితమైనవి. బిజెపి సూచన మేరకే వాటిని పంపారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నన్ను దూరం చేసేందుకు వీటిని జారీచేశారు. తక్షణమే సమన్లను ఉపసంహరించుకోవాలి' అని డిమాండ్ చేశారు. అలాగే గురువారం ఇడి ఎదుట హాజరుకాకూడదని నిర్ణయించుకున్న ఆయన, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్‌మాన్‌తో కలిసి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని అన్ని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దాంతో ఇడి ఆయనకు కొత్త తేదీతో మరోసారి సమన్లు జారీచేసే అవకాశం ఉంది. ఈ సమన్ల నేపథ్యంలో ఇదివరకు ఆప్ నేతలు కేజ్రీవాల్ అరెస్టుపై అనుమానం వ్యక్తం చేశారు. 'నవంబరు 2న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసే అవకాశమున్నట్లు సమాచారం అందింది. ఒకవేళ ఆయన అరెస్టయితే అవినీతి ఆరోపణలపై మాత్రం కాదు. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే! ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిను ఆమ్ ఆద్మీ పార్టీ రెండుసార్లు ఓడించింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఆప్ చేతిలో ఆ పార్టీ ఓటమిపాలైంది. కేజ్రీవాల్‌ను చూసి ప్రధాని మోడీ భయపడుతున్నారు. ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను ఓడించలేమని బిజెపికి అర్థమైంది. అందుకే ఇలా తప్పుడు కేసులు పెడుతోంది' అని ఢిల్లీ మంత్రి అతిషీ విమర్శించిన విషయం విదితమే.

# వచ్చే ఫిబ్రవరి 11న పాక్ సార్వత్రిక ఎన్నికలు

**ఇస్లామాబాద్,నవంబర్ 2 :** పాకిస్థాన్ అసెంబ్లీ రద్దూ నెలలు గడుస్తున్నా ఆ దేశం లో ఎన్నికలు నిర్వహించడ లేదు. పలువురు సుప్రీం కోర్టునాశ్రయించారు. సార్వత్రిక ఎన్నికల నిరవహణ తేదీని పాకిస్తాన్ ఎన్నికల సంఘం (ఈసీపీ) వెల్లడించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తామని ప్రకటన జారీ చేసింది.సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశంలోని సుప్రీం కోర్టులో పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో గురువారం ఈసీపీ తరఫు న్యాయవాది ఎన్నికల నిర్వ్వహణ తేదీనికోర్టుకు తెలిపారని జియో న్యూస్ పేర్కొంది. వచ్చే ఏడాది జనవరి29 నాటికి నియోజకవర్గాల ఏర్పాటు అంశం ఒకొలిక్కివస్తుందని,ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగం అవుతుందని ఎన్నికలు సంఘం తరఫున న్యాయవాది సజీల్ స్వాతి తెలిపారు. జాతీయ అసెంబ్లీ, ప్రావిన్షియల్ లెజిస్టేచర్‌ను రద్దే చేసిన 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ న్యాయస్థానంలో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ తీరును, ఈసీ న్యాయవాది కోర్టు దృష్టికితీసుకెళ్లారు. నవంబర్30నాటికి నియోజక వర్గాల పునర్విజన పూర్తవుతుందని చెప్పారు. పాక్‌లో 2022 ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో ఇమ్రాన్ ప్రభుత్వం రద్దయినప్పటి నుంచి దేశంలో అనిశ్చిత కొనసాగుతోంది. ఆ తరువాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నవాజ్ షరీఫ్ ఈ ఏడాది ఆగస్టు 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో సింధ్, బలూచిస్తాన్ అసెంబ్లీలు కూడా ముందస్తుగానే రద్దయిపోయాయి. నిబంధన ప్రకారం 90రోజుల్లో ఎన్నికలునిర్వహించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. అసెంబ్లీలను రద్దు చేయడానికి ముందే కౌన్సిల్ ఆఫ్ కామన్ ఇంట్రెస్ట్ (సీసీఐ) 7వ జనాభా, గృహ గణను ఆమోదం తెలిపింది. దాంతో ఈసీపీ నిబంధన ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. దాంతో జనాభా లెక్కలు,నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని ఈసీపీ నిశ్చియించుకుంది.

# లంచం తీసుకున్న ఇడి అధికారులు

## అరెస్టు చేసిన ఎసిబి

**జైపూర్, నవంబర్ 2 :** లంచం తీసుకున్న ఆరోపణలపై ఇద్దరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ అయ్యారు. ఒక కేసు ఆపేందుకు డబ్బులు డిమాండ్ చేసిన ఈడీ అధికారులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాజస్థాన్‌లో ఈ సంఘన జరిగింది.చిట్ ఫండ్ వ్యవహారంలో కేసు నమోదు చేయకఉండా ఉండేందుకు ఈడీ అధికారులైన నావల్ కిషోర్ మీనా, బాబూలాల్ మీనా రూ.15 లక్షలు అడిగారు. ఈడీ ఇన్‌స్పెక్టర్లు ఒక మధ్యవర్తి వ్యక్తిని నుంచి ఆ డబ్బు తీసుకుంటుండగా రాజస్థాన్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ట్రాప్ చేసి అరెస్ట్‌చేసింది. ఆ ఇద్దరు ఈడీ అధికారుల నివాసాల్లో సోదాలు చేస్తున్నట్లుఏసీబీ అధికారులు తెలిపారు.కాగా, కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో ఈ నెల 25న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే విదేశీ మారకద్రవ్య నిబంధనలు ఉల్లంఘించిన కేసులో రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్‌ను అక్టోబర్ 30న ఈడీ తొమ్మిది గంటల పాటు ప్రశ్నించింది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన కుమారుడ్ని ఈడీ ప్రశ్నించడం రాజకీయ ప్రతీకారచర్య అని అశోక్ గెహ్లాట్ విమర్శించారు.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థల దుర్వినియోగం చేస్తుందని ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్,ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) ఆరోపించాయి. కాగా, ఆప్‌నేత , ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఈడీ సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే.

# గవర్నర్‌పై 'సుప్రీం'కు కేరళ ప్రభుత్వం పెండింగ్ బిల్లుల వివాదం

**తిరువనంతపురం,నవంబర్ 2 :** కేరళ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులు ఏళ్లగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.



బిల్లులను సకాలంలో క్లియర్ చేసేలా గవర్నర్ ఆరిఫ్‌ను ఆదేశించాలని కోరింది. సిఎం పినరయి విజయన్ ప్రభుత్వం ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానం గురువారం పిటిషన్ దాఖలు చేసింది. కాగా, అసెంబ్లీ ఆమోదించి పంపిన ఎనిమిది బిల్లుల్లో మూడు బిల్లులు రెండేళ్లకు పైగా,మరో మూడు బిల్లులు ఏడాదికి పైగా గవర్నర్ వద్దే పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రజా ప్రయోజాల కోసం ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా శాసనసభలో ఆమోదించి పంపిన ఈ బిల్లులను గవర్నర్ తన రాజ్యాంగ అధికారాలు, విధులను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆ పిటిషన్‌లో ఆరోపించింది. మరోవైపు బిల్లులపై గవర్నర్ నిష్క్రియాత్మక చర్యల ఏకపక్షం , చట్ట విరుద్ధం, రాజ్యాంగ బాధ్యత నుంచి తప్పుకోవంతో సమానమని కేరళ ప్రభుత్వం వాదించింది. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఎమిది బిల్లులు ఆమోదించేలా ఆఉత్తర్వులు జారీచేయాలని సుప్రీం కోర్టును అభ్యర్థించింది. గవర్నర్ ఆరిఫ్‌ను యూనివర్సిటీ ఛాన్సలర్ నుంచి ప్రభుత్వంతొలగించిన బిల్లుకూడ ఆ ఈపెండింగ్‌లో ఉంది.

# టపాకాయలు కాల్చేందుకు.. రెండుగంటలే!

**చెన్నై,నవంబర్ 2 :** దీపావళి రోజున కేవలం రెండు గంటల పాటు మాత్రమే బాణసంచా కాల్చేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్వర్వులు జారీ చేసింది. ఉత్తరాది రాష్ట్రాలలో బాణసంచాలకు నిషేధం ఉన్న నేపథనయంలో ఈ ఏడాది శివకాశిలోని పరిశ్రమలకురూ.700 కోట్ల మేరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. వెలుగులు చిమ్మే దీపావళి పండుగ అంటే అందరికీ ఇష్టం. బాణసంచా పేల్చడం అంటే, మరెంతో ఆనందం. దీపావళిని పురస్కరించుకుని రాష్ట్రంలోని విరుదునగర్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బాణసంచాలు మార్కెట్లో వస్తోంది. ఇక టపాకాయల తయారీకి పేరుగాంచిన విరుద్‌నగర్ జిల్లాలోని శివకాశిలో ప్రస్తుతం నిరాశజన వాతావరణం నెలకొంది. అయితే గత కొన్నేళ్లుగా ఇక్కడి ఉత్పత్తి దారులకు షాకులమీదు షాకులు తప్పడం లేదు. ఇక కోర్టులు ఇచ్చిన కొత్త నిబంధనలు, పలు రాష్ట్రాల్లో బాణసంచాలకు నిషేధం వెరసి వ్యాపారులు ఏటా నష్టాలను ఎదుర్కొంటున్నారు. గత ఏడాది వెయ్యి కోట్ల స్టాక్ శివకాశికేపరిమితమైంది. ఈ ఏడాది 50శాతం మేరకు ఉత్పత్తిని తగ్గించినా, రూ.700 కోట్ల నష్టాన్ని తాము ఎదుర్కొనక తప్పదని పరిశ్రమల యాజమన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఈ ఏడాది కూడా దీపావళి సందర్భంగా పర్యావరణానికిఆటకం కలిగించకుండా ఉండే బాణాసంచాలేపేల్చాలని ఉదయం 6 నుంచి 7వరకు, రాత్రి 7నుంచి8గంటల రకు రెండు గంటల సమయాన్ని కేటాయిసూనత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామన్న హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇక పండుగకు పది రోజుల సమయం ఉండడంతో ఆయా ప్రాంతాలో బాణా సంచాల విక్రమయాల దుకాణాల ఏర్పాట్లు వేగవంతం అయ్యాయి.

# యుద్ధంలో వెనక్కి తగ్గం

## ఇజ్రాయెల్‌పై ఇంకా ఇంకా దాడులు :హమాస్

**జెరూసలేం, నవంబరు 2:** యుద్ధం విషయంలో తాము వెనక్కి తగ్గేదే లేదని హమాస్ తెగేసి చెప్పింది. ఇజ్రాయెల్‌కు గుణపాఠం చెప్పేందుకు మళ్లీ మళ్లీ దాడులు చేస్తామని చెప్పింది. ఇజ్రాయెల్‌పై గత నెల7న హమాస్ ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగిన విషయం తెలిసిందే. ఇక అప్పటి నుంచి రెండు దేశాల మధ్య యుద్ధం ఉధృతంగా సాగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా భారీగా, ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇక హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్.. గాజా స్ట్రిప్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. భూతల, వాయు, జల మార్గాల్లో హమాస్ స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు చేస్తోంది. ఈ క్రమంలో హమాస్‌తో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తేల్చి చెప్పారు. మరోవైపు యుద్ధం విషయంలో హమాస్ సైతం అదే పదం పాడుతోంది. ఇజ్రాయెల్‌పై తమ దాడుల్ని సమర్థించుకుంటోంది. ఈ క్రమంలోనే హమాస్ ప్రతినిధి ఘాజీ హమాద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఇజ్రాయెల్‌కు గుణపాఠం చెప్పేందుకు మళ్లీ మళ్లీ ఇలాంటి దాడులే చేస్తామంటూ ఆయన తేల్చి చెప్పారు. గత నెల 24న ఆయన లెబనాన్ టీవి చానెల్‌కు ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను సదరు ఛానెల్ తాజాగా బయటపెట్టింది. ఆ ఇంటర్వ్యూలో ఘాజీ హమాద్ మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్‌పై దాడి చేసినందుకు మేం సిగ్గు పడట్లేదు. ఇజ్రాయెల్‌కు గుణపాఠం నేర్పాలనుకున్నాం కాబట్టే దాడులు చేశాం. మళ్లీ మళ్లీ చేస్తూనే ఉంటాం. ఆ దేశాన్ని సమూలంగా నాశనం చేసేవరకూ దాడులు ఆపే ప్రసక్తే లేదు. పాలస్తీనా భూభాగాన్ని స్వాధీనం చేసుకుంటాం. అప్పటివరకూ పోరాడుతూనే ఉంటాం' అని ఆయన వ్యాఖ్యానించారు. అసలు ఇజ్రాయెల్ ఉనికే అనైతికమని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ కారణంగా ఇంత హింస జరుగుతోందని.. రక్తం పారుతోందని, ఎంతో మంది కన్నీళ్లు పెట్టుకుంటున్నారని అన్నారు. 'ఇజ్రాయెల్ ఆక్రమణలకు మేం బాధితులుగా మారిపోయాం. కాబట్టి, మమ్మల్ని నిందించ కూడదు. ప్రస్తుతం ఇజ్రాయెల్‌పై జరిపి దాడి (ఆల్ అక్సా ఫ్లడ్) ప్రారంభం మాత్రమే. ఇకపైనా దాడులు కొనసాగిస్తాం. రెండు, మూడు, నాలుగు.. ఇలా దాడులు కొనసాగుతూనే ఉంటాయి' అని ఆయన స్పష్టం చేశారు. అయితే, గత నెల 7న ఇజ్రాయెల్‌లోకి జొరబడి హమాస్ మిలిటెంట్లు జరిపిన దారుణ ఊచకోతపై, సామాన్యుల మరణాలపై స్పందించాలని టివి యాంకర్ పదేపదే ప్రశ్నించగా.. ఘాజీ హమాద్ ఇంటర్వ్యూ మధ్యలోనే లేచివెళ్లిపోయారు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన విడియో ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది.



### 70 మంది ఐక్యరాజ్యసమితి సహాయక సిబ్బంది మృతి

ఇజ్రాయెల్ ప్రతిదాడులతో గాజా నగరంలో విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రోజులుగా శరణార్థి శిబిరాలపై కూడా దాడులు జరగడంతో గాజాలో సురక్షిత ప్రాంతమనేదే కరువైందని ఐక్యరాజ్యసమితి సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో అక్టోబరు 7 హమాస్ దాడుల అనంతరం నెలకొన్నప్పటి పరిస్థితుల నాటి నుంచి సహాయక చర్యల్లో పాల్గొంటున్న వారిలో 70 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ (యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ) తెలిపింది. గురువారం యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారిని తొలిసారి గాజాలో సహాయక చర్యలో పాల్గొంటున్న



సిబ్బందిని పరామర్శించారు.'మానవతా చర్యల్లో ఇలాంటి కఠిన పరిస్థితులను ఇప్పటి వరకు చూడలేదు. మా సిబ్బందిలో చాలా మంది విడిపోయారు. వారిలో కొంతమంది ఆచూకీ గల్లంతైంది. కానీ మా సిబ్బంది సహాయక చర్యలు కొనసాగించేందుకు నిరంతరం పనిచేస్తున్నారు. గాజాలోని ప్రజలకు మద్దతుగా మా సహాయక చర్యలు కొనసాగుతాయి' అని లజారిని తెలిపారు. 'మా సిబ్బందిలో కొందరు సహాయక చర్యల్లో పాల్గొంటూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం, సిబ్బందిలో ఒకరు ఇంట్లో ఉన్న సమయంలో దాడి జరగడం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. తన కారుపై యూన్ అనే అక్షరాలు రాసి ఉన్నప్పటికీ, భార్య, ఎనిమిది మంది పిల్లలతో ఇంట్లో ఉండగా బాంబు దాడి జరిగింది. గాజాలో సురక్షిత ప్రాంతమనేది లేదనేందుకు ఇదే ఉదాహరణ' అంటూ యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ కమ్యూనికేషన్ డైరెక్టర్ జులియట్ తౌమా తెలిపారు. మరోవైపు హమాస్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 17 మంది సైనికులు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. గాజాపై దాడులకు ఆ దేశానికి గుణపాఠం నేర్పుతామని హమాస్ రాజకీయ అధికార ప్రతినిధి ఘాజీ హమాద్ హెచ్చరించారు.

### ఇజ్రాయెల్‌కు చమురు, ఆహార ఎగుమతుల్ని ఆపేయాలి: ఇరాన్ సుప్రీం లీడర్ పిలుపు

హమాస్‌ను సర్వనాశనం చేయాలనే లక్ష్యంతో గాజాలో ఇజ్రాయెల్ నిర్వహిస్తున్న దాడుల్ని ఇరాన్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్ని ఆపేయాల్సిందిగా ఆ ముస్లిం దేశం ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేస్తూ వస్తోంది. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని పరోక్ష హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఇప్పుడు తాజాగా మరోసారి ఇజ్రాయెల్‌కి వ్యతిరేకంగా ఇరాన్ గళమెత్తింది. పాలస్తీనియులపై అన్యాయంగా పోరు సాగిస్తున్న ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయాలని, ఆ దేశానికి నిత్యావసర ఎగుమతుల్ని నిలిపివేయాలని ముస్లిం దేశాలకు (ఒఐసి – ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్) ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేని పిలుపునిచ్చారు.'గాజాలో జరుగుతున్న బాంబు దాడులు తక్షణమే ఆపేయాలి. ఇందుకోసం ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెచ్చేలా ముస్లిం దేశాలన్నీ చమురు, ఆహార ఎగుమతుల్ని నిలిపివేయాలి' అని ఖమేని ఒక ప్రసంగంలో పేర్కొన్నట్లు ఓ మీడియా సంస్థ పేర్కొంది. ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ అభ్యర్థనలు చాలా చేసింది. ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలని, ఆ దేశంతో దౌత్య సంబంధాలు తెంచుకోవాలని కోరుతోంది. కొన్ని దేశాలు ఇరాన్ మాటకు కట్టుబడి ఉంటే, మరికొన్ని మాత్రం ఇప్పటికీ తమ వైఖరి వెల్లడించకుండా మౌనం పాటిస్తున్నాయి. మరోవైపు.. హమాస్‌తో హిజ్బుల్లాకు ఇరాన్ రహస్యంగా నిధులతో పాటు ఆయుధాల సహకారం అందిస్తోందని ఇరాన్‌పై విమర్శలు ఉన్నాయి.

# కాంగ్రెస్, అభివృద్ధి ఒకే దగ్గర మనుగడ సాగించలేవ్

## చత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, నవంబర్ 2:** కాంగ్రెస్, అభివృద్ధి ఈ రెండూ ఒకే దగ్గర మనుగడ సాగించలేవని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎద్దేవా చేశారు. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంకెర్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ఆయన భూపేష్ బఘేల్ పాలనలో రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసిన వారిని విడిచి పెట్టేది లేదన్నారు. కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నాయకులు కష్టపడుతు న్నారన్నారు. ఒబిసి వర్గానికి చెందిన తనను 2014 ఎన్నిలకు ముందు కాంగ్రెసన దూషించే దన్నారు. కుటుంబ పాలన, బంధుప్రీతి, అవినీతి అనేవి కాంగ్రెస్ విధానాలు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చత్తీస్‌గఢ్ యువతను కాంగ్రెస్ మోసం చేసింది. అయిదేళ్ల పానలో రాష్ట్రంలో కేవలం ఆ పార్టీ నేతల పిల్లలు, బంధువులే ప్రయోజనం పొందారు. పేదలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదు. కాంగ్రెస్ ఉన్నచోట అభివృద్ధి ఉం డదు. ఆ రెండూ ఒకే దగ్గర మనుగడ సాగించలేవు. దేశాభివృద్ధికి చత్తీస్ గఢ్ వేగంగా అభివృద్ధి చెందడం ఎంతో అవసరం అని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో అవినీతిలో కాంగ్రెస్ రికార్డు సృష్టిస్తోందన్నారు. చత్తీస్ గఢ్‌ను దేశంలో అగ్రరాష్ట్రాల జాబి తాలో చేర్చడమే బిజెపి లక్ష్యమని పేదలు, గిరిజనులు, వెనుకబడిన వారి శ్రేయస్సు కోసం పనిచేస్తామని నరేంద్రమోడీ అక్కడి ఓటర్లకు హామీ ఇచ్చారు. చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దఫాల్లో జరగ నున్నాయి. తొలివిడతలో 20 అసెంబ్లీ స్థానాలకు, నవంబర్ 7న పోలింగ్ జరగనుండగా, రెండో విడతలో మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది.



# ఇండోనేసియాలో భూకంపం

**జకార్తా, నవంబరు 2:** ఇండోనేషియాలోని తైమూర్‌లో భారీ భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారుజామున 2.34 గంటలకు తైమూర్ దీవులకు సమీపంలోని కుపాంగ్‌లో భూమి కంపించింది. దీని తీవ్రత 6.1గా నమోదైందని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పశ్చిమనుసా టెంగారా ప్రావిన్స్ రాజధాని కుపాంగ్‌కు 21 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని తెలిపింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని పేర్కొంది. ఈ భూకంపం వల్ల సునామీ వచ్చే ముప్పు లేదని ఇండోనేషియా జియోలాజికల్ ఏజెన్సీ పేర్కొంది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. పలు ప్రాంతాల్లో ఇళ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి.


# ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణకు విరామం ఇవ్వాలి: బైడెన్

**వాషింగ్‌టన్,నవంబర్ 2 :** ఇజ్రాయెల్– హమాస్ మధ్య భీకరంగా పోరుసాగుతోంది. దాంతో గాజాలో భారీగా ప్రాణ నష్టం సంభవిస్తోంది. గాజా నగరంపై ఇజ్రాయెల్ దాడుల్ని కొన్ని దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఈ సమయంలో ఇజ్రాయెల్ –హమాస్ ఘర్షణకు స్వల్ప విరామం ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ సూచించారు.మిన్నియా పొలిస్‌లో నిధుల సేకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బైడెన్ పాల్గొన్నారు. అక్కడ ఓవ్యక్తి మీరు ఇప్పుడే కాల్పుల విరమణకు పిలుపునివ్వాల్లి అని అధ్యక్షుడిని ఉద్దేశించి బిగ్గరగా కేకలు వేశారు. దానిని బైడెన్ బదులిచ్చారు. విరామం అవసమని భావిస్తున్నాను. బంధీలను బయటకు తీసుకు రావడానికి సమయం ఇవ్వాలి. అని అన్నారు. ఈ క్రమంలో ఆయన బందీలు అనికాకుండా ఖైదీలు అనే పదం వాడారు. దీనిపై తర్వాత శ్వేత సౌధం స్పష్టత ఇచ్చింది. ఆయన మాట్లాడింది బందీల గురించి అని తెలిపింది. అక్టోబర్7వ తేదీ ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన ఉగ్రదాడిలో 1400 మంది మృతి చెందగా.. 200 మందికి పైగా బందీలుగా మారారు. గాజాలో ఉన్నవారిని చర్చల ద్వారా విడిపించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం హమాస్‌ను భూస్థాపితం చేయాలనే లక్ష్యంతో భీకర వైమానిక దాడులు చేస్తోంది. కొద్ది రోజుల క్రితం భూతల దాడుల్నికూడా ప్రారంభించింది. ఈ క్రమంలో గాజా నగరంలోని జబాలియా శరణార్థి శిబిరం ఉన్న అపార్టుమెంట్‌పై బుధవారం ఇజ్రాయెల్ దాడి చేసింది.శిబిరంపై వరుస దాడులతో చాలా మంది మరణించి ఉంటారని ఆందోళన



వ్యక్తమవుతోంది. శిథిలాల కింద అనేకమంది చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. ఈ దాడిలో195 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారని హమాస్ ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ రక్షణ (ఐడిఎఫ్) ప్రతినిధి రీర్ అడ్మిరల్ డానియల్ మాట్లాడుతూ.. ముందస్తు ప్రణాళిక, కచ్చితమైన నిఘా సమాచారం, సంయుక్తంగా జరుపుతోన్న దాడులతో మా దళాలు హమాస్ ఫ్రంట్‌లైన్‌ను ధ్వసం చేశాయి. అని తెలిపారు. గాజా నగరంప జరుపుతోన్న దాడుల్ని బాధకమై భారీ మూల్యం అని ఐడీఎఫ్‌చీఫ్ ఆఫ్ స్టాఫ్ అంగీకరించారు. కానీ అది అవమసమని సమర్థించుకున్నారు. మేం యుద్ధం మధ్యలో ఉన్నాం ఇది సుదీర్ఘమైన పోరాటం. చివరివరకు ఇది కొనసాగుతోంది అని వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీపై నితీశ్ కుమార్ తీవ్ర విమర్శలు



**పాట్నా,నవంబర్ 2 :** కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తప్పుపట్టారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపైనే కాంగ్రెస్ పార్టీ తన దృష్టిని కేంద్రీకరించిందని, ఇండి యా కూటమి గురించి ఆ పార్టీ పట్టించు కోవడం లేదని సీఎం నితీశ్‌కుమార్ ఆరోపించారు.బీజేపీ సర్కార్‌పై పోరాటం చేసేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ కూటమిలో జేడీయూ నేత, బీహార్ సీఎం నితీశ్ కుమార్‌కూడా ఉన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ తన దృష్టిని కేంద్రీకరించిందని, ఇండియా కూటమి గురించి పార్టీ పట్టించుకోవడంలేదని సీంఎ నితీశ్ కుమార్ ఆరోపించారు. పాట్నాలో సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బీజేపీ హటావో, దేశ్ బజావో ర్యాలీని ఉద్దేశిస్తూ సీఎం నితీశ్ కుమార్ మాట్లా డారు. బీజేపీని ఎదుర్కొనేందుకు కూటమిని ఏర్పాటు చేసింది నిజమే కానీ, ఆ దిశగా మాత్రం కాంగ్రెస్‌పార్టీ పని చేయడం లేదన్నారు. ఐదు రాష్ట్రాల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలపైనే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఆసక్తి చూపుతోందన్నారు.

# కేరళ పేలుళ్లపై వ్యాఖ్యలు.. కేంద్ర మంత్రిపై మరో కేసు నమోదు



**న్యూఢిల్లీ, నవంబరు 2:** కేంద్ర ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై మరో కేసు నమోదైంది. కేరళలో ఇటీవల జరిగిన వరుస పేలుళ్ల ఘటనలో వివిధ మతాల మధ్య విద్వేషాన్ని పెంపొందించే విధంగా వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆయనపై కేరళ పోలీసులు రెండు రోజుల కిందట ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. అదే అంశంలో తాజాగా మరో కేసు నమోదు చేశారు. సోషల్‌మీడియా ద్వారా వివిధ వర్గాల మధ్యశత్రుత్వాన్ని పెంపొందించేలా ఆయన వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై తాజాగా రెండో కేసు నమోదైంది. కెపిసిసి డిజిటల్ మీడియా కన్వీనర్ పి సారిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్నాకులం సెంట్రల్ పోలీసులు ఇదే ఘటనపై కేంద్ర మంత్రిపై రెండో కేసు నమోదు చేశారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లా కలమస్సేరిలోని జెహోవా విట్‌నెసెస్ అనే క్రైస్తవ మత గ్రూపు ప్రజలు సమావేశమైన జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో వరుస బాంబుపేలుళ్లు కలకలం రేపిన విషయం తెలిసిందే. కన్వెన్షన్ హాలులో ప్రార్థనలు ప్రారంభమైన తర్వాత నిమిషాల వ్యవధిలో మూడుసార్లు పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా 51 మంది గాయపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో సంఘవిద్రోహ శక్తులు రెచ్చిపోతుంటే విజయన్ సర్కార్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. మరోవైపు బాంబుపేలుళ్ల కేసులో నిందితుడు కీలక విషయాలు వెల్లడించాడు. ఇంటర్నెట్‌లో చూసి బాంబుల తయారీనేర్చుకున్నట్లు తెలిపాడు. ఈ బాంబుల తయారీకి కేవలం మూడు వేల రూపాయలు మాత్రమే వెచ్చించానన్నాడు.

# ప్రమాదకర స్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం

## 616 పాయింట్లకు చేరిన గాలి నాణ్యతా సూచి

**న్యూఢిల్లీ, నవంబరు 2:** దేశ రాజధానిలో కాలుష్యం ఆందోళకర స్థాయికి చేరింది. ఢిల్లీలోని ముంధ్కా ప్రాంతంలో గురువారం గాలినాణ్యతా ప్రమాణాలు తీవ్రస్థాయికి చేరాయి. నాణ్యతా ప్రమాణాల సూచీలో అత్యధికంగా 616 పాంయింట్లకు పడిపోయిందని అధికారులు తెలిపారు. గత ఐదు రోజులుగా ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. బుధవారం ఉష్ణోగ్రత అత్యధికంగా 32.7 డిగ్రీలుగా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం ఢిల్లీ మొత్తం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ రాత్రి 7 గంటలకు 357 వద్ద నమోదైంది. దీంతో ఢిల్లీలో వాయు నాణ్యతను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# కేరళ సిఎం విజయన్‌కు బెదరింపు ఫోన్ కాల్

**తిరువనంతపురం, నవంబరు 2:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. సిఎం విజయన్‌కు చంపేస్తామని బుధవారం సాయంత్రం రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయానికి అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేశాడు. దీనిపై పోలీసపులు విచారణ చేపట్టారు. మరోవైపు ఈ ఫోన్ చేసింది మైనర్ బాలుడని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. పోలీసులు మాత్రం ఈ ఫోన్ కాల్‌పై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కొద్దిరోజుల క్రితం కేరళలోని కలమస్సేరిలో ఓ ప్రార్థనా సమావేశంలో వరుస బాంబు పేలుళ్లు చోటు చేసుకున్న సంగతి విదితమే. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, 52 మంది గాయపడ్డారు. బాంబు పేలుళ్లకు తానే బాధ్యుడినని పేర్కొంటూ త్రిశూర్‌కు చెందిన డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

ఈ క్రమంలో సిఎంకు బెదిరింపులు రావడంతో పోలీసుశాఖ ఉలిక్కిపడింది. గతంలో కూడా పలుమార్లు విజయన్‌కు చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి.



బిఆర్ఎస్ వ్యతిరేక ప్రచారం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ గులాజీ రంగులో కార్లు సిద్ధం చేసి గురువారం గాంధీభవన్ వద్ద ఉంచిన దృశ్యం

# ఆర్టీసి కార్మికులకు పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించాలి: ఇయు విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున ఆర్టీసీ కార్మికులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలని టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి గురువారం వినతిపత్రం సమర్పించింది. అసెంబ్లీ ఎన్నికలలో ఆర్టీసీ ఉద్యోగులను అత్యవసర సేవా రంగం కింద పరిగణిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించడాన్ని స్వాగతించింది. అయితే, ఈనెల 3 నుంచి 17 తేదీ వరకు మాత్రమే 12 డి దరఖాస్తు స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉన్నప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం పోస్టల్ బ్యాలెట్‌పై ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. పోలింగ్ తేదీన బస్సులతో ఎన్నికల డ్యూటీకి వెళ్లే ఉద్యోగుల లిస్టు ఇప్పుడు అందు బాటులో ఉండదనీ, దీంతో పోలింగ్ తేదీకి రెండు రోజుల ముందే ఎన్నికల డ్యూటీకి పంపే వారి పేరు తెలుస్తుందన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే సర్వీసుల సిబ్బంది పోలింగ్ తేదీకి ముందు రోజు వెళ్లి అదే రోజు రాత్రికి రావడం జరుగుతుందన్నారు. గతంలో సొంత గ్రామంలో ఓటు హక్కు ఉన్న వారు వారి సొంత గ్రామాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే వారనీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలన్ని పరిగణనలోనికి తీసుకుని డ్రైవర్లు, కండక్టర్లు ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించి అసెంబ్లీ ఎన్నికలలో పోస్టల్ బ్యలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని ఈయూ నేత రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఎక్సైజ్ అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖలో కీలకమైన హోదాల్లో ఉన్న కొందరు అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తినట్లు సమాచారం. తెలంగాణ అబ్కారీ శాఖ డైరెక్టర్‌గా కేవలం మూడు నెలలే పనిచేసిన ముషారఫ్ అలీపై ఇప్పటికే ఎన్నికల కమిషన్ వేటు వేసింది. తాజాగా ఆ శాఖలో కీలక హోదాలలో పనిచేస్తున్న మరో ఆరుగురు అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. 20 ఏళ్లుగా హైదరాబాద్ ఆ చుట్టుపక్కలే పనిచేస్తూ ఎన్నికల సమయంలో ఆ శాఖలో ఊతమిస్తున్నారంటూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి పలువురు ఫిర్యాదులు పంపినట్లు సమాచారం. డిప్యూటీ కమిషనర్‌తో పాటు ఐదుగురు సూపరింటెండెంట్‌ల గురించి ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు మునుగోడు ఉప ఎన్నికల్లో అధికారిక వాహనాల్లోనే వీరు మద్యం సరఫరా చేశారనీ, ప్రస్తుత ఎన్నికల్లోనూ ఓటర్లకు పంచేందుకు వీలుగా అదనపు నిల్వలతో కూడిన మద్యం డంప్‌లు ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఓ సూపరింటెండెంట్ స్థాయి అధికారిని ఆదిలాబాద్‌కు పంపడంతో పాటు ఏడుగురు అధికారులను అనుకూల స్థానాల్లో పోస్టింగ్‌లు ఇప్పించుకోవడంలో కీలకపాత్ర పోషించారని ఎన్నికల కమిషన్‌కు పంపిన ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు సమాచారం.

# ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు 10 వరకు అవకాశం

## ప్రైవేటు కాలేజీల్లో చేరితే లేట్ ఫీజు రూ. 2,000 చెల్లించాలి

### ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందడానికి గడువును ఈ నెల 10 వరకు పొడిగించారు. అయితే ప్రభుత్వ, ప్రభుత్వ రంగ జూనియర్ కాలేజీల్లో చేరే వారికి ఎటువంటి లేట్ ఫీజు వసూలు చేయకూడదని.. ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరే వారికి రూ. 2000 లేట్ ఫీజు వసూలు చేయాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు ఆగస్టు 31 వరకు గతంలో అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను మంజూరు చేయడంతోపాటు.. నప్రభుత్వరంగ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన సర్కార్ అడ్మిషన్లకు సెప్టెంబర్ 16 వరకు పొడిగించారు. తరువాత ఇప్పుడు మరోసారి గడువును పొడిగించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో చేరినట్టు అధికారులు చెబుతున్నారు.

# క్రెడాయ్‌కు కొత్త మేనేజింగ్ కమిటీ ఎంపిక

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్)కు




నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షునిగా వి రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి జగన్నాథ రావు, ప్రెసిడెంట్ ఎలక్ట్ ఎస్ జైదీప్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి ప్రదీప్‌రెడ్డి, మురళీమోహన్, కె రాంబాబు, ఎం నశ్రీకాంత్, కోశాధికారిగా మనోజ్‌కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులుగా నితీష్‌రెడ్డి, కాంత్రికిరణ్‌రెడ్డి, సభ్యులుగా ఎ వెంకట్‌రెడ్డి, బి జైపాల్‌రెడ్డి, సంజయ్ కుమార్ బన్సల్, సి అమరేందర్‌రెడ్డి, సుశీల్‌కుమార్‌జైన్, ఎం శ్రీనివాస్, ముసునూరు రశీరామ్, ఎస్ వంశీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం క్రెడాయ్ ఒక ప్రకటనలో రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు జరుగనున్న ఈ కీలక సమయంలో బాధ్యతలు స్వీకరిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలోను, నివాస, వాణిజ్య స్థలం రెంటిలోనూ అభివృద్ధి కనిపిస్తోందని చెప్పారు. 2024 ఆర్థిక సంవత్సరం 9 నెలల్లోనూ లగ్జరీ హౌసింగ్ విభాగంలో 260 శాతం వృద్ధిని హైదరాబాద్ నమోదు చేసిందన్నారు. ఇది ఇంకా కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. క్యూ3 2023లో 2.9 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్పేస్ లావాదేవీలతో నగరం దేశంలోనే అత్యధిక లావాదేవీలు నమోదు చేసిందని చెప్పారు. వాణిజ్య, రిటైల్, వేర్ హౌసింగ్, నివాస రియల్ ఎస్టేట్ అంతటా డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని ఆశిస్తు న్నట్లు వెల్లడించారు. ఇది పెరిగిన కార్యాచరణ కారణంగా ధరల పెరుగుదల, ఉద్యగ సృష్టిని ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. జైదీప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి హైదరాబాద్ నగరం స్థిరమైన అభివృద్ధిని సాధించిందన్నారు. ఈ ఏడాది రెండో త్రైమాసి కంలో హైదరాబాద్ నివాస డిమాండ్‌లో 11 శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధిని అందించే అదర్శ పెట్టుబడి, వ్యాపార గమ్యస్థానంగా హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంపొందించడానికి తాము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు.

# శుభకార్యాలకు 'కోడ్' టెన్షన్

● తెలంగాణలో ఎన్నికల కష్టాలు ● ఏం కొనాలన్నా తప్పని చిక్కులు ● మార్కెట్ చేసేందుకు కొత్త సమస్యలు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎన్నికల కష్టాలు వెంటాడుతున్నాయి. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వ్యవహారం శుభకార్యాలు చేసే వారి ఇళ్లలో కొత్త కష్టాలు తెచ్చిపెట్టాయి. దీంతో వారు విపరీతమైన టెన్షన్‌లకు గురవుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో నగదు లావాదేవీలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోడ్ అమల్లోకి వచ్చాక ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకెళ్లడానికి అనుమతించరు. ఒక వ్యక్తి 50 వేల రూపాల కంటే ఒక్క రూపాయి ఎక్కువ తీసుకెళ్ళినా వాటిని సీజ్ చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడిక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఇప్పటికే భారీగా డబ్బు, నగలు, మద్యం, బంగారాన్ని సీజ్ చేశారు. రాష్ట్రంలో నవంబరు, డిసెంబరు నెలల్లో పెళ్లిళ్లకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. సాధారణంగా పెళ్లిళ్ల, ఇతర శుభకార్యాలకు లిక్విడ్ క్యాష్ అవసరం ఉంటుంది. బంగారం కొనుగోళ్లు, పెళ్లి బట్టల షాపింగ్, ఫంక్షన్ హాల్స్ బుక్ చేయడం, డెకరేషన్, క్యాటరింగ్ ఇలా ప్రతీ వాటికి నగదుతో పని ఉంటుంది. దీంతో శుభకార్యాలు చేసే వారు టెన్షన్‌కు గురవుతున్నారు.

తెలంగాణ వ్యాప్తంగా పోలీసులు, ఎన్నికల అధికారులు ఎక్కడిక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం తదితర వాటిని తీసుకెళుతుండగా పట్టుబడితే వాటిని సీజ్ చేస్తున్నారు. ఇప్పుడదే శుభకార్యాలు చేసే వారికి చిక్కులు తెచ్చి పెడుతున్నాయి. సాధారణంగా శుభకార్యాల్లో పెళ్లి బట్టలు, బంగారం కొనుగోళ్లకు భారీగా డబ్బు అవసరం ఉంటుంది. ఈ సొమ్మును తీసుకెళ్లే క్రమంలో కొందరు సామాన్యులు పోలీసులకు పట్టుబడుతున్నారు. తర్వాత వాటిని విడిపించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. కచ్చితమైన ఆధారాలు చూపిస్తేనే తప్ప డబ్బును తిరిగి ఇచ్చేందుకు సుతారమూ అంగీకరించడం లేదు. శుభకార్యాల కోసం తీసుకెళ్తున్నామని చెప్పేందుకు సరైన ఆధారాలు చూపించి ఆ నగదును వెనక్కి తీసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. ఒక వైపు ఇంట్లో పెళ్లి వేడుకలు తదితర శుభకార్యాల పనులు పెట్టుకుని, మరో వైపు ఆధారాలతో అధికారుల చుట్టూ తిరగడంతో సకాలంలో సజావుగా పనులు జరగడం లేదనే ఆందోళనలు పడుతున్నారు.

ఇలా శుభకారాల పనుల నిమిత్తం బ్యాంకుల్లో సొమ్ము తీసుకోవాలన్నా సమస్యలను ఎదుర్కోక తప్పడం లేదు. లక్ష రూపాయలకు మించి డిజిటల్ లావాదేవీలు జరపడం సాధ్యం కావడం లేదు. నెట్ బ్యాంకింగ్, యూపీఐ తదితర వాటి ద్వారా డిజిటల్ పేమేంట్‌లపై ఎన్నికల అధికారులు నిఘా పెట్టారు. వ్యక్తిగత ఖాతాలతో బ్యాంకుల నుండి రోజువారీ లెక్కలను తీసుకుంటున్న ఎన్నికల అధికారులు ఎక్కువ సొమ్ము డ్రా చేసిన వారిపై కన్నేసి పెట్టారు. రోజువారీగా అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు చలామణి అవుతున్న ఖాతాల వివరాలు సేకరిస్తున్నారు. ఒకే ఖాతా నుండి అత్యధిక లావాదేవీలు, గూగుల్ పే, ఫోన్ పే, వాట్సాప్ పే తదితర వాటిపై సీరియస్‌గా దృష్టి సారించారు. ఆన్‌లైన్, నగదు చెల్లింపు సంస్థల లావాదేవీల కోసం అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో డబ్బు తీసుకోవడం, వాటిని ఖర్చు చేయడం ఒక పట్టాన సాధ్యాం కావడం లేదు. ఇలా ఎన్నికల కోడ్ పుణ్యమా అని శుభకార్యాలు చేసే వారికి బయట అప్పులు కూడా పుట్టడం లేదు. ఎన్నికలు దగ్గరపడుతుందటంతో చాలా మంది ఎవరికీ డబ్బులు ఇవ్వడం లేదు. ఇటువంటి పరిస్థితుల మధ్య శుభకార్యాలు చేయాలంటే సామాన్యులకు తిప్పలు తప్పడం లేదు.

# రాహుల్ బిసిలకు క్షమాపణ చెప్పాకే ఓట్లు అడగాలి

## బిజెపి నేతలు బండి సంజయ్, లక్ష్మణ్, రాజాసింగ్ ధ్వజం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** అధికారంలోకి వస్తే ఓబిసి కులగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు వింటే నవ్వు వస్తుందని, భారతదేశాన్ని 50 సంవత్సరాలు పాలించిన పార్టీ కాంగ్రెస్ అని, అయినా ఏ రోజు ఓబిసి కులగణన చేయాలనే ఆలోచన చేయని పార్టీ కాంగ్రెస్ అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, బిజెపి ఎమ్మెల్యే రాజా సింగ్‌లు మండిపడ్డారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిసిలను అవమాన పరుస్తున్నారని, బిసిలంటే అంత చులకనా అన్నారు. బిసిల దమ్మేందో చూపించాలన్నారు. బిసిని బిజెపి ముఖ్యమంత్రి చేస్తామనగానే కులగణన గుర్తుకువచ్చిందా అంటూ ప్రశ్నించారు. దేశంలో ప్రతిపక్ష స్థానం కోల్పోయిన పార్టీ చెప్తె నమ్మేది ఎలా అన్నారు. తక్షణమే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తరువాత తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలన్నారు. మొన్న సిఎం కెసిఆర్ కొడుకు, నిన్న రాహుల్‌గాంధీలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో బిసి సిఎం కాకుండా చేస్తున్న కుట్రలో భాగం అన్నారు.

# ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజు గడువు కేవలం 15 రోజులే

## అపరాధ రుసుంతో డిసెంబర్ 20 వరకు అవకాశం

### ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపుకు కేవలం 15 రోజులు మాత్రమే అవకాశం కల్పించారు. పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 17 వరకు వరకు అవకాశం కల్పించారు. వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించనున్న ఎస్ఎస్‌సీ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించడానికి ఈ నెల 17 వరకు అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెబర్ 1 వరకు, రూ. 200తో డిసెంబర్ 11 వరకు.. అపరాధ రుసుం రూ. 500తో డిసెంబర్ 20 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లింపుకు కేవలం 15 రోజులు మాత్రమే అవకాశం కల్పించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అందరూ ఇదే హడావుడిలో ఉంటారు. అలాగే విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేయడానికి కూడా సమయం కావాల్సి ఉంటుంది. కానీ కేవలం 15 రోజుల సమయంలో వారికి సర్టిఫికెట్లు జారీ కావడంలో ఆలస్యం అవుతుందని కాబట్టి పరీక్షల ఫీజు చెల్లించడానికి గడువును ఎక్కువ ఇవ్వాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలకు సుమారు 5 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.

# 30 వరకు జెఇఇ మెయిన్ దరఖాస్తులు

## ఏప్రిల్ 1 నుంచి 15 వరకు పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లోని ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 మొదటి సెషన్ దరఖాస్తులను ప్రారంభించారు. దరఖాస్తులను ఈ నెల 30 వరకు స్వీకరించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. మొదటి సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డులను పరీక్షలకు మూడు రోజుల ముందు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 12న ఫలితాలను విడుదల చేయనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలను మొత్తం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున.. 13 భాషల్లో నిర్వహించనున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడిశా, పంజాబీ, తమిళ్, ఉర్దూ భాషల్లో పరీక్షలను నిర్వహించనున్నారు.

ఇక జేఈఈ మెయిన్-2024 రెండో సెషన్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 నుంచి మార్చి 2 వరకు స్వీకరించ నున్నారు. ఇక రెండో సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఫలితాలను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నారు.

# సిఐపై హత్యాయత్నం..

## వివాహేతర బంధమే కారణమా?



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబబరు 2, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీసీఎస్(సెంట్రల్ క్రైమ్ స్టేషన్)లో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఇఫ్తార్ అహ్మద్‌పై హత్యాయత్నం జరిగింది. అదే డిపార్ట్‌మెంట్‌కు చెందిన వేరే పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఓ కానిస్టేబుల్ బుధవారం అర్ధరాత్రి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిసింది. కత్తితో దాడి చేయడంతో సీఐకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఎస్‌వీఎస్ హాస్పిటల్‌కు తరలించడంతో అక్కడ చికిత్స అందించారు. అయితే అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోదాకు తరలించారు. అయితే ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని పోలీసులు తెలిపారు. డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ హర్షవర్ధన్ ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. అయితే ప్రధానంగా వివాహేతర సంబంధం కారణంగానే జరిగినట్లు సమాచారం. కానిస్టేబుల్ కుటుంబానికి చెందిన మహిళ విషయంలోనే పలుమార్లు సీఐతో గొడవలు కూడా జరిగినట్లు సమాచారం. అయితే ఉదయం 6గంటల ప్రాంతంలో సీఐపై దాడిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు హుటాహుటిన దవాఖానకు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. దుండగుడు కారులో వచ్చి హత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం అందింది. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

# బ్యాంకు ఉద్యోగులకు 15 శాతం పెరగనున్న జీతం!

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, కొన్ని ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులకు 15 శాతం మేర వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ) ప్రతిపాదించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర బ్యాంకులు ఇప్పటికే పెరగనున్న వేతనా కోసం అధిక కేటాయింపులను జరపడాన్ని ప్రారంభించాయి. ఈ బ్యాంకులు వేతనాల నిమిత్తం ప్రత్యేక బడ్జెట్‌ను 10 శాతం మేర పెంచుతూ నిర్ణయించాయి. అలాగే 15 శాతం వేతనం పెరుగుదల కోసం సొమ్మును పక్క పెట్టాయి. కేంద్ర ప్రభుత్వంతో మూడేళ్ల పాటు జరిపిన సుదీర్ఘ చర్చల తర్వాత 2020 సంవత్సరంలో చివరిసారిగ బ్యాంకు ఉద్యోగుల వేతనాలను పెంచారు. మళ్లీ ఇప్పుడు పెంచబోతున్నారు. కాగా 2023-2024 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో బ్యాంకులు మంచి లాభాలను ఆర్జించాయి. కరోనా మహమ్మారి సమయంలో రుణదాతలను తిరిగి ట్రాక్‌లోకి తీసుకురావడమే కాకుండా ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో బ్యాంకు ఉద్యోగులు కష్టపడ్డారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖతో వేతనాల పెంపుపై చర్చలు జరుపుతున్నారు. ఈ ఎన్నికలలోపు ఉద్యోగుల వేతనాలు పెంపునకు ఆమోదం లభించే అవకాశం ఉందని బ్యాంకు

# ఐఎఎస్, ఐపిఎస్‌లకు 360 డిగ్రీల విధానం అమల్లో లేదు

## పరిపాలనా ట్రిబ్యునల్‌కు స్పష్టం చేసిన కేంద్రం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఐఏఎస్, ఐపీఎస్, ఐఎస్ఎఫ్‌ల పదోన్నతుల విషయంలో సామర్థ్యానికి సంబంధించి తీసుకొచ్చిన 360 డిగ్రీల విధానంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహారించుకుంది. ఈ విధానాన్ని అమలు చేయడం లేదని కేంద్ర పరిపాలనా ట్రెబ్యునల్‌కు తాజాగా స్పష్టం చేసింది. తనకు పదోన్నతిని తిరస్కరించారంటూ ఐఎఫ్ఎస్ అధికారి సంజీవ్ చతుర్వేది ట్రెబ్యునల్‌ను ఆశ్రయించారు. తనపై సేకరించిన సమీక్షా వివరాలను సమర్పించేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో జరిగిన విచారణలో 360 డిగ్రీల విధానాన్ని తాము అమలు చేయడం లేదని కేంద్రం తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది.

కాగా సివిల్ సర్వీస్ అధికారులకు పదోన్నతి కల్పించే ముందు సీనియర్లు, సహోద్యోగులు, జూనియర్ అధికారులు, వినియోగదారుల నుండి అభిప్రాయాలను సేకరించే విషయమై 360 డిగ్రీ విధానాన్ని తీసుకొస్తున్నట్లు 2020లో కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా ఉద్యోగి వారి బలాలు, బలహీనతలను అర్థం చేసుకునేందుకు అనుమతించే ప్రక్రియ విధానమే 360 డిగ్రీ పద్ధతి. ఈ ఫీడ్‌బ్యాక్ విధానంలో యజమాని, ఇతర సిబ్బంది, సహోద్యోగులు, సహచరులు, సబార్డినేట్‌లు మరియు ఒకే పని వాతావరణాన్ని పంచుకునే వ్యక్తులు సంబంధిత అధికారిపై అభిప్రాయాన్ని అందిస్తారు. సదరు అధికారికి పదోన్నతి కల్పించే విషయంలో ఈ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోనుంది. తాజాగా ట్రిబ్యునల్‌కు కేంద్రం అఫిడవిట్‌లో దీనిన అమలు చేయడం లేదని తెలియచేయడంతో ఈ విధానానికి బ్రేక్ పడినట్లయింది.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

## ఢిల్లీలో ఎఐఎస్‌జిఇఎఫ్ ర్యాలీ

### టిఎన్‌జిఒ కేంద్ర సంఘం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేయాలని అఃల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు నేడు(శుక్రవారం) ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ర్యాలీని నిర్వహిస్తున్నట్టు టీఎన్‌జీవో కేంద్ర సంఘం తెలిపింది. సీపీఎస్ రద్దు కోసం తలపెట్టిన ర్యాలీలో పాల్గొంటున్నట్టు టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ తెలిపారు. ర్యాలీలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, ఆర్ శ్రీనివాస రావు, కోశాధికారి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్ హుస్సేన్ తదితరులు పాల్గొనబోతున్నట్టు చెప్పారు. సీపీఎస్ రద్దు కోసం చేతన్ ర్యాలీ పేరుతో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీపీఎస్ రద్దుతో పాటు ఇన్‌కంట్యాక్స్ పరిమితి పెంపు, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రమే చొరవ తీసుకొని సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయా లని.. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపేయాలని డిమాండ్ చేశారు.

# ఇన్‌కంటాక్స్ కేసులు.. ఇక ఇ-ఫైలింగ్‌లోనే దాఖలు: హైకోర్టు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** నూతన టెక్నాలజీని వినియోగిం చుకోవడంలో రాష్ట్ర హైకోర్టు మరో అడుగు వేసింది. ప్రధాన న్యాయమూర్తి కోర్టులో ఇప్పటికే పేపర్‌లెస్ విధానాన్ని అమలులోకి తెచ్చింది. దశల వారిగా హైకోర్టులోని ఇతర కోర్టుల్లో కూడా అమలు చేయాలని నిర్ణయించింది. తాజాగా ఆదాయపు పన్నుకు సంబంధించిన కేసులు ఈ ఫైలింగ్ లోనే దాఖలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఈ నిబంధన అమలులోకి రానుంది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా ఆదాయపు పన్నుకు సంబంధించిన కేసులకు ఈ ఫైలింగ్ మొదలుపెడుతోంది. న్యాయవాదులు, జీపీలు, ఏజీపీలు తమ పిటిషన్‌లను ఈ ఫైలింగ్ చేయాలని రిజిస్ట్రార్ సూచించారు.

# బైండోవర్ పేరుతో పోలీసుల వేధింపులు ఆపాలి

## టిజెఎస్ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు తెలంగాణ జన సమితి కార్యకర్తలు, నాయకులను బైండోవర్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆ పార్టీ పేర్కొంది. తెలంగాణ ఉద్యమ కారులుగా నాటి జేఏసి నాయకులుగా తమపై ఆనాడు సీమాంధ్ర పాలకులు మోపిన కేసుల ఆధారంగా పాత నేరాలు పేరుతో పోలీసులు బైండోవర్ చేయడం అప్రజాస్వామికమని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ పేర్కొన్నారు. స్థానిక పోలీసులు అధికార పార్టీ నేతల సూచనలతో ప్రశ్నించే నాయకులను ఇబ్బంది లకు గురి చేయడం సరికాదన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని ఈ తరహా అప్రజాస్వామిక పరిస్థితులను చక్కదిద్దాలని ఈ సందర్భంగా ధర్మార్జున్ విజ్ఞప్తి చేశారు.

# ద్విపాత్రాభినయం రాజకీయాల్లో సాధ్యపడదు

## బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** సినిమాల్లోని ద్విపాత్రాభినయం రాజకీయాలలో సాధ్యపడదని బిజెపి నాయకురాలు విజయశాంతి అన్నారు. ఈమేరకు గురువారం ఓ ట్వీట్ చేశారు. బిఆర్ఎస్ నుంచి తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ నుంచి పోరాడాలని కొందరు, బిజెపి వైపు నిలబడాలని మరెంత మంది బిడ్డలు, ఇంకోవైపు రెండు అభిప్రాయాలు కూడా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మేలు కోసమే అన్నారు. అయినా సినిమాల తీరుగా పోలీస్ లాకప్, రౌడీదర్బార్, నాయుడమ్మ తరహాలో ద్విపాత్రాభినయం చేసే అవకాశం రాజకీయాల్లో సాధ్యపడదన్నారు. ఏదైనా ఒక పార్టీకి మాత్రమే పనిచేయడం సాధ్యమవుతుందని ట్విట్టర్‌లో విజయశాంతి పేర్కొన్నారు.

# ఎఐజి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన చంద్రబాబు

## పరీక్షలు చేస్తున్న డాక్టర్లు, ఒకరోజు ఉండే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** స్కిల్ కేసులో మధ్యంతర బెయిల్‌పై విడుదలై హైదరాబాద్ వచ్చిన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు గురువారం ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. కోర్టు ఆయనకు మంగళవారం మధ్యంతర బెయిల్ పొందారు. బుధవారం గన్నవరం నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న చంద్రబాబును జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలోనే ఏఐజి వైద్యుల బృందం కలిసింది. చంద్రబాబు తాజా ఆరోగ్య పరిస్థితి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి అధ్యక్షుడు చెప్పిన వివరాలను పరిశీలించిన తర్వాత... గురువారం ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిందిగా డాక్టర్ల బృందం సలహా ఇచ్చింది. ఈ మేరకు చంద్రబాబు ఆసుపత్రికి వెళ్లారు. ఏఐజి వైద్య పరీక్షల అనంతరం వారి సూచన మేరకు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. చంద్రబాబు ఒక రోజు ఏఐజి ఆసుపత్రిలో ఉండే అవకాశం ఉంది. రాజమండ్రి జైలులో అసౌకర్యాలతో... చంద్రబాబు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డారు. చంద్రబాబుకు గతంలో కంటి వైద్య చేసిన హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వైద్య నిపుణులు... ఆయనకున్న కంటి సమస్యలు, చేయాల్సిన చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓ నివేదికలో వివరించారు. కంటిలో శుక్లాలు ఏర్పడ్డాయని... ఎడమ, కుడి కంటి చూపుల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉన్నందున 3 నెలల్లో కుడి కంటి శుక్లానికి కూడా సర్జరీ చేయాలని సూచించారు. అది కూడా ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ... గ్లకోమా వైద్య నిపుణుల పర్యవేక్షణలో, అన్ని వసతులూ ఉన్న ఐ ఇనిస్టిట్యూట్‌లోనే చేయాల్సి ఉంటుదని తెలిపారు. జైలులో ఉన్న సమయంలో కంటి సమస్య మరింత ఎక్కువైంది. అదే విధంగా చంద్రబాబు చర్య సంబంధ సమస్యలతో బాధపడుతున్నట్లు కూడా జైలులో ఉన్నప్పుడు ఆయనను పరిక్షించిన ప్రభుత్వ వైద్య నిపుణులు నివేదికలో పేర్కొన్నారు. బాబు వెన్ను కింద భాగంలో నొప్పి, ఒంటిపై దద్దు ర్లు నడుము కింద భాగంగా వరకు విస్తరించాయని ఆ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఆయనకు కంప్లీట్ బ్లడ్ పిక్చర్, రీనల్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు, సీరం ఎలక్ట్రోలైట్స్, కోగ్యులేషన్ ప్రొఫైల్, ఎహ్‌బీఏ1 సీ, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, ఈసీజీ, ఎక్స్‌రే చెస్ట్, 2 డీ ఎకో వంటి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. నివేదికను పరిశీలించిన తర్వాత కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. బుధవారం హైదరాబాద్‌కు వచ్చిన టిడిపి అధినేత గురువారంఏఐజీఆసుపత్రిలో చేరారు.



గురువారం ఎర్రవల్లిలో విశాఖశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతి ఆధ్వర్యంలో రెండోరోజు నిర్వహించిన రాజశ్యామల యజ్ఞంలో సిఎం కెసిఆర్ దంపతులు

# సెన్సార్ బోర్డులో బెడిసికొట్టిన ఆర్జీవి.. వ్యూహం

**విడుదలకు అనుమతి నిరాకరించిన బోర్డు**

**రివైజింగ్‌కు రాంగోపాల్‌వర్మ దరఖాస్తు**


**అనుమతించకపోతే కోర్టుకు వెళతా: ఆర్జీవి**

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** సినీ డైరెక్టర్ ఆర్జీవీ వ్యూహం దెబ్బతిన్నది. డైరెక్టర్ రాంగోపాల్ వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వ్యూహం సినిమా విడుదలకు సెన్సార్ బోర్డు అనుమతి నిరాకరించింది. దీంతో సినిమా విడుదల నిలిచిపోయింది. ఈ సినిమాలోని పాత్రలకు నిజజీవితంలో ఉన్న వ్యక్తుల పేర్లు పెట్టడంతో పాటు, అందులోని అంశాలపై బోర్డు అభ్యంతరం తెలిపింది.

బోర్డు అభ్యంతరంపై రాంగోపాల్ వర్మ స్పందించారు. సినిమా రివైజింగ్‌కు దరఖాస్తు చేశామని తెలిపారు. రివైజింగ్ కమిటీ స్పందన కోసం ఎదురు చూస్తున్నామని, కమిటీ అనుమతి ఇవ్వకపోతే కోర్టును ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఆర్జీవీ అభ్యర్థనపై సెన్సార్ బోర్డు ఎలా స్పందిస్తుందన్న విషయం ఆసక్తికరంగా మారింది. ఈ నెల 10 న సినిమా విడుదల కావాల్సి ఉంది. కానీ విడుదల జరుగుతుందా ?లేదా? అనే విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సినిమాలో వైఎస్ మరణం తర్వాత పరిస్థితులు, జగన్ జైలు జీవితం, సీఎం కావడం, అనంతర పరిస్థితులతో పాటు సోనియా, మన్మోహన్ సింగ్, చంద్రబాబు, రోశయ్య, చిరంజీవి తదితరుల పాత్రలు ఉన్నాయి.

## చంద్రబాబుపై మరో కేసు:

# ఇసుక విధానంలో భారీగా అవకతవకలు!



**విజయవాడ, నవంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబుపై సిఐడి కేసుల నమోదు పరంపరను కొనసాగిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఇసుక పాలసీ అమలులో చంద్రబాబు, ఆయన మంత్రివర్గ సహచరుడు దేవినేని ఉమామహేశ్వరరావు(ఉమా)లపై సిఐడి కేసు నమోదు చేసింది. ఇసుక విధానంలో పైకి వెల్లడించిన నిబంధనలకు విరుద్ధంగా పలు అవకతవకలకు చంద్రబాబు పాల్పడ్డారని సిఐడికి ఎపిఎండిసి డైరెక్టర్ వెంకటరెడ్డి ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదును అనుసరించి చంద్రబాబు ఇసుక పాలసీలోని లోసుగులను అడ్డంపెట్టుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగేలా వ్యవహరించారంటూ ఎపిఎండిసి డైరెక్టర్ వెంకటరెడ్డి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయనకు అప్పటి మంత్రి దేవినేని ఉమా సహకరించారని పేర్కొన్నారు. ఈ కేసులో టిడిపి నేతలు పీతల సుజాత, చింతమనేని ప్రభాకర్‌లను సిఐడి ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చినట్లు సమాచారం. ఈ కేసులో సిఐడి చంద్రబాబు పకడ్బంది కేసు నమోదు చేసిందంటున్నారు. ఈ కేసులో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు అభ్యర్ధన దాఖలు చేస్తున్నట్లు సమాచారం. అయితే సీఐడీ మాత్రం ఈ కేసులో చంద్రబాబుకు 41 సిఆర్పీసి పరిధిలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.

**ర్యాలీపై హైదరాబాద్‌లో కేసు**

హైదరాబాద్‌లో చంద్రబాబు నాయుడు ర్యాలీ నిర్వహించడంపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఈ కేసు నమోదు చేసారు. పోలీసుల కథనం మేరకు వివరాలి ఉన్నాయి. ఈ నెల ఒకటవ తేదీన సాయంత్రం గం 4.45సమయంలో బేగంపేట ఎస్సై ఆర్.జయచందర్ బేగంపేట విమానాశ్రయం సమీపంలో సిబ్బందితో కల్సి విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. బేగంపేట నుంచి చంద్రబాబు నాయుడు జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి బయలు దేరారు. ఇదే సమయం టిడిపి హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ జివిజి నాయుడు మరికొందరు వ్యక్తులు ముందస్తు అనుమతి లేకుండా బేగంపేట విమానాశ్రయంలో గుమిగూడారు.

అనంతరం వారు 50 బైకులు, 20కార్లతో పాటు 400మందితో ర్యాలీ నిర్వహించారు. దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. బేగంపేట నుంచి పంజాగుట్ట వరకు దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడిందన్నారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై గంగాధర్ తెలియజేసారు.

# బిజెపితోనే మహిళల సాధికారత

## బీదర్ ఎంపి భవంత్ ఖుబ

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే మహిళల సాధికారత సాధ్యమని భారతీయ జనతా పార్టీ బీదర్ ఎంపీ భగవంత్ ఖుభ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ బీజేపీ అధికారంలో లేకపోయినా ఈ ప్రాంతం అభివృద్ధికి అభివృద్ధి కోసం మహిళల సాధికారత కోసం కృషి చేసిందన్నారు. ఉజ్వల పథకం కింద వేలాది మంది మహిళలకు గ్యాస్ కనెక్షలు ఇచ్చామన్నారు. ప్రతి మహిళ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు నిర్మించామన్నారు. మహిళలకు అధికి స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించామన్నారు. మహబూబ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, క్రమ శిక్షణ కమిటీ సభ్యుడు నాగురావునామాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

# కమీషన్ల కోసం కాళేశ్వరం అంచనాలను పెంచారు!

## మహారాష్ట్ర మాజీ సిఎం అశోక్‌చౌహాన్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** తెలంగాణలో రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతోందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌహాన్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ కాళేశ్వరం సందర్శన వెళ్లిన తర్వాత అనేక నిజాలు బయటపడుతున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటీఏం లాగా ఉపయోగపడుతోందని ఆరోపించారు. గురువారం అంబర్‌పేటలో మాజీ ఎంపి వి.హనుమంతరావు, అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ మొదలు పెట్టిన అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టును బిఆర్ఎస్ కాళేశ్వరంగా మార్చిందన్నారు. కాళేశ్వరం పేరు చెప్పుకొని బిఆర్ఎస్ ఓట్లు దండుకుందని, కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్న బిజెపి ఎలాంటి విచారణ చేయడం లేదని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల లోపాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వృధా చేసిన సొమ్ము తెలంగాణ ప్రజలపై అప్పుగా మారిందన్నారు. ఇంకా దోచుకునేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు పెంచుతూ లక్ష కోట్లు ప్రజల జేబుల్లో నుంచి తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఇచ్చిన మాటని నిలబెట్టుకునే ట్రాక్ రికార్డు కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.

మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను సిఎం కెసిఆర్ దూరం చేశారన్నారు. విపరీతంగా అప్పులు చేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని, దీన్నే దొరల తెలంగాణ అంటారన్నారు. పేదలకు పడకగదుల ఇళ్లు, దళితులకు మూడెరకాల భూమి ఇస్తామన్న హామీ ఏమయ్యాయని ప్రశ్నించారు.

# 3 బ్యాగులతో పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ ముందుకు మెహువా

**న్యూఢిల్లీ, నవంబరు 2:** సొమ్ములు స్వీకరించి ప్రశ్నలు అడిగారనే ఆరోపణలను ఎదుర్కొంటున్న టిఎంసి ఎంపి మహువా మెయిత్రా గురువారం పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ ఎదుట హాజరయ్యారు. ఆమె వాంగ్మూలం ఇచ్చేందుకు పార్లమెంట్ లోపలికి వెళ్తున్న సమయంలో మూడు బ్యాగులను కూడా తన వెంట తీసుకెళ్లారు. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని నుంచి మహువా మెయిత్రా డబ్బులు తీసుకున్నారని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించిన విషయం విదితమే. ఆమె తన పార్లమెంటరీ లాగిన్ వివరాలను కూడా మీరానందానికి ఇచ్చినట్లు ఆయన ఆరోపించారు. అటు హీరానందాని కూడా మహువాకు సొమ్ములు ఇచ్చినట్లు అంగీకరించినట్లుగా ఓ అఫిడవిట్ బయటికొచ్చింది. మరోవైపు ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన లోక్‌సభ ఎథిక్స్ కమిటీ, ఆమెకు సమన్లు జారీచేసింది. దానిలో భాగంగానే ఆమె విచారణకు హాజరయ్యారు. అయితే తనకు లంచం ఇచ్చానని హీరనందాని అంగీకరించినట్లుగా ఉన్న అఫిడవిట్‌పై ఆయనను ప్రశ్నించేందుకు అవకాం ఇవ్వాలని ఎథిక్స్ కమిటీని కోరారు.

# కెసిఆర్‌కు ఎపి అభివృద్ధి కనిపించడం లేదు: సజ్జల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి దేశం మొత్తం గర్విస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల సభలో ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణ రోడ్లను, ఇతర అంశాలను పోల్చుతూ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. పక్క రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి అక్కడ ఎన్నికలు జరుగుతున్న దృశ్యా ఏపీ అభివృద్ధికి వ్యతిరేకంగా మాట్లాడటం విచిత్రంగా ఉందని అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రోడ్లు ఎలా ఉన్నాయో తెలంగాణ ప్రజలకి తెలుసునని, ఏపీలో అభివృద్ధిని చూసి దేశం మొత్తం గర్విస్తుంది, ఇది కెసిఆర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో కలిపిన పోలవరం ముంపు గ్రామంలో ఉన్న ఏడు గ్రామాల ప్రజలు ఏపీలోకి వస్తామని అంటున్నారని పేర్కొన్నారు. ఆ గ్రామాల్లోని ప్రజలు ఎందుకు ఏపీలో కలుస్తామని వస్తున్నారనేది కెసిఆర్ ముందుగా తెలుసుకోవాలన్నారు. గతంలో ఏపీలో పింఛన్లు ఎలా అమలు చేస్తున్నారని తెలుసుకొని తెలంగాణలో కూడా అదే విధంగా అమలు చేయాలని కెసిఆర్ వ్యాఖ్యలు చేశారని, ఏపీలో పాఠశాలలు తెలంగాణలో పాఠశాలలను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడ జరిగిందో అనేది పూర్తిగా అర్థమవుతోందన్నారు.

ఆరోగ్యం బాగాలేని చంద్రబాబునాయుడుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని, మూడు గంటల్లో రాజమండ్రి నుంచి విజయవాడకు చేరుకోవచ్చు, రాజమండ్రి నుంచి విజయవాడ రావడానికి చంద్రబాబుకు 14 గంటలు సమయం పట్టిందని, అనారోగ్యం ఉన్న వ్యక్తి ఎవరైనా 14 గంటలు కారులో కూర్చుంటారా? అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడుకు అర్థరాత్రి వరకు రోడ్ల మీద ఉండి బ్రహ్మరథం పట్టారని కొంతమంది వ్యాఖ్యలు చేయడం హాస్యంగా ఉందన్నారు. ట్రాఫిక్ జాం ప్రాంతంలో చంద్రబాబు కాన్వాయ్ పెట్టి ప్రజలు భారీగా తరలివచ్చారని చెప్పటం సిగ్గుచేటన్నారు. హైదరాబాద్‌లో చంద్రబాబును చూసేందుకు వచ్చింది పచ్చ బ్యాచ్ మాత్రమేనని వ్యాఖ్యానించారు.

# మానవ తప్పిదం వల్లే మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటు

## తెలంగాణ ఇంజినీర్ల ఫోరం కన్వీనర్ దొంతుల సత్యనారాయణ

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ఎటువంటి సంఘవిద్రోహ శక్తులు లేవని మానతప్పిదం, సాంకేతిక లోపం వల్లే పిల్లర్లు కుంగాయని తెలంగాణ ఇంజనీర్ల ఫోరం కన్వీనర్ దొంతుల సత్యనారాయణ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టు తొందరగా పూర్తిచేయాలని ఇంజనీర్లపై కెసిఆర్ ఒత్తిడి చేయడంతో వారు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇదంతా జరిగిందని ఆరోపించారు. జూలై 14న మేడిగడ్డ పంప్‌హౌజ్ వరదల్లో ముంపుకు గురికావడానికి ప్రధాన కారణం లెవల్ అంచనా వేయకుండా ఫ్లడ్‌జోన్‌లో పంప్‌హౌజ్ నిర్మాణం చేయడం -డిజైన్‌లోపం, డిజైన్ ఇతర శాఖల ద్వారా చేయించడమే నన్నారు. దీంతో పంప్‌హౌజ్‌లు వరదనీటిలో మునిగి పూర్తిగా పనికిరాకుండా పోయాన్నారు.

# సిపిఎం ఒంటరి పోటీ

>> వైరా, మిర్యాలగూడెం ఇస్తామని చెప్పారని అన్నారు. అయితే ఆ తరువాత వైరా సీటును తాము ఇస్తామని చెప్పలేదని కాంగ్రెస్ నేత భట్టీ విక్రమార్క చెప్పారని.. వైరా, మిర్యాలగూడెం ఇవ్వకపోతే తాము ఒంటరిగా పోటీ చేస్తామని నవంబర్ 1 వరకు అవకాశం ఇస్తున్నట్టు మూడు రోజుల క్రితం చెప్పినట్టు గుర్తు చేశారు. అయితే బుధవారం తనకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫోన్ చేసి రాష్ట్ర కమిటీలో పోటీపై ఎలాంటి నిర్ణయం చేయవద్దని.. బుధవారం సాయంత్రం, గురువారం ఉదయం వరకు చెబుతామని అన్నారని.. అయితే గురువారం మధ్యాహ్నం వరకు చెప్పకపోవడంతో తాము నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తుకు సంబంధించిన అంశాన్ని పార్టీ కేంద్ర కమిటీతో చర్చించామన్నారు. అవమానకరంగా పొత్తులకు వెళ్లాల్సిన అవసరం లేదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అయితే ఇది తాము కోరుకున్న పరిణామం కాదని.. దీనికి కాంగ్రెస్సే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఒక కాంగ్రెస్ నాయకుడు కమ్యూనిస్టులకు ఎమ్మెల్సీలు ఇచ్చి తరువాత మంత్రి పదవులు ఇస్తామని చెబుతున్నట్టు మీడియాలో చూశానని తమ్మినేని చెప్పారు. తాము 1996లోనే ప్రధానమంత్రి పదవి వస్తేనే త్యాగం చేశామని తమ్మినేని గుర్తు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తుపై వామపక్ష శ్రేయోభిలాషులు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాము ఒంటరిగా పోటీ చేయడంపై సీపీఐతోనూ చర్చించినట్టు తమ్మినేని తెలిపారు.

శుక్రవారం సీపీఐ రాష్ట్రకార్యవర్గ సమావేశం ఉందని.. వారు వారి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. తాము మొదటి లిస్టులో 17 స్థానాలను ప్రకటిస్తున్నామని.. మరో 3 సీట్ల వరకు ప్రకకటిస్తామన్నారు. ప్రకటించిన స్థానాలకు అభ్యర్థులను రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. బీజేపీ పోటీచేసి గెలిచే అవకాశం ఉన్న ప్రాంతాల్లో వారు గెలవకుండా ఉండటం కోసం అవసరమైతే అక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అయినా ఓటేసి బీజేపీని ఓడిస్తామని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవకుండా చూడటమే తమ లక్ష్యమని తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. సీపీఎం, సీపీఐ పార్టీల అభ్యర్థులను అసెంబ్లీకి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టులు లేని శాసనసభలు.. దేవుడు లేని దేవాలయాలుగా ఉంటాయని అన్నారు. సీపీఐ కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగిన పక్షంలో వారు పోటీ చేసే స్థానాల్లో సీపీఎం పోటీ చేయదని.. అక్కడ సీపీఐకే తాము సంపూర్ణ మద్ధతు తెలుపుతామని ప్రకటించారు.

**సీపీఐ కూడా సీపీఎం దారిలోనే..??**

సీపీఐ కూడా సీపీఎం దారిలోనే కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా తాము కూడా సీపీఎంతో కలిసి పోటీ చేస్తుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సీపీఐకి కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన స్థానాలు చెన్నూరు, కొత్తగూడెం. అయితే ఇప్పుడు చెన్నూరు కూడా సీపీఐకి కేటాయించడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. రెండు రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరిన వివేకన వెంకటస్వామికి చెన్నూరు అసెంబ్లీ స్థానం కేటాయించాలని కాంగ్రెస్ చూస్తున్నట్టు తెలుస్తోంది. అయితే దీనిపై నేడు(శుక్రవారం) జరిగే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## రాహుల్‌కు ఎద్దు తెలవదు..

# ఎవుసం తెలవదు

**తెలంగాణ రాకముందు, వచ్చాక అభివృద్ధిని చూడండి: నిర్మల్ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి /నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలోని ఎల్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు గురువారం రోజు నిర్మల్ జిల్లాలోని నలుమూలల నుంచి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్నం సమయంలో హెలీక్యాప్టర్‌లో వచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అభివాదం చేయగా, ప్రజలు చప్పట్లు కొడుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు, తెలంగాణ వచ్చాక అభివృద్ధి ఎలా ఉండేనో ప్రజలకు తెలుసన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతీసారి పార్టీలు, వ్యక్తులు వస్తా ఉంటారు, పోతుంటారన్నారు. 75 సంవత్సరాల కాలంలో భారతదేశంలో ప్రజాస్వామ్య పరిణితి ఎంతో మార్పు చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ప్రజల వసలు ఉండేవని, రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలు సుభీక్షంగా ఎంతో ఆనందంగా జీవిస్తున్నారని, ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. నవంబర్ 30న ఓటింగ్ జరుగుతుందని, అనతరం 3వ తేదిన గెస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఒకే వజ్రాయుధం ఓటు హక్కు అని అన్నారు. తమ తలరాతలను లిఃంచేది ఓటు హక్కు మాత్రమేనని అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, ఏ పార్టీ గెలుస్తుందో లాభనష్టాలు చర్చించి ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని అన్నారు. పార్టీలు ప్రజల గురించి ఆలోచించినప్పుడే మాత్రమే తమకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత 60 సంవత్సరాల కాలంలో ఎలా ఎండేనో ప్రజలకు తెలుసని అన్నారు. కరెంటు సరిగా ఉండేది కాదని, రైతుల పంటలకు సరిగా నీరులేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు ఉండేవని అన్నారు. కానీ నేడు రైతులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే నిర్మల్ జిల్లా ఏర్పాటు అయి ఉండేదా అని అన్నారు. నిర్మల్ జిల్లా ఏర్పడడానికి ముఖ్య కారణం అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డినే అని అన్నారు. ఆదిలాబాద్‌లో దట్టమైన అడవి ప్రాంతం కావున అది ఎలాగో జిల్లాగానే ఉంది కాబట్టి నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ మొత్తం నాలుగు జిల్లాలుగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నాలుగు జిల్లాలో మేడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంద్రకరణ్‌రెడ్డి 70 వేల మెజార్టీతో గెలిచిన తర్వాత ఇంజనీరింగ్ కాలేజ్ కూడా ఏర్పాటుచేసుకోవడం జరుగుతుందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేయడం ఇంద్రకరణ్‌రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కర్ఫ్యూలేదు, మత కల్లోలాలు లేవు, శాంతియుతంగా పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో కత్తులతో దాడులు జరిగేవని ఎద్దేవ చేశారు. సమాజంలో దళితులు అణచివేతకు గురవుతూనే ఉన్నారని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక దళితులకు అన్నివిధాల ఆదుకునేందుకు ముందుకు వస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితులను అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. వారి గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. అలాగే గిరిజనులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు సరిగా కరెంటు ఉండేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులకు 24 గంటల పాటు కరెంటు పోకుండా సాగుకు నీరందించే విధంగా చేస్తున్నామన్నారు. నిర్మల్ జిల్లా ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో 15 విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాకముందు ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని, రాష్ట్రం ఏర్పడ్డాక అన్నివిధాల లబ్ధి పొందుతున్నారన్నారు. తాము రైతుల గురించి ఆలోచించడం జరుగుతుందన్నారు. 37 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో రైతుభీమా జమచేయడం జరిగిందన్నారు. రైతుల సాగు పెట్టుబడి కింద రైతుబంధును రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. పిసిసి రేవంత్ రెడ్డి మాత్రం రైతులకు రైతుబంధు కేసీఆర్ బిక్షం వేస్తున్నాడని అనడం శోచనీయమని, రైతులకు 3 గంటలు మాత్రమే కరెంటు ఇస్తాననడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ధరణి పోర్టల్‌తోనే రైతులకు క్షేమం జరుగుతుందని అన్నారు. ఎలాంటి అక్రమాలు జరగకుండా తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను ప్రారంభించిందన్నారు. దీనిపై అధికారుల నిఘా కూడా ఉందన్నారు. రైతుబంధు రైతుల ఖాతాల్లో టింగుటింగు మంటూ మెసెజ్‌లతో జమ అవుతున్నాయన్నారు. అభివృద్ధి చేసిన పార్టీల అభ్యర్థుల గురించి ఆలోచించి ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే త్వరలో తెల్లరేషన్ కార్డులున్నవారందరికీ రేషన్ దుకాణాలల్లో సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో పెన్షన్ 200 ఉండే, తమ ప్రభుత్వం వచ్చేసరికి అదికాస్త 1000 రూపాయలకు పెంచడం జరిగింది. తదనంతరం 2000 చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పెన్షన్‌ను రూ.3000 లకు పెంచడం జరుగుతుందని రైతులకు వ్యక్తిగతం 12000 నుంచి రైతుబంధు 16000 లకు పెంచడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆసరా పెన్షన్‌లు 3000లకు పెంచడం జరుగుతందన్నారు. దివ్యాంగులకు 4000 పెన్షన్ కాస్త 6000లకు పెంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దామోదర్‌రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, జడ్పి చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, ఇరిగేషన్ వేణుగోపాలచారి, మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, ఎంపిపిలు, జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

>> గతంలో కాంగ్రెస్‌పార్టీ 11 సార్లు అధికారం చేపట్టి మళ్లీ ఒకసారి రాష్ట్రంలో గెలిపించాలని అనడం సమంజసం కాదన్నారు. ధర్మపురిలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను నియమించాలని ఇతర పార్టీల నుండి ఎవరో ఉంటారని వారి చరిత్ర తెలుసుకొని ముందుకు పోవాలన్నారు. ఎన్నికల్లో ఎందరో ఎన్నో చెపుతారని స్థిరంగా ఉండాలని ఓట్లు వజ్రాయుధం లాంటిదని తలరాతలు మారుస్తుందని పేర్కొన్నారు. గతంలో ధర్మపురి ఎలా ఉందని ఇప్పుడు ఎలా ఉందని రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంతో ఒక లక్ష ఇరవై ఐదు ఎకరాల భూమి సాగు అవుతుందని మిషన్ భగీరథ మిషన్ కాకతీయతో పుష్కలంగా నీరు వసతి ఉన్నాయని పేర్కొన్నారు. కొత్త రాష్ట్రం కావడంతో కొద్ది రోజులు అనేకంగా కష్టపడ్డామని ఆర్థిక మేధావుల సలహాలు తీసుకొని మంచినీళ్లు విద్యుత్ అభివృద్ధి చేశామని 24 గంటలు కరెంటు ఇస్తున్న రాష్ట్రం ఒక తెలంగాణనని పేర్కొన్నారు. ప్రధానిమోదీ రైలు ఓడరేవులు విద్యుత్తు ప్రైవేటీకరణ చేస్తామనడం సరికాదని కరెంటు మోటర్లకు మీటర్లు పెడితే నేను ఒప్పుకోలేదని అందుకు రాష్ట్రానికి వచ్చే 5000 కోట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుబంధు ఇస్తున్నామని రైతు మృతిచెందితే రైతుభీమా వారం రోజులలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి కుటుంబాన్ని ఆదుకుంటున్నామని దేశంలో ఇలాంటి పథకాలు ఎక్కడ లేవన్నారు. రాహుల్‌గాంధీకి ఎద్దు తెలవదు ఏవుసం తెలియదని ధరణి తీసేస్తామనడం సరికాదని ధరణి తీసేస్తే రైతుల భూములు సేఫ్‌గా ఉండవని మళ్లీ లంచాలతో భూములు ఆగం ఆగం అవుతాయని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఎక్కడ దళారీలు లేకుండా మోసం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఈశ్వరుని 70 నుండి 80 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ధర్మపురి అభివృద్ధితో పాటు ధరంపూర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ధర్మపురికి దళితబంధు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ధర్మపురి దేవాలయం అభివృద్ధికి 100 కోట్లు ఇచ్చామని అవసరమైతే ఇంకా డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గతంలో రాష్ట్ర తలసరి ఆదాయం 15వ స్థానంలో ఉంటే నేడు మూడు లక్షల 18 వేలతో దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నామన్నారు. సమయం 5 గంటలు దాటితే హెలిక్యాప్టర్‌లో పోవడం ఇబ్బందిగా ఉందని రెండు నిమిషాల్లో వెళ్లాలని ప్రజలకు క్షమించాలని పేర్కొన్నారు. అంతకుముందు సభకు వచ్చిన జనం కేరింతలు కొట్టడంతో మీ ఈశ్వర్ తప్పకుండా గెలుస్తుండని ఈలలు వేయవద్దని సిఎం కెసిఆర్ పేర్కొన్నాడు. ఈ సమావేశంలో ఎంపి వెంకటేష్ నేత, దావెూదర్ రావు, ఎవెుృల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ రమణ, నాయకులు రాజేశంగౌడ్, భానుప్రసాద్, జెడ్పి చైర్మన్ దావ వసంత, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, వేణుగోపాలచారి, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సల్మాన్‌ఖాన్ 'టైగర్ 3' విశేషాలు



యశ్‌రాజ్ ఫిల్మ్స్ తమ తాజా చిత్రం టైగర్ 3 దీపావళి పండుగ సీజన్‌లో సందడి చేయటానికి రెడీగా ఉంది.. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రాబోతున్న ఈ చిత్రంలో సల్మాన్‌ఖాన్, కత్రినా కైఫ్ జంటగా నటించారు. దీపావళి కానుకగా నవంబర్ 12న ఆదివారం టైగర్ 3 సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. ఉదయం 7 గంటలకు మొదటి షో పడిపోనుందని మేకర్స్ అధికారి కంగా తెలిపారు. నవంబర్ 5నుంచి ఇండియాలో బుకింగ్స్ ఓపెన్ కానున్నాయని నిర్మాతలు ప్రకటించారు. స్పాయిలర్స్‌ను కట్టడి చేసేందుకు ఏడు గంటలకు షోను వేయమని అభిమానుల నుంచి ఒత్తిడి రావటంతో నిర్మాతలు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు అంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు.. ఏక్ థా టైగర్ టైగర్ హై జిందా,, వార్, పఠాన్ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వైఆర్‌ఫ్‌స్పై యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న ఐదో చిత్రమే ఈ టైగర్ 3.. ఈచిత్రానిన మనీష్ వర్మ తెరకెక్కించారు.. మల్టీప్లెక్స్‌ని అన్ని ఫార్మాట్లలో ఈచిత్రం రానుంది.. 2డి, ఐమాక్స్ 2డి,, 4డిఎక్స్, 2డీ పివిఆర్ ఎక్స్‌ఎల్, డీబాక్స్, ఐసిఇ, 4డీఈ మోషన్ ఇలా అన్ని ఫార్మాట్లలో రానుంది.

# 90 .. మిడిల్ క్లాస్ బయోపిక్ టీజర్



హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రల్లో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరీస్ 90. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింబించే ఈ వెబ్‌సిరీస్‌ను ఎంఎస్‌ఓపి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ మేడారం నిర్మిస్తున్నారు. నవీన్ మేడారం సమర్పిస్తున్నారు. హీరో విక్టరీ వెంకటేష్ టీజర్‌ను విడుదల చేశారు. 90ల్లో జ్ఞాపకాన్ని గుర్తుచేస్తూ టివిలో మనోరంజని కార్యక్రమాన్ని చూపిస్తూ టీజర్ ప్రారంభమవుతుంది.. దాదాపు రెండు నిమిషాల నిడివి గల టీజర్ ఆదనయంతం నవ్వులుపూయించింది.. శివాజీ ఓ మిడిల్ క్లాస్ ఫాదర్.. స్కూల్ టీచర్.. అతని భార్య పాత్రలో వాసుకి నటించారు.. వీరికి ముగ్గురు పిల్లలు.. ఈ కుటుంబం చుట్టూ అల్లుకున్న సన్నివేశాలు అలనాటి అందమైన జ్ఞాపకాలతో పాటు మధ్యతరగతి కుటుంబాల ఆనందాలు, సరదాలు సంఘర్షణలను ఎంతో అందంగా మనసుని హత్తుకునేలా చూపించాయి.. శివాజీ, వాసుకి తమదైన నటనతో ఆకట్టుకున్నారు.. పిల్లలు నటించిన నటులు కూడా చాలా హుషారుగా చక్కని నటన కనబరిచారు. దర్శకుడు ఆదిత్య హాసన్ అందరికీ కనెక్ట్ అయ్యే కాన్సెప్ట్‌ను తీసుకుని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారని, టీజర్ చూస్తే అర్థమవుతుంది... అజీమ్ మహ్మద్ ఫొటోగ్రఫీ చాలా లైవ్లీగా ఉంది.. ఈ సంక్రాంతికి ఈటివి విన్ యాప్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

'మా ఊరి పొలిమేర' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్నచిత్రం మా ఊరి పొలిమేర 2.. డాక్టర్ అనిల్ విశ్వనాథ్‌న దర్శకుడు.. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల ముఖ్యతారలుగా నటించారు. గౌరి కృష్ణ నిర్మాత.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. నవంబర్ 3న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో సత్యం రాజేష్ మీడియాతో మాట్లాడారు.

# మాకు అదే ధైర్యం..



**చాలా సినిమాల మధ్య విడుదల అవుతోంది ఏమైనా ఒత్తిడి ఉందా?**

అలాంటిదేమీ లేదు.. పార్ట్ 1 చూసిన ఆడియెన్స్, మాసినిమా కోసం ఎదురుచూస్తున్నారు. మా సినిమాకు ప్రత్యేకమైన ఆడియెన్స్ ఉన్నారు.. మాకుఅదే ధైర్యం..

**మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగం మేకింగ్ పరంగా రిచ్‌గా ఉంటుందా?**

మొదటి భాగంలో మాకు ఉన్న బడ్జెట్ పరంగా అంతవరకే చూపించాం.. చాలా తక్కువ వర్కింగ్ డేస్‌లో పూర్తిచేశామని,కానీ రెండో భాగం ప్రారంబానికి ముందే దీన్ని చాలా ఖర్చుతో అనుకున్న లొకేషన్స్‌ల్లో ఖర్చుకు వెనుకాడకుండా చిత్రీకరణ చేద్దామను కు న్నాం,.. అదేవిధంగా రిచ్‌గా, క్వాలిటీ మేకింగ్‌లో చిత్రీకరణ చేశాం.

**మీ పాత్ర కొత్తగా ఉందని అన్పిస్తోంది?**

నేను మొదటి నుంచి కూడా కొత్త పాత్రలు చేయాలని అనుకునేవాడిని.. ఆ తరహాలోనే నా సినిమాల ఎంపిక ఉండేది.. నటుడిగా ప్రూవ్ చేసేఎలాంటి పాత్రలు చేయటానికైనా రెడీగా ఉండేవాడిని.. పొలిమేర లాంటి సినిమాలు చాలా అరుదూ వస్తుంటాయి.

**ఈసినిమా చేస్తున్నపుడు మీరు భయపడ్డారా?**

పార్ట్1 చేస్తున్నపుడు భయపడ్డాను.. ఫారెస్ట్‌లో, రాత్రి పూట శ్మశానంలో చేతబడుల సన్నివేశాలకు భయపడ్డాను. చాలా ఒరిజినల్ లొకేషన్స్‌లో షూట్ చేశారు.. ఈ సినిమాలో సన్నివేశాల డిమాండ్ మేరకు నేను న్యూడ్‌గా కన్పిస్తాను.. ఏదైనా సినిమాకోసమే ఇలాంటి అరుదైన అవకాశం అందరికీ రాదు.

**పొలిమేర 3లో కూడా మీరు నటిస్తున్నారా?**

ఒకే కథ కాబట్టి నాకు తెలిసి పొలిమేర3 లో కూడ నేనే ఉంటాను.

# మెసేజ్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో 'నరకాసుర'

పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటించిన సినిమా నరకాసుర.. అపర్ణజనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా నటించారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్లలో డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు.. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహించారు.. ఈనెల 3న తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నరకాసుర మూవీ రిలీజ్ కాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు సెబాస్టియన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. దర్శకుడు కావాలనేది నా కల . ఫిల్మ్ స్కూల్‌లో ట్రైనింగ్ తీసుకున్న అవకాశాల కోసం ప్రయత్నించాను.. అపుడు లక్ష్మణ్ అని ఒకాయన హెల్ప్ చేశారు.. మన చదువులకు ఇండస్ట్రీలో అవకాశాలకు సంబంధం లేదు.. నేను ఇంగ్లీషు మాట్లాడు తున్నా నని, ఒక ఆఫీస్ వాళ్లు బయటకు పంపించారు.. సినీమ్యాక్స్‌లో ఉండే ఒక బార్ అండ్‌రెస్టారెంట్‌లో వెయిటర్‌గా పనిచేశాను.. ఒకసారి అక్కడికి వచ్చిన రాఘవేంద్రరావుగారు నా గురించి అడిగారు.. ఫిల్మ్ స్కూల్ స్టూడెంట్‌ని అంటూ నా గురించి చెప్పుకోగానే,, వారి అబాబ్బయి ప్రకాష్‌గారిని పిలిచి తన దగ్గర వర్క్ ఇప్పించమన్నారు.. అలా నా కెరీర్ సినీరంగంలో మొదలైంది. అంతే ముందు సినిమా వ్యాపారం తెలుసుకోవాలి.. ఆ తర్వాత మేకింగ్ అనుకున్నా.. అలా సాయి కొర్రపాటిగారి వారాహి చలన చిత్రం బ్యానర్ డిస్ట్రిబ్యూషన్‌లో పని నేర్చుకునేందుకు చేరాను.. అలా అక్కడ ప్రొడ్యూస్ అయిన చాలా సినిమాలకు డిస్ట్రిబ్యూషన్ విభాగంలో పనిచేశాను. అపుడు బిజినెస్ అంటే ఎలా ఉంటుందో తెలుసుకున్నా.. తొలిసినిమా అవకాశమే కష్టం అనుకుంటే.. నరకాసుర మేకింగ్ టైమ్‌లో నాకు పెద్దయాక్సిడెంట్ జరిగి కుడిచేయి పోయింది.. ఒరిస్సాలోషూటింగ్ చేసి జబల్‌పూర్ వెళ్తుంటే రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది.. చేయి కోల్పోయినా ఆత్మవిశ్వాసంతో సినిమా పూర్తిచేశాను.. ఆ ఘటనలో నేను బతికి బయటపడటమే గొప్ప అదృష్టం అని భావిస్తా.. ఈకథలో ట్రాన్స్ జండర్స్ అంశాన్ని పెట్టాం.. సినిమా అంతా హిజ్రాల అంశంతో ఉండదు.. కానీ అదొక ఇంపార్టెంట్ పాయింట్‌గా కథ సాగుతుంది.. నరకాసుర బ్రహ్మాండమైన సినిమా .





ప్రముఖ హీరో వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠిల వివాహ వేడుకలో మెగా కుటుంబ సభ్యులు

హీరో కార్తి తన 25వ చిత్రం జపాన్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగాఉన్నారు.. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్‌ను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. ఇప్పటికే విడుదలైన ఈచిత్రంటీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ తెలుగు రాష్ట్రాల్లో దీపావళికానుకగా గ్రాండ్‌గా విడుదల చేయనుంది.. ఈసందర్భంగా హీరో కార్తి మీడియాతో మాట్లాడారు.

# 'జపాన్' యూనివర్సల్ ఎంటర్‌టైనర్



**ఈటైటిల్ పెట్టటానికి కారణం?**

జపాన్ ట్రై స్టోరీ కాదు.. కానీ వాస్తవ సంఘటనల స్ఫూర్తి ఉంటుంది.. ఈచిత్ర దర్శకుడు రాజుమురుగన్ రిపోర్ట్ నుంచి డైరెక్టర్ అయ్యారు. ఆయనచూసిన అనుభవాలు కూడ ఇందులో ఉన్నాయి.. జోకర్ సినిమాకు ఆయనకు నేషనల్ అవార్డు వచ్చింది. జపాన్‌లోమరో కొత్త కోణం ఆవిష్కరించారు. సినిమాచాలా కొత్త అనుభూతిని ఇస్తుంది.. స్క్రిప్టు చదువు తున్నపుడే ఇది అవుట్ ఆఫ్ ది బాక్స్ మూవీ అన్పిం చింది.. ప్రతిసన్ని వేశం చాలా కొత్తగా ఉం టుంది.. జపాన్ అనేపేరు ఎందుకు పెట్టామో సినిమా చూస్తే అర్థమ వుతుంది.

**ఈ చిత్రం కోసం కొత్తగా మేకోవర్ అయ్యారు.. డైలాగులు కూడ చాలా పెక్యులర్‌గా చెప్పారు కదా?**

రాజ్ మురుగన్ నాకోసం ఒక కథ రాశారు. అందులో ఒక పాత్ర నాకు చాలా బాగా నచ్చింది. ఆ పాత్రతో ఒక కథ చెప్పగలమా అని అడిగాను.అలా వచినచందే జపాన్ మూవీ.. ఈ పాత్ర చాలా యూనిక్‌గా ఉంటుందని నాకుముందే తెలుసు.. ఈ పాత్రకు కొత్త కార్తి కావాలి.. దానికి తగ్గట్టు నన్ను నేను మార్చుకున్నాను.. డబ్బింగ్ చెప్పినపుడు కార్తి విన్పిస్తున్నపుడు జపాన్ కావాలని అడిగారు దర్శకుడు.. కొంతమంది పర్సనాలి టీకి వాళ్ల వాయిస్‌కు సంబంధంఉండదు. మనిషి దృఢంగా ఉంటారు కానీ, వాయిస్ కాస్త లేతగా ఉంటుంది.. జపాన్ పాత్ర కోసం అలా ప్రయత్నిం చాం.. ఇది అద్భుతంగా కుదిరింది.. జపాన్ క్యారెక్టర్ బెస్ట్ ఫిల్మ్ , ఈ పాత్ర చేసినపుడు చాలా ఎంజాయ్ చేశాను.

**మీ సినిమాల ఎంపిక ఎలా ఉంటుంది?**

సినిమాలోని మ్యాజిక్ నాకుచాలా ఇష్టం. ఏవోసమస్యలతోథియేటర్‌కు వచ్చిన ఆడియెన్స్ ఓ రెండు గంటలపాటు అన్నీ మర్చిపోయి వేరే ప్రపంచంలో ప్రయాణించి ఆనందాన్ని పొందుతారు. అదే సినిమా మ్యాజిక్.. ముందు ఇది సరిగ్గా నేర్చుకోవాలి.. ఇది నాకు పెద్ద లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్.. నా వరకూ చేను చేసిన ప్రతి సినిమా కథ, పాత్ర డిఫరెంట్‌గా ఉండేలా చూసుకుంటాను..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

సూదు కవ్వం చిత్ర దర్శకుడితో ఓసినిమా చేస్తున్నాను. అలాగే 96 దర్శకుడు ప్రేమ్‌కుమార్‌తో ఓ సినిమా చేస్తున్నాను.. ఈరెండూ దేనికవే ప్రత్యేకం.. అలాగే ఖైదీ2, సర్దార్ 2 కూడ ఉన్నాయి.





# నా రియల్ లైఫ్‌కు పూర్తిభిన్నమైన పాత్ర



రోహిత్ నందా హీరోగా ఆనంది హీరోయిన్‌గా ఐడియాబ్యానర్‌లో రంజిత్ ఎస్ నిర్మించినచిత్రం విధి.. శ్రీకాంత్ రంగనాథన్, శ్రీనాధ్ రంగనాథన్ ద్వయం తెరకెక్కించిన ఈమూవీ నవంబర్ 3న విడుదల కానుంది.. ఈచిత్రం హీరోరోహిత్ నందా , దర్శకులు మీడియాతోమాట్లాడారు. హీరో రోహిత్‌నందా మాట్లాడుతూ, నా రియల్ లైఫ్ క్యారెక్టర్‌కి పూర్తి భిన్నమైన రోలనను ఈసినిమాలో చేశానని అనాననరు. రా ఫ్లేవర్‌తోసినిమా ఉంటుందనాననరు. సినిమా సెట్స్‌కి వెళ్లేముందు వర్క్‌షాప్ చేశామన్నారు.. లుక్, డ్రెస్సింగ్, స్టైల్ ఇలాఅన్ని విషయాల్లో హోం వర్క్ చేసుకున్నామన్నారు.. చిరంజీవి, పవన్‌కల్యాణ్‌గారి సినిమాలు చూసి యాక్టర్ కావాలని అనుకున్నానని తెలిపారు. హీరోయిన్ ఆనందిగారు చాలా సెలక్టివ్‌గానే సిని మాలు చేస్తుటారని తెలిసిందే.ఆమె కథ విని రెండు రోజులు సమయం తీసుకుని సినిమా చేయటానికి అంగీకరించారని తెలిపారు. కొత్త తరహా కథలు వింటున్నానని,ఇంకా ఏదీ ఫైనలైజ్ చేయలేద న్నారు. దర్శక ద్వయం మాట్లాడుతూ, వచ్చిన ఓ కలను బేస్ చేసుకుని ఓలైన్ తయారుచేసుకుని దాన్నుంచి కథను తయారు చేసుకున్నామని తెలిపారు. విధి సినిమా రిలీజ్ తర్వాత నెక్ట్స్‌మూవీకి సంబంధించిన నిర్ణయం ఉంటుందన్నారు.

# ఆనంద్ దేవరకొండ 'డ్యూయెట్' ప్రారంభం

స్టార్ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం డ్యూయెట్.. తాజాగా హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. ఈచిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో లావిష్ మేకింగ్‌తో కెఇ జ్ఞానవేల్ రాజానిర్మిస్తునాననరు. మధుర శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ వద్ద పనిచేసిన మిథున్ వరదరాజ కృష్ణన్ డ్యూయెట్ తో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది... హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో డ్యూయెట్ సినిమా ప్రారంభోత్సవం జరిగింది.. విజయ్ దేవరకొండ, దర్శకులు హరీశ్ శంకర్, చందూ మొండేటి, సాయి రాజేష్, హీరో సత్యదేవ్, ఆనంద్ పేరెంట్స్ గోవర్ధన్ దేవరకొండ, మాధవి అతిథులుగా పాల్గొన్నారు. తొలిసన్నివేశానికి హీరో, హీరోయిన్లపై దర్శకుడు




హరీష్‌శంకర్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు సాయి రాజేష్ జ్ఞానవేల్‌రాజా సహ నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి స్క్రిప్టును అందించారు..తొలి సన్నివేశానికి చందూమొండేటి డైరెక్టుచేశారు.. ఆనంద్ పేరెంట్స్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత కెఇ జ్ఞానవేల్‌రాజా మాట్లాడుతూ, నేను సూర్య, కార్తీతో కోలీవుడ్ లో మూవీస్ చేసినట్టే ఇక్కడ విజయ్‌తో నోటా సినిమా చేశానని అన్నారు.. ఆనంద్‌తో డ్యూయెట్ మూవీ నిర్మిస్తున్నానని తెలిపారు. ఆనంద్‌నాకు చాలాకాలంగా తెలుసు అని అన్నారు. నాకు లవ్ స్టోరీస్ కంటే యాక్షనన, కమర్షియల్ ఎంటర్‌టైనర్స్ ఇష్టమన్నారు.. మిథున్ ఈకథను చెప్పినపుడు కూడ అలాంటి ఫీల్ కల్గిందన్నారు.. మధుర శ్రీధర్‌గారు మాకు సపోర్ట్‌గా ఉన్నారన్నారు. ఈ సినిమానే కాదు మా స్టూడియోగ్రీన్ సంస్థలో రాబోయే ప్రాజెక్ట్సుకు కూడ ఆయన ఒక భాగంగా వస్తానన్నారని తెలిపారు.. రితిక్ యాక్టింగ్ బాగుంటుందని మా డైరెక్టర్‌చెప్పారని, ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతున్నానని తెలిపారు . వారం రోజుల్లో తొలి షెడ్యూల్‌ను స్టార్ట్‌చేస్తామన్నారు.. డ్యూయెట్ సూపర్‌హిట్ అవుతుందని టీం అంతా నమ్మకంగా ఉందన్నారు. కోప్రొడ్యూసర్ మధుర శ్రీధర్‌రెడ్డి, దర్శకుడు మిథున్ వరదరాజ కృష్ణన్, హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ రితిక నాయక్ తదితరులు మాట్లాడారు.

# ప్రేమ, స్నేహబంధాలకు గుర్తుగా 'డంకీ'



రాజ్‌కుమార్ హిరాణి తీసిన సినిమాలు, చెప్పిన కథలు దేశవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకు న్నాయి.. మరోసారి సున్నితమైన ప్రేమ స్నేహం అనే అంశాల చుట్టూ హాస్య భరితంగా తెరకెక్కించిన డంకీ థియేటర్లలో వచ్చేందుకు సిద్ధంగా ఉంది.. షారూఖ్‌ఖాన్ రాజ్‌కుమార్ హిరాణీ కాంబోలో మొదటి సారిగా సినిమా వస్తుండటంతో అచంనాలు భారీస్థాయిలోనెలకొన్నాయి.. షారూక్‌ఖాన్ పుట్టినరోజు సందర్భంగాద డంకీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు.. విదేశాలకు వెళ్లాలనే నలుగురుస్నేహితుల కథ చుట్టూ డంకీ కథ తిరుగుతుంది... ఈ క్రమంలో ఆ నలుగురికి ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి... యదార్థ సంఘటన ఆధారంగా తీసుకున్న ఈ కథలో నరపేమ, స్నేహబంధాల గొప్పతనం చాటి చెప్పేలా ఉండబోతోంది.. రాజ్‌కుమార్ హిరాణీ తన మార్క్‌ను చూపిస్తూ ఆద్యంతం వినోదభరితంగా తెరకెక్కించారు.. బోమన్ ఇరానీ, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చార్, వారి పాత్రలను పరిచయం చేశారు.. అన్ని పాత్రలకు ప్రాముఖ్యత ఉన్నట్టుగా కన్పిస్తోంది... ఈ క్రిస్మస్‌కు అందరి మనసులు గెలుచుకునేందుకు డంకీ రాబోతోంది. జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, రాజ్‌కుమార్‌హిరాణీ ప్రజెంటేషన్ బ్యానర్లపై సంయు క్తంగా రాబోతున్న ఈ చిత్రానికి రాజ్‌కుమార్ హిరాణీ, గౌరీఖాన్‌లు నిర్మాతలుగా వ్యవహరిస్తునాననరు. రాజ్‌కుమార్ హిరాణీ, అభిజాత్ జోషి, కవితా థిల్లాన్ రాసిన ఈ కథను రాజ్‌కుమార్ హిరాణీ తెరకెక్కించారు.. ఈచిత్రం క్రిస్మస్ కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# విక్రమ్ పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'

చియాన్ విక్రమ్ హీరోనగా నటిస్తున్న కొత్త సినిమా తంగలాన్.. ప్రముఖ దర్శకుడు షారంజిత్ ఈచిత్రాన్ని రూపొందిస్తునాననరు. పార్వతీ, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈసినిమా రూపొందుతోంది.. షారంజిత్ నీలమ్ ప్రొడక్షన్స్‌తోకలిసి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ



స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు.. తంగలాన్... సినిమాను జనవరి 26న రిలీజ్ చేయనున్నారు.. పాన్‌ఇండియా ప్రాజెక్టుగా హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈసినిమా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. బుధవారం హైదరాబాద్ ఎఎంబి మల్టీప్లెక్స్‌లో తంగలాన్ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. హీరో విక్రమ్, దర్శక, నిర్మాత షా రంజిత్, నిర్మాత కెఇ జ్ఞానవేల్‌రాజా, దర్శక, నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి,హీరో సత్యదేవ్, డైరెక్టర్స్ బాబి, సురేందర్‌రెడ్డి, కరుణకుమార్, వేణు ఊడుగుల పాల్గొన్నారు.. హీరో విక్రమ్ మాట్లాడుతూ, ఈ సినిమా నాకొక బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. .. ఇప్పటిదాకా నేను లైవ్ సౌండింగ్‌లో సినిమా చేయలేదన్నారు. నా ప్రతిసినిమాలో కొంత గొంతు మార్చి మాట్లాడు తుంటానని అన్నారు. ఈసినిమాలోనూ అలాగే డైలాగ్స్ చెప్పానని అన్నారు. రోజంతా రెస్ట్‌లేకుండా పనిచేసేవాళ్లమని, ఆ ప్రాంతం వాళ్లు ఎలాంటి లైఫ్ లీడ్‌చేశారో మేమూ అలాంటి పరిస్థితులను ఫేస్ చేస్తూ షూటింగ్ చేశామన్నారు.మేం ఇప్పటి దాకా ఇలాంటి మూవీ చేయలేదన్నారు. అంతా కష్టపడిచేశామన్నారు. దానికి కారణం దర్శకుడ షా రంజిత్ గారే అని చెప్పారు. కార్యక్రమంలో ఎడిటర్ ఆర్కే సెల్వ, సినిమాటోగ్రాఫర్ కిశోర్ కుమార్, దర్శక, నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి, దర్శకుడు వేణు ఊడుగుల, దర్శకుడు కరుణకుమార్, దర్శకుడు బాబీ, దర్శకుడు సురేందర్‌రెడ్డి, హీరో సత్యదేవ్, చిత్ర దర్శక, నిర్మాత షా రంజిత్, నిర్మాత కెఇ జ్ఞానవేల్‌రాజా మాట్లాడారు.



# పిల్లలకు ఆధ్యాత్మికత అవసరం !

పిల్లలకు చదువు ఎంత ప్రధానమో.. ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. కానీ, నేటి తరం పిల్లలు గ్రేడ్‌లు, ర్యాంకుల హడావిడిలో పడి ఎక్కువ సమయం చదువుకోవడానికే కేటాయిస్తున్నారు. ఫలితంగా వారికి ఆధ్యాత్మిక విషయాల గురించి తెలుసుకునే అవకాశం లభించడం లేదు. **కానీ, పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతనను అలవరచాలంటున్నారు నిపుణులు. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతోపాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి. ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి మొదలైన విషయాఇలు తెలుస్తాయంటున్నారు. అయితే పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే క్రమంలో తల్లిదండ్రులు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా..**

**ముందు మీరు తెలుసుకోండి!**

కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం సహజం. వాటివల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉంటాయి. కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటిఅసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి నచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు గుడ్డిగా పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాల వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుంది.

**కథలు చెప్పాలి.....** వివిధ మత గ్రంథాలు, పురాణాలు మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్న చిన్న కథల రూపంలోచెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది. అలాగే జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలను ఎలా ఎదుర్కోవాలి. ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? వంటి ఎన్నో విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయి.

**చేసి చూపించాలి.....** అసలు విషయాలు శోధించాలే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉన్నాయి. చాలామంది వీటి గురించి నలుగురిలో ఉన్నప్పుడు మాట్లాడుతుంటారు కూడా. మానవ సేవే మాధవ సేవ, అబద్ధాలు చెప్పకూడదు. మోసం చేయకూడదు.. మొదలైనవన్నీ అందులో భాగమే. అయితే పాటించాల్సిన సమయం వచ్చినప్పుడుమాత్రం చాలామంది వెనకడుగు వేస్తుంటారు. పిల్లల విషయంలో మీరూ ఈ తప్పులు చేయవద్దంటున్నారు నిపుణులు. మంచి అలవాట్లను మీరు పాటిస్తూ, వారినీ పాటించేలా చేయాలంటున్నారు. అప్పుడే వాళ్లు ఆధ్యాత్మికతకు అసలైన అర్థమేంటో తెలుసుకోగలుగుతారు.

**ధ్యానం...** ఏ మతంలోనైనా ధ్యానానికి ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. అయితే ఒక్కొక్కరు ఒక్కో విధంగా ధ్యానం చేస్తుంటారు. ఎలా చేసినా అంతిమంగా కలిగే ప్రయోజనాలు మాత్రం దాదాపు ఒకేవిధంగా ఉంటాయి. కాబట్టి మీ పిల్లలు క్రమం తప్పకుండా ధ్యానం చేసేలా ప్రోత్సహించండి. దీనిద్వారా వారికి ఆధ్యాత్మిక భావన కలగడంతోపాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ఫలితంగా చదువులోనూ రాణించగలుగుతారు.

**చదువుకు ఆటంకం కలగకుండా.....**

పిల్లలకు చదువుకునే వయసులోనే ఆధ్యాత్మికత చింతనను కూడా అలవరిస్తే వారు మంచి విజయాలను సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఆధ్యాత్మికతను అలవాటు చేసే క్రమంలో వారి చదువుకు భంగం కలగకుండా జాగ్రత్త పడాలి. ఎక్కువ సమయం పట్టే కార్యక్రమాలను సాధ్యమైనంత వరకు సెలవు రోజుల్లోనే సాధన చేయడం మంచిది. తద్వారా వారి చదువుకి ఎలాంటి ఆటంకం కలగదు.

# ఐదు రూపాయల భోజనంతో..

**ఈ రోజుల్లో బయట కప్పు టీ తాగాలంటే కనీసం 10 రూపాయలైనా వెచ్చించాలి. పోనీ రూ.50 ఖర్చు పెట్టి ఓ ప్లేట్ టిఫిన్ అయినా తిందామంటే దాంతో కడుపే నిండదు. అలాంటిది కేవలం రే.5లకే కడుపునిండా భోజనం పెడుతూ ఎంతోమందికి అన్నపూర్ణగా మారారు రాజస్థాన్‌లోని కోటాకు చెందిన స్వాతి శ్రింగి. పేదలు, అవసరంలో ఉన్న వారి ఆకలి తీర్చడానికి 'ముస్కాన్ కీ రసోయి' పేరుతో ప్రత్యేక క్యాంటీన్లను ప్రారంభించా రామె. శుచి, శుభ్రతతో కూడిన ఇంటి భోజనంతో రోజూ వందలాది మంది కడుపు నింపుతోన్న స్వాతి. తిన్న ప్రతి ఒక్కరూ 'అన్నదాతా సుఖీభవ' అంటూ ఆశీర్వదిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. మరి, ఇంత తక్కువ ధరకే భోజనం పెట్టాలన్న ఆలోచన ఆమెకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం....**

రాజస్థాన్‌లోని కోటాలో పుట్టి పెరిగిన స్వాతికి చిన్నతనం నుంచే సామాజిక స్పృహ ఎక్కువ. ఈ మక్కువతోనే పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఆయా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునేది పెళ్లయ్యాక గృహిణిగా ఇటు ఇంటి బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. అటు ఎన్జీవోలతోనూ కలిసి పనిచేసేదామె. అయితే అప్పుడప్పుడూ సోషల్ మీడియాలో కొంతమంది చేసే మంచి పనులు వైరలవుతుంటాయి.

**ఆ వీడియో స్ఫూర్తితో...** పేదలు, అవసరంలో ఉన్న వారికి ఏదో విధంగా సహాయపడాలని అనుకునేదాన్ని. ఈ క్రమంలోనే కొన్ని ఎన్జీవోలతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. అయితే ఓ రోజు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిని ఓ వీడియో నా కంట పడింది. ఉత్తరప్రదేశ్ నోయిడాకు చెందిన అనూప్ ఖన్నా అనే వ్యక్తికి సంబంధించిన వీడియో అది! తను వాళ్ల బామ్మ పేరు మీద 'దాదీ కీ రసోయి' పేరుతో రూ.5కే ప్లేట్ భోజనం పెట్టడం ఆ వీడియోలో చూశాను. నాకూ తన ఆలోచన నచ్చడంతో.. నేనూ అలాగే ఓ క్యాంటీన్ తెరవాలనుకున్నా. అనుకున్నదే తడవుగా 2018లో ముస్కాన్ కీ రసోయి పేరుతో తొలి క్యాంటీన్‌ను ప్రారంభించా. అది కూడా ఇక్కడి జైన్ సర్జికల్ ఆస్పత్రి ఎదుట తెరిచాను. ఎందుకంటే ఆస్పత్రిలో పేషెంట్స్‌తో పాటు ఉండే వారి కుటుంబ సభ్యులు రోజుల తరబడి ఇంటి ఆహారానికి దూరమవుతుంటారు. అలాగని ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి హోటల్స్‌లో తినలేకపోవచ్చు ! అలాంటి వారికి తక్కువ ధరకే ఇంటి భోజనాన్ని అందించవచ్చు కదా అనిపించింది వీరితో పాటు ఇక్కడికి చదువుకోవడానికి వచ్చే విద్యార్థులకు కూడా ఇది ఉపయుక్తంగా ఉంటుందనిపించ్చిది అంటూ చెప్పుకొచ్చారు స్వాతి.

**ఏమేం వడ్డిస్తారు? ...** ప్రయత్నం మంచిదైతే ప్రతి ఒక్కరూ మనకు తోడుగా నిలుస్తారు అంటుంటారు. మొదట్లో తన ఇంటి నుంచి వంట చేసుకుని తీసుకొచ్చి పెట్టాను. ఆపై కొంతమంది మహిళలు జత కలిశారు. దీంతో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని అందులో వంటగది ఏర్పాటుచేసిన ఆమె. అక్కడి నుంచే భోజనం తయారుచేయడం ప్రారంభించారు. తాను ప్రారంభించిన క్యాంటీన్‌కు మంచి స్పందన రావడం. తన వద్ద పనిచేసే వలంటీర్లు కూడా ఎక్కువడంతో.. ఆపై మరో రెండు క్యాంటీన్లు సైతం తెరిచారు స్వాతి. మరింకొంతమంది మంది పేద ప్రజల కడుపు నింపాలన్న ఉద్దేశంతో మరోరెండు ముస్కాన్ ర్యాంటీన్లను తెరిచాను. అవి కూడా మరో రెండు ఆస్పత్రుల దరిదాపుల్లోనే ఏర్పాటుచేశా. ఉదయాన్నే నాలుగ్గంటలకు నా దినచర్య ప్రారంభమవుతుంది. ఇంటి పనులు పూర్తిచేసుకొని.. కిచెన్‌కు చేరుకున్నాక.. మూడు క్యాంటీన్లకు సరిపడా ఆహారం అక్కడే వండుతాం. ఇక మా బోజనంలో భాగంగా రోజువారీ మెనూ మారుతూనే ఉంటుంది. రోజుకుమూడు షిఫ్టుల్లో.. మొత్తంగా 114 మంది వలంటీర్లు నాతో కలిసి వంట పనిలో పాలు పంచుకుంటున్నారు. ముఖ్యంగా మేం తయారుచేసే వంటకాల్లో.. అన్నం, పప్పు, సబ్జీ, రాజ్మా రైస్, రోటీ, కాయగూరలు, సలాడ్స్.. వంటి వాటితో పాటు పండ్లు, బిస్కట్లు, స్వీట్లు, కూడా అందిస్తున్నాం. ఇవన్నీ శుచి, శుభ్రతతో కూడిన వాతావరణంలోనే తయారుచేస్తున్నాం. అంటున్నారు స్వాతి.

**వారలా ఆశీర్వదిస్తుంటే... !** మొదట్లో తాను పొదుపు చేసుకున్న డబ్బుతోనే క్యాంటీన్‌ను ప్రారంభించిన స్వాతికి ఆపై పలువురు నిధులు, నిత్యావసరాలు, వంటివి అందించడం ప్రారంభించారు.






దీంతో మరింత ఎక్కువ మందికి భోజనాన్ని అందించే వీలు కలుతుందంటున్నారామె. మొదట్లో ఉచితంగానే భోజనం అందించాలన్న ఆలోచన చేశాను. ఆహారం విలువ కూడా వారికి తెలుస్తుందనిపించింది. అందుకే అతి తక్కువగా రూ.5 తీసుకోవడం మొదలుపెట్టాను. మా మూడు క్యాంటీన్లలో కలిపి రోజూ వందలాది మంది మా వద్ద భోజనం చేస్తారు. అలా ఈ ఐదేళ్లలో మూడున్నర లక్షలకు పైగా పేదలు. అకలితో ఉన్న వారి కడుపు నింపగలిగాం. భోంచేసి వెళ్లేటప్పుడు చాలామంది ఈ రోజుల్లో రూ.5కు కనీసం నీళ్ల సీసా కూడా కొనలేం. అలాంటిది ఇదే ధరలో ఇన్ని వంటకాలతో రుచికరమైన భోజనం అందిస్తూ ఎంతోమంది కడుపు నింపుతున్నారు. మీరు చల్లగా ఉండాలి. అంటూ వాళ్లిచ్చే ఆశీర్వాదాలు సంతృప్తినిస్తున్నాయి. మా భోజనం రుచిని . చాలామంది క్యాటరింగ్ సేవలు కూడా మొదలు పెట్టమని కోరారు. దీంతో ఈ మధ్యే పార్టీలు, ఇతర ఫక్షన్లకు తక్కువ ధరకే క్యాటరింగ్ సేవలందించడమూ ప్రారంభించాం.. అంటోన్న స్వాతి.. తన సమాజ సేవకు గుర్తింపుగా పలు అవార్డులు, రివార్డులు కూడా అందుకున్నారు. ఒకరిని చూసి స్ఫూర్తి పొందిన తాను.. తన స్ఫూర్తితో మరొకరు ఇలాంటి సమాజ సేవను ప్రారంభిస్తే. ఎవరూ ఆకలితో ఉండే అవసరమే రాదంటూ తన మాటలతోనూ ఎంతోమందిలో ప్రేరణ కలిగిస్తున్నారు స్వాతి. ❑

# బౌల్ మసాజ్‌తో మెరిసిపోండి!



కొబ్బరి నూనె, ఫేస్ ఆయిల్, మాయిశ్చ రైజర్.. వీటిలో ఏదైనా ఒకటి ముఖానికి రాయాలి. ఇప్పుడు చిన్న స్టీల్‌గిన్నెను తీసుకుని ముఖమంతా మర్దన చేయాలి. నుదురు, కనుబొమ్మలు, బుగ్గలు, మెడ భాగంలో గిన్నెను గుండ్రంగా తిప్పుతూ ముఖానికి రాసిన నూనె లేదా మాయిశ్చరైజర్ చర్మంలోకి పూర్తిగా ఇంకిపోయేంత వరకు మర్దన చేయాలి.

**ఇలా చేస్తే...**

- ముఖం మీద ముడతలు తగ్గుతాయి.
- చర్మం మృదువుగా మారుతుంది.
- రక్తప్రసరణ మెరుగుపడి చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.
- కండరాల మీద ఒత్తిడి తగ్గి చర్మానికి విశ్రాంతి దొరుకుతుంది.

ఈ బౌల్ మసాజ్ ఆయుర్వే చికిత్సలో ఉపయోగిస్తారు కూడా. దీంతో కేవలం ముఖం మాత్రమే కాకుండా పాదాలు దగ్గర నుంచి బాడీ అంతా మసాజ్ చేస్తారు. ప్రత్యేకించి ఇత్తడి వంటి బౌల్‌తో మసాజ్ చేస్తారు. ఇది అలసట, వాపును తగ్గిస్తుంది. నిద్రలేమి నుంచి ఉపశమనం పొందుతారు. అలాగే అలసటతో ఉన్న పాదాలను ఈ బౌల్‌తో మసాజ్ చేసుకుంటే రిలీఫ్‌గా ఉండటమే గాక రక్తప్రసరణ సంక్రమంగా జరిగి చాలా ఉపశమనంగా ఉంటుంది. కంటి పనితీరుకి ఈ మసాజ్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు ఈ బౌల్ మసాజ్ విధానం వల్ల శరీర పనితీరుని నియంత్రించే వాతపిత్త కఫా దోషాలను సమతుల్యం చేస్తుందట. కాబట్టి ఇంకెందుకు అలస్యం మీరు కూడా ఒకసారి ఈ బౌల్ మసాజ్ ట్రై చేయండి. ❑

# సహజ సిద్ధంగా.. పట్టులా !

**స్ట్రెయిట్‌నింగ్‌కోసంశిరోజాలను తీవ్రమైన వేడికి గురి చేస్తారు. దాంతో అవి పొడిబారే ప్రమాదం ఉంది. తేమ కోల్పోయి, చివర్లు చిట్లిపోయి పెరుగుదల ఆగుతుంది. ఇలాకాకుండా సహజ పదార్థాలతోనే మృదువైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. ఎలా అంటే..**



రెండు చెంచాల కలబంద గుజ్జుకు చెంచా చొప్పున నిమ్మరసం, ఆముదం, రెండు చెంచాల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు లేపనంలా పట్టించి ఆరనిచ్చి గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తల స్నానం చేస్తే చాలు. కలబందలోని పోషకాలు, ఖనిజ లవణాలు జుట్టును బలంగా ఉంచుతాయి. ఇందులోని ఫ్యాటీ యాసిడ్స్, ఎ.బి 12, సి, ఈ విటమిన్లు కుదుళ్లను ఆరోగ్యవంతం చేస్తాయి. చుండ్రు, దురద వంటి సమస్యలకు దూరంగా ఉంచి రక్తప్రసరణ బాగా జరిగేలా చేస్తుంది. దీంతో రాలే సమస్య దూరమై, జుట్టు చక్కగా పెరుగుతుంది. అలాగే నిమ్మరసంలోని సి విటమిన్ మాడుపై ఇన్‌ఫెక్షన్లు రాకుండా సంరక్షిస్తుంది. జుట్టును మెరిపిస్తుంది.ఆముదం శిరోజాలను రాలకుండా నియంత్రిస్తుంది. అంతే కాదు, పొడవుగా జారుతు న్నట్లుగా అనిపించేలా మృదువైన పట్టుకుచ్చు లాంటి జుట్టును సొంతం చేస్తుంది.

**ఆరటిపండుతో...** ఒక అరటిపండు గుజ్జుకు చెంచా ఆర్గానిక్ తేనె, కప్పు, పెరుగు, రెండు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి రాయాలి. అరగంట ఆరనిచ్చి ఎక్కువ నీటితో జుట్టును శుభ్రం చేయాలి. ప్రొటీన్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు, బి6, సి విటమిన్లు అరటిపండులో మెండుగా ఉంటాయి. ఇవి శిరోజాలను రాలకుండా కాపాడి, ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనె జుట్టుకు మృదుత్వాన్ని, మెరుపును ఇస్తుంది. ఆలివ్‌నూనె జుట్టు చివర్లు చిట్లకుండా కాపాడుతుంది. చుండ్రు సమస్యను దరికి చేరనివ్వదు. నాలుగుచెం చాల ఆలివ్‌నూనెకు ఒక గుడ్డును కలిపి ఆ మిశ్రమాన్ని తలకు మర్దనా చేసి పావుగంట తర్వాత శుభ్రం చేయాలి. గుడ్డులోని ప్రొటీన్లు శిరోజాలకు కండిషనర్‌లా పని చేస్తాయి. ఫ్యాటీయాసిడ్స్ ఉన్న ఈ మిశ్రమం మాడును ఆరోగ్యంగా ఉంచి, జుట్టును మృదువుగా మారుస్తుంది. ❑


**చెలిచిట్కా**



చేపలని నూనెలో వేయిసు ంటే అందులో కొద్దిగా పసుపు వేయండి. నూనె చిటపటలాడుతూ చేతి మీద పడకుండా ఉంటుంది. ❑

# ఇయర్ ఫోన్ ఏది మంచిది?

**ఎక్కువగా ఫోన్ వాడేవాళ్లు.. మ్యూజిక్ ప్రియులు ఆలోచించేది రెండే రెండు.** ఇయర్ ఫోన్ ఏది మంచిది ఏ హెడ్‌సెట్ వాడొచ్చు? అందుకే ఇవి.. బడ్జెట్‌లో



మెడపై నెక్లెస్‌లా వాలిపోయి చెవుల్లో చక్కగా బదిగిపోతాయి.

**హెచ్‌డి క్వాలిటీతో..** ఫోన్ మాట్లాడటంతో పాటు హెచ్‌డి స్టీరియో క్వాలిటీతో మ్యూజిక్ వినొచ్చు. తక్కువ బరువుతో మెడకు చుట్టుకుని ట్రెండీగా కనిపిస్తుంది. వినసొంపైన బాస్, ట్రిబుల్ దీంట్లో ప్రత్యేకం. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో మీరు మాటలు అవతలి కాలర్‌కి స్పష్టంగా వినిపిస్తాయి. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్టుచేసి 30 అడుగులు పరిధిలో వాడుకోవచ్చు. ఒక్కసారి చార్జ్‌చేస్తే 10 గంటలు పనిచేస్తుంది. ఒకేసారి రెండు ఫోన్‌లకు ఇయర్‌ఫోన్‌ని అను సంధానం చేయొచ్చు (డ్యుయల్ పెయిరింగ్). అవసరం లేనప్పుడు ఇయర్ ఫోన్‌లు లోపల ఉన్నఅయస్కాంతంతోరెండు అతుక్కుంటాయి. దీంతో మెడపై ఎలాంటి అసౌకర్యం కలగదు. ఒకే ఒక్క బటన్‌ని నొక్కితే చాలా. ఫోన్‌తో జతకట్టేస్తుంది. ❑



# శ్రీలక్ష్మీదేవి కటాక్షం

లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి లక్ష్మీదేవి కరుణా కటాక్షాలు ఉంటే చాలు. మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్ఠతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంత స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది. ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటాక్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు. ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్ములు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళ కరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది. ❑



ఆధ్యాత్మికం

# అన్నం మిగిలిపోతే..

అన్నం ఆచితూచి వండటం మనలో చాలా మందికి చేతకాదు. ఒకవేళ సరిగ్గా అంచనా వేసి సరిపోయేలా వండినా ఎవరో ఒకరు అసలే తినకపోవడమో కాస్తే తినడమో జరుగుతుంటుంది. వస్తారనుకున్న అతిథులు రాకపోతే చెప్పాల్సిందే లేదు. బోల్డంత అన్నం మిగిలిపోతుంది. కురలైతే ఫ్రిజ్‌లో పెట్టి వేడి చేసుకు తినొచ్చుకానీ అన్నం అలా తినలేం. పడేయాలంటే ఉసూరుమని పిస్తుంది. అలా బాధపడే బదులు చద్దన్నంతో అనేక రకాల టిఫిన్లు, చిరుతిళ్లు చేసుకోవచ్చు. ఇకనుంచీ ఒక్కోసారి ఒక్కోటి చేసేయండి.



**ఫ్రిట్టాటా :....** మూకుట్లో కొద్ది నెయ్యి లేదా నూనె వేసి నాలుగు లవంగాలు, అరచెంచా మిరియాల పొడి, ఉడికించిన బంగాళాదుంప, చీజ్ ముక్కలు వేసి రెండు నిమిషాలు వేయించి చద్దన్నాన్ని చితిపి అందులోవేసి కొద్దిసేపుంచి తగినంత ఉప్పు వేసి దించితే సరిపోతుంది. రుచికరమైన ఫ్రిట్టాటా తినేయొచ్చు.

**పుడ్డింగ్ ..** చిక్కటి పాలు, అరటిపళ్లు ఉంటే చద్దన్నంతో పుడ్డింగ్ చేసేయొచ్చు. కొన్ని కొబ్బరిపాలు కూడా కలిపితే ఒక ఆ రుచికి మరేదీసాటిరాదు, అద్భుతమైన రుచి వస్తుంది.

**ఘుమఘుమలాడే రొట్టె...** అన్నాన్ని మెత్తగా చేసి అందులో అల్లం, మిర్చి ముద్ద, వాము, ఉప్పు వేసి కలిపి రొట్టెలుగా చేస్తే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తింటారు.

**చిత్రాన్నం....** చద్దన్నం లో ఉప్పు, పసుపు వేసి చితిపి ఆవాలూ పల్లీలు, పచ్చిమిర్చి ముక్కలతో తాలింపు పెట్టి నిమ్మరసం పిండితే చాలు తయారైపోతుంది.

**పునుగులు...** మిగిలిన అన్నంలో కొంత శనగపిండి, అందులో సగం బియ్యప్పిండి, కొన్ని నీళ్ల పోసి అల్లం మిర్చి పేస్టు, ఉప్పు కలిపి పునుగుల్లా వేసుకోవచ్చు.

**సాంబార్ రైస్ ....** కందిపప్పు, ఉల్లి, బెండ, క్యారెట్ తదితక కూరగాయ ముక్కలను ఉడికించుకోవాలి. అందులో ఉప్పు, కారం, పసుపు, సాంబార్ పొడి వేసి మరోసారి తెర్లనిచ్చి తాలింపు పెడితే సింబార్ తయార్! అందులో చద్దన్నం వేసి ఐదు నిమిషాల పాటు ఉడికించి దించేసి కొద్దిగా నెయ్యి వేస్తే రుచికరమైన సాంబార్ రైస్ సిద్ధం.

**దద్దోజనం...** ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు, అల్లం ముక్కలు, కచాపచా నలిగిన మిరియాలతో తాలింపు వేసి, అది చల్లారాక పెరుగు వేసి అందులో చద్దన్నం వేస్తే సరి దద్దోజనం తయారైపోతుంది. శ్వాసకోశ ఇబ్బందులున్నవాళ్లకు ఇది నిషిద్ధం. ఇతర వంటకాలకు మల్లే ఇక్కడ చద్దన్నాన్ని వేడి చేయడంలేదు కనుక జలుబు చేస్తుంది.

**రైస్ ...** బీన్స్, క్యారెట్, ఆలు, పుదీనా, మసాలా పొడి వేసిఫ్రైడ్ రైస్ చేసుకోవచ్చు. ❑

# కెనరా బ్యాంక్ నికర లాభం 3,535 కోట్లు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంక్ నికర లాభం 3,535 కోట్ల రూపాయలుగా ఉంది. జూన్ నెలతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి గాను ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. మొండి బకాయిలు తగ్గడంతో పాటు, వడ్డీ ఆదాయం గణనీయంగా పెరగటంతో జూన్ త్రైమాసికంలో నికర లాభం 75%వృద్ధి చెంది 3,535 కోట్ల రూపాయలుగా నమోదైంది. గడచిన అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం జూన్ నెలతో ముగిసిన తొలి త్రైమాసికానికి నికర లాభం 2,022 కోట్ల రూపాయలుగా ఉంది.త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం 23,352 కోట్ల రూపాయల నుండి29,828 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇదే కాలంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం 18,177 కోట్ల రూపాయల నుండి ఏకంగా 25,004 కోట్ల రూపాయలకు పెరిగింది.

# ఎపికి తెలంగాణ కందిపప్పు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఎపికి తెలంగాణ కందిపప్పు సరఫరా కానుంది. దీనికి సంబంధించి ఎపిలోని జగన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్టంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డులు ఉన్న వారందరికీ కందిపప్పు పంపిణీ చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుండి క్రమం తప్పకుండా రేషన్‌దారులకు కిలో చొప్పున కందిపప్పు అందించనుంది. దీని కోసం ఆంధ్రప్రదేశన అధికారులు 10 వేల టన్నుల కందిపప్పును కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్‌కు (హాకా) ఆర్డర్లు ఇచ్చింది. అయితే అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ తమ వద్ద తగినంతగా కందిపప్పు నిల్వలు లేవని, ఇందువల్ల 7,200 టన్నులను సరఫరా చేస్తామని స్పష్టం చేసింది. ఇందులో ముందుగా తొలి విడగా 3,660 టన్నులు, రెండో విడతలో 3,540 టన్నులను అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికారులకు తెలియచేసింది.



ఆట

# సెమీఫైనల్‌కు భారత్

## ఛాలెంజ్ ట్రోఫీకి ఎంపికైన క్రికెటర్లను అభినందించిన హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

**హైదరాబాద్ :** దేశవాళీ అండర్ -19 వన్డే ఛాలెంజ్ ట్రోఫీకి ఎంపికైన హైదరాబాద్ యువ క్రికెటర్లను హెచ్‌సిఎ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు అభినందించారు. హెచ్‌సిఎ డివిజన్ లీగ్‌లలో ప్రతిభ చాటి దేశవాళీ జాతీయ జట్లకు ఎంపికైన మన కుర్రాళ్ల ఛాలెంజర్ ట్రోఫీలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. నవంబర్ 3నుంచి బిసిసిఐ అండర్ 19 ఛాలెంజ్ ట్రోఫీ ఆరంభం కానుంది. ఇందులో భారత్ -ఎ,బి,సి,డి జట్లు పోటీపడుతున్నాయి. ఈటోర్నీకి హైదరాబాద్ నుంచి ధీరజ్‌గౌడ్, మురుగన్ అభిషేక్, నిశాంత్ ఎస్, అరవెల్లి అవినాష్ ఎంపికయ్యారు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ టీ20ట్రోఫీలో 19వికెట్లు తీసి సత్తాచాటిన టి.రవితేజ, సీనియర్ ఉమెన్స్ టోర్నీలో 15 వికెట్లతో రాణించిన బి.శ్రావణి ఇదే జోరు రానున్న రోజుల్లో కొనసాగించాలని జగన్మోహన్‌రావు ఆకాంక్షించారు.

## శ్రీలంకపై 302 పరుగుల తేడాతో ఘన విజయం



ప్రపంచకప్ సెమీఫైనల్‌కు భారత్

శ్రీలంకపై 302 పరుగుల తేడాతో ఘన విజయం

బ్యాటింగ్‌లో రాణించిన శుభ్‌మన్ గిల్, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్

బౌలింగ్‌లో రెచ్చిపోయిన షమీ, మహ్మద్ సిరాజ్

55 పరుగులకే కుప్పకూలిన శ్రీలంక.. సెమీస్ రేస్ నుంచి నిష్క్రమణ


**ముంబయి:** వాంఖడేలో భారత ఆటగాళ్లు అదరగొట్టారు. మొదట బ్యాట్‌తో, ఆతర్వాత బంతితో శ్రీలంకను ఓఆటాడుకున్నారు. ఇంగ్లండ్‌తో ప్రదర్శను కొనసాగిస్తూ భారత బౌలర్లు బంతితో చెలరేగిన వేళ ..358 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంకేయులు ..55పరుగులకే కుప్పకూలారు. ఫలితంగా 302 పరుగుల తేడాతో ఓటమిని మూటగట్టుకుని సెమీస్‌రేసునుంచి నిష్క్రమించారు. మరోవైపు ఈవిజయంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో తన అజేయ జైత్రయాత్రను కొనసాగించచిన టీంఇండియా సెమీఫైనల్‌లో చేరిన తొలిజట్టుగా నిలిచింది. ముంబై వాంఖడే స్టేడియంలో గురువారం శ్రీలంతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆల్‌రౌండర్ ప్రదర్శనతో అదరగొట్టింది. బ్యాటరున్ల సత్తాచాటడంతో శ్రీలంక ఎదుట 358 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా ..ఆతర్వాత బంతితో చెడుగుడు ఆడుకున్నారు. భారత బౌలర్ల దెబ్బకు శ్రీలంక బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌క్యూ కట్టారు. తొలుత బుమ్రా ,సిరాజ్ ..ఆతర్వాత మహ్మద్ షమీ ఇలా ప్రతిబౌలర్ శ్రీలంక బ్యాటర్‌ను వణికించాడు. దీంతో 19.4ఓవర్లలో 55పరుగులకే శ్రీలంక కుప్పకూలింది. అంతకుముందు టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. శుభ్‌మన్‌గిల్ 92, విరాట్ కోహ్లీ 88, శ్రేయేస్ అయ్యర్ 82 పరుగులతో రాణించారు. ఫలితంగా ఒక్కబ్యాటర్ కూడా సెంచరీ చేయకుండానే ప్రపంచకప్‌లో అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా టీమిండియా నిలిచింది. లంకబౌలర్లలో దిల్షాన్ మధుషంక ఐదువికెట్లు పడగొట్టాడు.

**55పరుగులకే శ్రీలంక ఆలౌట్ ..**

అనంతరం 358 పరుగులు భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లంకజట్టును టీమిండియా బౌలర్లు ఆటాడుకున్నారు. ఇన్నింగ్స్ తొలిబంతికే నిశ్శాంకను ఎల్బీడబ్ల్యూగా బుమ్రా ఔట్‌చేసి శ్రీలంకకు తొలిషాక్ ఇచ్చాడు. ఇత ఆతర్వాత మహ్మాద్ సిరాజ్ దెబ్బకు వచ్చిన బ్యాట్స్‌మెన్‌లు వచ్చినట్లే పెవిలియన్ చేరారు. సిరాజ్ వేసిన మొదటి ఏడుబంతుల్లోనే ముగ్గురు ఔటయ్యారు. దీంతో మూడు పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి శ్రీలంక పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆతర్వాత మమ్మాద్ షమీ ఎంట్రీతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు తయారైంది లంక పరిస్థితి. వేసిన మొదటిఓవర్లోనే రెండు వికెట్లు పడగొట్టిన షమీ..ప్రపంచకప్‌లో తన ఫామ్‌ను కొనసాగించాడు. దీంతో 14పరుగులకే 6వికెట్లు కోల్పోయిన లంక ..వన్డేల్లో అత్యల్పస్కోరుకు ఆలౌట్ అయ్యేలా కనిపించింది. కానీ బౌలర్లు కాస్త పోరాడటంతో చివరకు 55పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో షమీకి 5వికెట్లు ,మహ్మద్ సిరాజ్‌కు 3వికెట్లు ,బుమ్రా 1వికెట్ పడగొట్టారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లలో ఐదుగురు డకౌట్ అయ్యారు. ఈఓటమితో ప్రపంచకప్ సెమీస్ రేసునుంచి శ్రీలంక వైదొలిగింది. మరోవైపు టోర్నీలో వరుసగా ఏడో విజయం సాధించిన ఇండియా ..సెమీఫైనల్ చేసిన తొలిజట్టుగా నిలిచింది.

# హ్యాకింగ్ ఆరోపణలపై ఆపిల్‌కు కేంద్రం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 2:** విపక్ష ఎంపీల ఐఫోన్లకు హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్‌లు రావడంపై కేంద్ర ఐటి మంత్రిత్వ శాఖ ఆపిల్ సంస్థకు నోటీసులు జారీచేసింది. ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులు హ్యాకింగ్‌కు ప్రయత్నిస్తున్నారని ధ్రువీకరించేందుకు ఏమైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని ఆపిల్‌కు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. కేంద్ర ఐటి శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ నోటీసుల విషయాన్ని ధ్రువీకరించారు. మరోవైపు హ్యాకింగ్ ఆరోపణలపై భారత ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్సెస్ టీమ్ ఆఫ్ ఇండియా విచారణ జరుపుతోందని తెలిపారు. అంతకుముందు విపక్ష ఎంపీల ఐఫోన్‌లకు అలర్ట్ మెసేజ్‌లు రావడంపై ఆపిల్ స్పందించింది. నోటిఫికేషన్లను ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులకు ఆపాదించలేమని పేర్కొంది. ఒక్కోసారి ఆపిల్ ఫోన్లకు వచ్చే కొన్ని అలర్ట్ నోటిఫికేషన్లు నకిలీ హెచ్చరికలు కూడా అయి ఉండొచ్చని తెలిపింది. తమ ఆపిల్ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులద్వారా ప్రయత్నం జరిగిందని మంగళవారం పలువురు విపక్ష నేతలు ఆరోపించిన విషయం విదితమే. ఈ మేరకు తమ ఐఫోన్లకు అలర్ట్ సందేశాలు వచ్చాయని వారు వెల్లడించారు. దీంతో ఈ ఘటన తీవ్ర దుమారం రేపింది. దీనిపై స్పందించిన కేంద్ర ఐటి శాఖ హ్యాకింగ్ ప్రయత్నం జరిగినట్లు వెల్లువెత్తిన అనుమానాలపై 'సెర్ట్‌ఇన్' ద్వారా సమగ్ర సాంకేతిక విచారణ జరుపుతామని వెల్లడించింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు


**ముంబై, నవంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే బలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే విధంగా కొనసాగించాయి. అమెరికాలో కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించడంతో పాటు రేట్ల పెంపు ఇక ముగిసినట్లేనని సంకేతాలు ఫెడ్ నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో గురువారం ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ర్యాలీ అయ్యాయి. మరోవైపు గత రెండు రోజుల వరుస నష్టాల నేపథ్యంలో కీలక కంపెనీల స్టాక్స్‌ను ఇన్వెస్టర్లు కనిష్టాల వద్ద కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఉదయం సెన్సెక్స్ 64,033.40 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమై చివరికి 489.57 పాయింట్లు పెరిగి 64,080.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.10 పాయింట్లు పెరిగి 19,133.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.26 వద్ద స్థిరపడింది. టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో దీపక్ ఫెర్టిలైజర్స్ ఏకీకృత నికర లాభం 77 శాతం క్షీణించి రూ.63.45కోట్లకు తగ్గింది. ఆదాయం 11శాతం తగ్గి రూ.2,424 కోట్లకు చేరింది. కంపెనీ షేరు గురువారం 6.64 శాతం నష్టపోయి రూ.595 వద్ద నిలిచింది. గోద్రెజ్ ప్రాపర్టీస్ జులై-సెప్టెంబరు త్రైమాసికంలో రూ.66.80 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. వార్షిక ప్రాతిపదికన ఇది 22 శాతం పెరిగింది. ఆదాయం రూ.369 కోట్ల నుంచి రూ.605 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు గురువారం 2.99శాతం పెరిగి రూ.1,715వద్ద నిలిచింది. మహారాష్ట్రలో అందుబాటులోకి రానున్న తమ ప్లాంట్‌కు అవసరమైన ఫీడ్‌స్టాక్ కోసం బిపిసిఎల్‌తో రూ.63 వేల కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు గెయిల్ వెల్లడించింది. గెయిల్ షేరు గురువారం 3.82శాతం పెరిగి రూ.122 వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## మెటాకు ఐరోపాలో షాక్..

**లండన్, నవంబరు 2:** టెక్ దిగ్గజం మెటా ఐరోపా దేశాల మధ్య వివాదం మరింత ముదిరింది. యూజర్ల ఆన్‌లైన్ హిస్టరీ ఆధారంగా వాణిజ్య ప్రకటనలను పంపే విధానంపై అమల్లో ఉన్న నిషేధాన్ని దాదాపు ఐరోపావ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు 'యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ బోర్డ్' ప్రకటించింది. మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా ఇతర టెక్ కంపెనీలు యూజర్ల బ్రౌజింగ్, మౌస్ క్లిక్‌లు, యాప్‌ల వాడకాన్ని పరిశీలిస్తాయి. వాటి ఆధారంగా ఆయా యూజర్ల ఆసక్తులకు అనుగుణంగా వాణిజ్య ప్రకటనలను పంపుతుంటాయి. దీన్నే 'బిహేవియరల్



అడ్వర్టయిజింగ్' అంటారు. 'బిహేవియరల్ అడ్వర్టయిజింగ్'పై తొలుత నార్వేలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సరైన అనుమతులు లేకుండా యూజర్ల వ్యక్తిగత డేటాను తీసుకున్నందుకు రోజుకు 90వేల డాలర్ల జరిమానా చెల్లించాలని ఆ దేశ ప్రైవసీ విభాగం మెటాను ఆదేశించింది. అయితే డేటా సేకరణకు యూజర్లు అనుమతించే ఆప్షన్‌ను కల్పించామని నియంత్రణా సంస్థలకు తెలిపినట్లు మెటా తాజాగా వెల్లడించింది. నెలకు 9.99 యూరోలతో ప్రకటనల రహిత సేవలను కూడా తీసుకొచ్చినట్లు తెలిపింది. అయినప్పటికీ బోర్డు తమపై చర్యలు తీసుకోవడం సమ్మతం కాదని పేర్కొంది. అయితే మెటా తీసుకున్న చర్యలు ఐరోపా ప్రమాణాల స్థాయిలో లేవని నార్వే డేటా ప్రొటెక్షన్ అథారిటీ చీఫ్ తెలిపారు. డేటా సేకరణకు యూజర్లు తమ ఇష్టపూర్వకంగా అనుమతిచ్చేలా విధానాలు ఉండాలని, బలవంతంగా సబ్‌స్క్రిప్షన్ రూపంలో దాన్ని అమలు చేయాలని చూడొద్దని వివరించారు. ప్రైవసీ విషయంలో ఐరోపాలో మెటా అనేక వివాదాలను ఎదుర్కొంటోంది. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని ఇతర ప్రదేశాలకు పంపుతున్నందుకుగానూ మే నెలలో ఐరోపా సమాఖ్య 1.3 బిలియన్ డాలర్ల జరిమానా విధించింది.

# ల్యాప్‌టాప్ దిగుమతులకు ప్రభుత్వం అనుమతి

**న్యూఢిల్లీ, నవంబరు 2:** ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ఇతర ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి పలు కంపెనీలకు అనుమతిని ఇచ్చింది. భారత ప్రభుత్వానికి దిగుమతి చేసుకోవడానికి అనుమతి కోరుతూ 111 కంపెనీలు దరఖాస్తులనుపంపాయి. దీంతో డెల్, ఆపిల్, హెచ్‌పి, లెనోవా, ఐబిఎస్, అసూస్, శాంసంగ్, షాయోమీ, సిస్కో కమర్స్ ఇండియా, బోష్ అలాగే మరో 99 కంపెనీలకు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు మరియు ఇతర ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తులను దిగుమతికి పర్మిషన్ ఇచ్చింది. లైసెన్సింగ్ ఆదేశాలను ఎంచుకునే బదులు, నవంబరు 1 నుంచి అమల్లోకి వచ్చిన 'దిగుమతి నిర్వహణ వ్యవస్థ' ద్వారా అటువంటి ఉత్పత్తుల ఇన్‌బౌండ్ షిప్‌మెంట్‌లను అధికారులు నియంత్రిస్తారని కేంద్రం తెలిపింది. కొత్త దిగుమతి నిర్వహణ వ్యవస్థ పరిమాణం, విలువను వివరించడం ద్వారా కేవలం అనుమతి ద్వారా దేశంలోకి పరికరాలు తీసుకురావడానికి కంపెనీలను అనుమతిస్తుంది. కొత్త ప్లాట్‌ఫారమ్ లైసెన్సింగ్ పాలనను ఎంచుకోకుండా, మార్కెట్ సరఫరా గొలుసుకు అంతరాయం కలిగించకుండా ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తుల షిప్‌మెంట్‌లను పర్యవేక్షించడానికి ఉద్దేశించబడింది. కాగా గతంలో భారత ప్రభుత్వం ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లతో సహా ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తుల దిగుమతిపై లైసెన్సింగ్ విధానాన్ని విధించే ప్రణాళికలను రద్దు చేసిన విషయం విదితమే.



# త్వరలో 'హలో! యుపిఐ' ఫీచర్స్!


**న్యూఢిల్లీ, నవంబరు 2:** యుపిఐ చెల్లింపులను మరింత సులభతరం చేయడం కోసం ఆర్‌బిఐ అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా వాయిస్ కమాండ్ ఆధారిత చెల్లింపులను ప్రవేశపెడుతున్నట్లు సెప్టెంబర్‌లో ప్రకటించిన విషయం విదితమే. ఈ కొత్త సదుపాయం వచ్చే యేడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)' తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 'హలో!యుపిఐ' ఫీచర్‌ను మార్చి 31 నాటికి యాప్‌లలో అందుబాటులోకి తేవాలని సూచించింది. చెల్లింపుల్లో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగానే 'హలో!యుపిఐ' ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు ఎన్‌పిసిఐ బ్యాంకులకు పంపిన మార్గదర్శకాల్లో పేర్కొంది. బ్యాలెన్స్ ఎంక్వైరీ, కొత్త యూజర్ల చేరిక, లావాదేవీలు, ఫిర్యాదుల పరిష్కారం ఇలా అన్నీ సంభాషణల ద్వారానే జరిగేలా యాప్‌లలో మార్పులు తీసుకురావాలని సూచించింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న యాప్‌లన్నీ ఈ మార్పులు చేయాలని చెప్పింది. 'హలో! యుపిఐ' సహా యుపిఐ, యుపిఐ లైట్ ఎక్స్, ట్యాప్ అండ్ పే, బిల్‌పే కనెక్ట్ వంటి కొత్త ఫీచర్లను తీసుకొస్తున్నట్లు సెప్టెంబర్‌లో జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2023లో' రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. హలో! యుపిఐ ఫీచర్‌తో యూజర్లు వాయిస్ కమాండ్లతో లావాదేవీలను పూర్తి చేసే వెసులుబాటు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం, లేదా కీప్యాడ్ ద్వారా ఎంటర్‌చేసి లావాదేవీలను నిర్వహిస్తున్న విషయం విదితమే.

# అదానీ పవర్ లాభం రూ.6,594.17 కోట్లు

**ముంబై, నవంబరు 2:** అదానీ పవర్ ఫలితాలను గురువారం విడుదలచేసింది. అ క్రమంలో కంపెనీ నికర లాభం యేడాది ప్రాతిపదికన 848శాతం పెరిగి రూ.6,594.17 కోట్లకు చేరుకున్నట్లు సంస్థ వెల్లడించింది. గతయేడాది ఇదే సమయంలో కంపెనీ లాభాలు కేవలం రూ.695.33 కోట్లుగా ఉన్నాయి. అలాగే రెండవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 84శాతం పెరిగి రూ.12,990 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇది రూ.7,044 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ఫలితాల ద్వారా తెలుస్తోంది. సెప్టెం బర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో ఎబిటా రూ.948 కోట్ల నుంచి రూ.5,170 కోట్లకు పెరిగింది. అయితే ఎబిటా మార్జిన్ గత ఆర్థిక సంవత్సరం సంబంధిత త్రైమాసికంలో 13.5శాతం నుంచి 39.8శాతానికి మెరుగుపడింది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ రూ.1,371 కోట్ల పన్ను క్రెడిట్‌ని కేంద్రం నుంచి పొందింది. మెరుగైన విద్యుత్ డిమాండ్, అధిక నిర్వహణ సామర్థ్యం కారణంగా 2023లో ఏకీకృత విద్యుత్ విక్రయాల పరిమాణం 18.1 బిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. ఎక్కువ అమ్మకాలు విలువ కారణంగా త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నిరంతర మొత్తం ఆదాయం 61శాతం పెరిగి రూ.7,534కోట్ల నుంచి రూ.12,155 కోట్లకు చేరుకుంది.

# 'రిల్' రూ.15వేల కోట్ల బాండ్ల విక్రయాలు!

**న్యూఢిల్లీ, నవంబరు 2:** బిలియనీర్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దాదాపు రూ.15ఏల కోట్ల విలువైన స్థానిక కరెన్సీ బాండ్ల విక్రయాల ద్వారా తమ లక్ష్యాన్ని సాధించాలని భావిస్తోంది. అయితే దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, చర్చలు తుది దశల ఉన్నాయని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి వెల్లడించారు. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, స్థానిక కరెన్సీ బాండ్లలో రిలయన్స్ ఈ స్థాయిలో నిధులను సమీకరించడం ఇదే తొలిసారి. అలాగే 2020 తర్వాత దేశీయ బాండ్ల ద్వారా నిధులను సేకరించడం కూడా ఇదే మొదటిసారని కూడా పేర్కొన్నారు. పెట్రోకెమికల్స్ వ్యాపారం నుంచి రిలయన్స్ క్రమంగా ఇతర రంగాలకూ వేగంగా విస్తరిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారీఎత్తున నిధులను సమీకరిస్తోంది. అందులో భాగంగా ఈ యేడాది 'ఖతర్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ'కి రిలయన్స్ రిటైల్ వాటాలు విక్రయించింది. అలాగే కెకెఆర్ అండ్ కంపెనీ నుంచి నిధులను సమీకరించింది. గత కొన్ని నెలల్లో భారత్‌లో రుణ రేట్లు పెరిగిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగానూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు క్రిసిల్ రేటింగ్స్ ఎఎఎ క్రెడిట్ స్కోర్‌ను ఇచ్చింది. మూడీస్, ఫిచ్ మాత్రం రిలయన్స్‌కు వరుసగా బిఎఎ2, బిబిబి రేటింగ్‌ను కొనసాగిస్తున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.